23-2Pg1exHMNWJQE.qxdo/p:23-2Pg1exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1

మహిళ గతి వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

23-2-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 22 పేజీలు: 14 వెల: 8.00

## నేటి నుంచి 3 రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన

5లో

## ప్రధానమంత్రి కార్యదర్శిగా శక్తికాంత్‌దాస్

# మిర్చి రైతులను ఆదుకొంటాం



SRI NARA CHANDRABABU NAIDU CHIEF MINISTER

### వ్యాపారులు, ఎగుమతిదారులు సహకరించాలి

### క్వింటా మిర్చి ధర రూ.11,781కంటే తగ్గితే కేంద్రం ద్వారా కొనుగోలు

### రైతులకు బ్యాంకు రుణాలు మంజూరుకు చర్యలు

### గుంటూరు మార్కెట్ యార్డు లారీ యజమానులపై చర్యకు సీఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** మిర్చికి అంతర్జాతీయంగా ఉన్న డిమాండ్ రీత్యా ధరలు గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో మిర్చి ఉత్పత్తిదారులు ఎటువంటి దిగులు పడాల్సిన అవసరంలేదని,మంచి గిట్టుబాటు ధరను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచిన మిర్చి అంతా అమ్ముడుపోయే దిశలో మంచి ధరతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ దిశలో ట్రేడర్లు సహకరించాలన్నారు. ఏపీ నుంచి మిర్చి ఎగుమతి అయ్యే శ్రీలంక, మలేషియా, చైనా దేశాల్లో కూడా మిర్చిని సొంతంగా పండించడంతో మిర్చి ధర తగ్గిందని భావించినప్పటికీ అక్కడ పంట సరిగ్గా రాకపోవడంతో రానున్న రోజుల్లో మిర్చి ధర భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నింటినీ ట్రేడర్స్‌కు వివరించడంతో పాటు, రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని సీఎం సమావేశంలో స్పష్టం చేసారు.మిర్చి ధర నిర్ణయిస్తే ఆ ధరకే కొంటామని ట్రేడర్లు చెప్పే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్నివైపుల నుంచి చర్యలు తీసుకుంటోందనితెలిపారు.ఈ అంశంపై కేంద్రానికి మూడు పర్యాయాలు లేఖను రాయడంతో పాటుగా తాము స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చించామన్నారు ట్రేడర్లు మిర్చి ధరల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా చూసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందన్నారు.ఈ ఏడాది రెండు లక్షల ఎకరాల వరకు కూడా మిర్చి పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను రైతులు.వేశారని రైతుల తరపు ప్రతినిధులు సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టి తీసుకుని వెళ్లారు. అంతర్జాతీయంగా మిర్చికి కొరత ఉన్నదన్నారు.ఆ క్రమంలోనే గత ఏడాది నుంచి శీతల గిడ్డంగుల్లో ఉన్న మిర్చి అంతా కూడా అమ్ముడుపోయిన పరిస్థితి ఉందన్నారు. ఇక ఈ ఏడాది మిర్చికి ధర విషయంలో ఇబ్బందులు లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.యార్డుల్లో ఏరోజు మిర్చి ఆరోజు కొనుగోలు జరుగుతోందని, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించామన్నారు.మిర్చి ధరలపై రైతులు ఎగుమతిదారులతోను సీఎం చంద్రబాబు సమావేశంలో చర్చించారు. చైనా థాయిలాండ్ మలేసియా తదితర దేశాలకు మిర్చి ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో మిర్చి పంటకు సరైన ధర దక్కేందుకు ఉన్న మార్గాలను అన్వేషించాలని సీఎం ఆదేశించారు. గుంటూరు మార్కెట్ యార్డ్‌లో మిర్చి నిల్వలకు సంబంధించిన వివరాలు కూడా తెలుసుకున్నారు. పెట్టుబడి అధిక మవుతోంది. మిరప సాగుకు ఏటికేడు పెట్టుబడి పెరుగుతోందని, పెరిగిన పెట్టుబడి స్థాయిలో తమకు ఆదాయం రావడం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మిర్చికి నల్లతామర తెగులుతో పంట నాణ్యత తగ్గడంతో పాటు దిగుబడి తగ్గిపోతోందని రైతులు తెలిపారు. ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకూ ఖర్చు అవుతోందని వివరించారు. కూలీ ఖర్చులు ఎప్పుడూ లేని విధంగా ఈ సారి మరింత పెరిగాయన్నారు. అయినా కూలీలు దొరకడం లేదని అన్నారు. ఎన్నో వ్యయప్రసాయాలతో యార్డుకు పంటను తెస్తే ఉదయం పూట నిర్ణయించిన ధర మళీ >>2

# గ్రూప్-2 పరీక్షలు నేడు యధాతథం

### వాయిదా వేయాలన్న ప్రభుత్వం

### సాధ్యం కాదన్న ఎపిపిఎస్సీ

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పరీక్షలను వాయిదా వేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను ఏపీపీఎస్సీ సానుకూలరీతిలో స్పందించలేదు. పరీక్ష వాయిదా వేయలేమని ప్రభుత్వం లేఖకు బదులుగా ఏపీపీఎస్సీ సమాధానం ఇచ్చింది.దీంతో ఇప్పటి వరకు ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలపై సందిగ్ధ అభ్యర్థుల నెలకుంది.ఏపీపీఎస్సీ తాజా నిర్ణయంతో గ్రూప్ -2 మెయిన్స్ యధాతథంగా జరుగుతున్నాయి, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున్న గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకోలేమని ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఇదే నిర్ణయాన్ని కట్టుబడి ఉంటామని వివరించింది. దీంతో పరీక్షలకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్‌కు కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు సైతం ప్రకటించించారు.ఈ నేపథ్యంలో సైతం ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహణకు సిద్ధమైంది.

**ఏపీపీఎస్సీ గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలు వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశం!**

ఏపీపీఎస్సీ గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలపై అభ్యర్థుల విన్నపాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. ఆదివారం నిర్వహించాల్సిన పరీక్ష కొన్ని రోజులు వాయిదా వేయాలని కోరుతూ ఏపీపీఎస్సీ సెక్రటరీకి ప్రభుత్వం లేఖరాసింది. రోస్టర్ తప్పులను సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోస్టర్ అంశంపై ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. >>2 వచ్చే నెల 11వ తేదీన మరోమారు ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది.

# రూ. 90వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ

### నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఏర్పాటు

### వేలాది మందికి ఉపాధి అవకాశాలు

### శ్రీకాకుళం జిల్లాలో గ్యాస్ సరఫరా ప్రాజెక్టు ప్రధాన పైప్‌లైన్ పనులు కొలిక్కి: కేంద్రమంత్రి హార్‌దీప్‌సింగ్ పురి



**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లా రామాయపట్నం వద్ద భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రూ.90 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయబోతోందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హారిదీప సింగ్‌పూరి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు, ఆయా ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్రానికి చెందిన చాలా మంది ప్రజాప్రతినిధులు బీపీసీఎల్ ప్రాజెక్టును తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రామాయపట్నం వద్ద ఆరు వేల ఎకరాల స్థలాన్ని కేటాయించిందని చెప్పారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పట్టాలెక్కించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, వారి కృషి అభినందనీయమని విజయవాడ పర్యటనకు వచ్చిన మంత్రి హారిదీప్ సింగ్‌పూరి తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లోని అంశాలను వివరించేందుకు, అభిప్రాయాలు సేకరించేందుకు మేథావులతో ప్రత్యేకంగా భేటీ అయిన హారిదీప్‌సింగ్‌పూరి మీడియా సమావేశంలో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలో 2,650 కోట్ల రూపాయలతో గెయిల్ ద్వారా ప్రారంభించిన గ్యాస్ సరఫరా ప్రాజెక్టు ప్రధాన పైపు లైను పనులు కొలిక్కి వచ్చాయని అన్నారు. ఇతర పనులు కూడా సత్వరం పూర్తి చేసి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పైపు లైను ద్వారా గ్యాస్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజను సర్కార్ ద్వారా రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం సముచిత సహకారం అందిస్తోందని వివరించారు. టాక్స్ డెవల్యూషన్ పేరిట 123 శాతం సాయం పెంచిందని చెప్పారు. 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణం కింద ప్రత్యేక సహాయంగా రాష్ట్రానికి ఈ ఏడాది జనవరి 12 నాటికి ఈ ఆర్థిక సంవత్సరంలో >>2

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

### 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24నుంచిఉదయం 10 గంటలకు గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి, అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు బీఏసీ సమావేశం జరుగుతుంది. సభ ఎన్ని రోజులు ఏఏ బిల్లులు ప్రవేశపెడతారనే అంశంపై బిఏసి లో చర్చ జరుగుతుంది.ఈ నెల 25న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం ఉంది.ఈ నెల 28న ఏపీ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుఅసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనలు కట్టుదిట్టంగా అమలుకు నిర్ణయం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక పాస్‌లు జారీమీడియా, విజిటర్లు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక పాస్ లు జారీ భద్రతా కారణాల రీత్యా పాస్ లు ఉన్న వారికే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి అసెంబ్లీ, మండలిలో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లేలా వివిధ కలర్ కోడ్‌లతో పాస్‌లు జారీ అసెంబ్లీ ఒకటో గేట్ నుంచి మండలి ఛైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కు అనుమంతిఅసెంబ్లీ ఒకటో గేట్ నుంచి సీఎం, డిప్యూటీ సీఎంలకు మాత్రమే అనుమతి అసెంబ్లీ గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతిఅసెంబ్లీ గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతి మండలి ఛైర్మన్, >>2




## అసభ్య పోస్టులకు ఇక కళ్లెం!

### పోలీసులకు సూచనలు చేసిన హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తులు ఒకరిపై మరొకరు ప్రతీకారం తీర్చుకునేందుకు చేసే వ్యాఖ్యలతో అంతిమంగా సామాజిక మాధ్యమ సంస్థలు లాభపడుతున్నాయని ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియా వేదికగా వస్తున్న అసభ్యకర పోస్టులను కట్టడి చేయాల్సిన అవసరముందని పేర్కొంది. ఇప్పటికే పోస్టు చేసిన వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమ సంస్థలకు ఏమైనా సూచనలు చేశారా? అందుకు తీసుకున్న చర్యల వివరాలను కోర్టు ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పలువురు మంత్రులు వారి కుటుంబ సభ్యులపై సోషల్‌మీడియా వేదికగా దూషిస్తూ అసభ్య పోస్టులు పెట్టిన వ్యవహారంపై నమోదైన కేసుల్లో బెయిలు కోసం వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవరెడ్డి, సిరిగిరెడ్డి అర్జున్ రెడ్డి వైకాంగ్రెస్‌పార్టీ సానుభూతిపరులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ఈనెల 27కు వాయిదా పడింది.ఈ కేసు విచారణ సందర్భంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం పలు అంశాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానం చేసింది. పోస్టులు పెట్టడంలో పిటిషనర్లు హద్దులు మీరారనడంలో సందేహం లేదని వ్యాఖ్యానించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఈ కేసులో ఇచ్చిన ఆదేశాల్లో అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేందుకు చట్టం అనుమతిస్తుందన్న >>2

## మహిళల రక్షణకు సురక్ష యాప్: హోం మంత్రి అనిత



**విజయవాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళల రక్షణ కోసం సురక్ష పేరుతో మహిళా దినోత్సవం నాటికల్లా ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత కోసం అన్ని జిల్లాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీజీపీ హరీష కుమార్ గుప్తా. ఇతర పోలీసు ఉన్నతాధికారులతో రాష్ట్ర సచివాలయంలో ఆమె సమీక్షించారు. ప్రతి జిల్లాలో సురక్ష బృందాలను పెట్టి నిఘా పెంచాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిం దితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేయాలని చెప్పారు. 112,181,1098 తదితర హెల్ప్‌లైన్ల నంబర్లపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. నేరాలు జరిగే అస్కారమున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పట్టాలి. పోలీసింగ్‌లో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలి. సామాజిక మాధ్యమాల్లో మహిళలను దూషించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి. మహిళలు రక్షణ కోసం ప్రత్యేకంగా పోలీసు కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో మహిళలకు వ్యతిరేకంగా దాడులు జరిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం క్రియాశీలక కార్యచరణ చేపడుతుందన్నారు.క్రైమ్ ఎగినేస్ట్ విమెన్ నియంత్రించే దిశలో పూర్తి స్థాయిలో >>2

# చెత్త పన్ను రద్దు

### బకాయిలు కూడా మాఫీ: ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ప్రజలకు ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. నగరాలు, పట్టణాల్లో వసూలు చేస్తున్న చెత్త పన్నును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా 2024 డిసెంబర్ 31 నుంచి రద్దు అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. 2021 నవంబర్‌లో చెత్త పన్ను వసూలు ప్రారంభమైంది. దీన్ని రద్దు చేస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆ మేరకు తీసుకొచ్చిన మున్సిపల్ చట్ట సవరణను అసెంబ్లీ ఆమోదించగా, గవర్నర్ అనుమతితో ఇటీవల గెజిట్ విడుదలైంది. ప్రజలు ఇక నుంచి చెత్త పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. సంబంధిత బకాయిలను చెల్లించనవసరం లేదు.



శనివారం ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రధాని మోడీని మర్యాద పూర్వకంగా కలిసిన దృశ్యం

# రూ.90 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ

>> 5,663 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. రైల్వే బడ్జెట్‌లో 9,417 కోట్ల రూపాయలు సాయం ప్రకటించిందన్నారు. 90 వేల కోట్ల రూపాయలతో కాకినాడలో హెచ్‌పీసీఎల్ రాబోతోందని చెప్పారు. ఓఎన్‌జీసీ ద్వారా ఒక్క రోజులో 45 వేల బ్యారెల్స్ ముడి చమురును ఉత్పత్తి చేసేలా ఆధుని కీకరిస్తోందన్నారు. విశాఖ పూడిమడక ప్రాంతం గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా అభివృద్ధి చెందబోతోందని చెప్పారు. ప్రపంచంలోనే ఇంధన ఖర్చు తగ్గించిన దేశం ఒక్క భారతదేశమేనని తెలిపారు. రాష్ట్రంలోని దగదర్తి, భోగాపురం, ఒర్వకల్లు వద్ద గ్రీన్‌ఫీల్డు విమానాశ్రయాలను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. తిరుపతి, విజయవాడలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ప్రధానమంత్రి మోదీ కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శ్రీకారం చుట్టారని, రాష్ట్రంలో 4,741 కిలోమీటర్లకు పైగా పైగా జాతీయ రహ దారులు నిర్మాణం చేశామని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్లోబల్ మార్కెట్‌లో తన మార్క్ చూపించాలనుకుంటున్నారని అన్నారు. దిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, త్వరలో బిహార్ ఎన్నికల్లో కమలం విజయం సాధిస్తుందని కేంద్ర మంత్రి హరిదీప్‌సింగ్ పూరి ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు. మేథావుల సదస్సులో ఏపీ ఛాంబరు ఆఫ్ కామర్స్,రాష్ట్ర పెట్రోలియం డీలర్ల సమాఖ్య, లారీ ఓనర్స్ అసోయేషన్ ఇతర సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఒక దేశం, ఒకే ధర విధానం అమలు చేయాలని కోరారు. డీలర్ మార్జిన్ సవరించాలని కోరారు. నిర్మలా సీతారామన్ 8వ బడ్జెట్ బడ్జెట్ చాలా బాగుంది. మంచి కేటాయింపులు, కేంద్ర వికేంద్రీకరణ, మధ్యతరగతికి 12 లక్షల పన్ను మినహాయింపు, 2027 నాటికి భారతదేశం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది, మంచి పాలన మంచి పాలన మంచి రాజకీయమని మోడీ జీ పరిశీలించారు రూ.7. 90000 కోట్ల కాకినాడ హెచ్‌పిసిఎల్ రాబోతోంది ఓఎన్‌జిసి 2 లక్షల కోట్లు ఒక రోజులో 45000 బ్యారెళ్ల ముడి చమురు విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల పునాది ప్రాయశ్చిత్తం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ పుడిమడక, రైల్వే మరియు రోడ్డు ప్రాజెక్టులు రూ.19500 కోట్లు, నక్కపల్లిలో ఫార్మసీ పార్క్ చెన్నై కారిడార్‌లోని క్రిస్ నగరం. జనవరి 2025లో శ్రీహరికోటలో 3వ సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం 3984 కోట్లు,. ఇంధన ఖర్చు తగ్గించబడిన ఏకైక దేశం భారతదేశం 16. కేంద్ర ప్రభుత్వం చమురును దిగుమతి చేసుకోదు కానీ ప్రైవేట్ కంపెనీలను దిగుమతి చేసుకోదు లభ్యత మరియు భరించగలిగే సామర్థ్యం (సబ్సిడీ కారణంగా 28000 కోట్ల నష్టం) లిశిబి) 17. ట్రంప్ పరిపాలన భారతదేశానికి మద్దతుగా ఉంది 18. వికాసిత్ భారత్ 2047 19. ఇప్పటివరకు 1000 విమానాలు ఆర్డర్ చేయబడ్డాయి మాజీ కేంద్ర మంత్రి బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ భారతీయులు ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకునే పరిస్థితి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల్పించారు. నరేంద్ర మోడీ పై దేశంలో నైనా గౌరవం పెరిగింది ఈ కారణంగా ఎన్నో ప్రయోజనాలు భారతీయులకు కలిగాయి. మధ్యతరగతి ప్రజలు మెచ్చే బడ్జెట్ అన్నారు. బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం మాట్లాడుతూ బడ్జెట్ పై మాట్లాడుతూ బడ్జెట్ ప్రవేశ పెట్టి ప్రజలతో చర్చించే ధైర్యం ఒక్క బిజెపిప్రభుత్వానికి మాత్రమే ఉంది సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాంఅధ్యక్షత వహించారు. మేదావులు ప్రశ్నలకు కేంద్ర మంత్రి వివరణలు ఇచ్చారు.


# గ్రూప్-2 పరీక్షలు నేడు యధాతథం

>> హై కోర్టులో ఉన్న ఈ అంశంపై అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం ఉందని అప్పటి వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. గ్రూప్2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా పరీక్షల ను నిలిపి వేయడాన్ని నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్2 అభ్యర్థులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. విశాఖపట్నం, హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. 2023 డిసెంబరు 7వ తేదీన ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, ఏపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందని, ఈ విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని తెలిపారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు2 మెయిన్స్ పరీక్షను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. అయితే గ్రూప్2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు దీనికి సంబంధించిన ప్రక్రియ చేపడతామని తెలిపింది.

పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుందని వెల్ల డించింది. అలాగే న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇప్పటికైతే ప్రభు త్వ లేఖను గాని, స్వయనా ముఖ్యమంత్రి చం ద్రబాబు, విద్యామంత్రి నారా లోకేష్‌ల విజ్ఞప్తిని ఏపీపీఎస్సీ పరిగణనలోకి తీసుకోలేదు.




ప్రమాదం జరిగిన ఎస్‌ఎల్‌బిసి ఎడమగట్టు కాలువ టన్నెల్



శనివారం సంఘటనా ప్రాంతం వద్ద వివరాలు ఆరా తీస్తున్న తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

# మిర్చి రైతులను ఆదుకొంటాం

>> మచ్చుకుకు వచ్చిన తర్వాత ఉండటం లేదన్నారు. క్వింటాకు రూ.500 చొప్పున వ్యాపారులు తగ్గిస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే క్వాలిటీ సరిగా లేనందువల్లే తగ్గిస్తున్నామని వ్యాపారులు సమాధానం చెప్తున్నారని, ఉదయం ఉన్న క్వాలిటీ మధ్యాహ్నానికే ఎలా తగ్గుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. యార్డుకు టిక్కీలు తేవాలంటే బాడిగకు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందని, యూనియన్‌లో లేని లారీలను బాడిగకు తీసుకొస్తే వారిని మిగతా లారీ యజమానులు బెదిరించి, కేసులు పెడుతున్నారని వివరించారు. నాటి తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చినట్లు క్వింటాకు ఇంత అని బోనస్ ప్రకటిస్తే రైతులకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. మిర్చి రైతుల నుంచి కిరాయి ఎక్కువ వసూలు చేసే లారీ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణాను కొందరు తమ గుప్పెట్లో పెట్టుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించవద్దని అధికారులకు సూచించారు. మిర్చి యార్డులో ఎలక్ట్రానిక్ కాటాలు ఏర్పాటు చేసి మిర్చి టిక్కీలు కాటాలు వేసిన వెంటనే రైతుల ఫోన్లకు మెసేజ్‌లు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోల్డ్ స్టోరేజీలో టిక్కీలు నిల్వ చేసుకున్న రైతులకు బాండ్ల ఆధారంగా రుణాలు ఇచ్చేలా త్వరలో బ్యాంకర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గుంటూరులోని స్పైస్ పార్క్‌లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు మిర్చిని కల్లాల్లో ఆరబెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన భూసార పరీక్షలు మళ్లీ ప్రవేశపెడతామని, తద్వారా నేల స్వభావాన్ని బట్టి రైతులు ఏఏ పంటలు సాగుచేసుకోవచ్చునో తెలుసుకోవచ్చు అన్నారు. క్వింటా మిర్చిధర రూ.11,781 కంటే తక్కువగా ఉంటే మార్కెట్ ఇంట్రవెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని ప్రతిపాదనలు ఉంచినట్లు సీఎం తెలిపారు. దీనికి కేంద్రం అంగీకారం తెలిపింది అన్నారు. దీనిలో 50 శాతం కేంద్రం భరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాల్సి ఉందన్నారు. అయితే ఈ విధానం అమలు చేస్తే పక్క రాష్ట్రాల్లోని రైతులు, వ్యాపారులు ఏపీకి పంటను తెచ్చి అమ్ముకునే ప్రమాదం ఉందని, తద్వారా ఏపీ రైతులకు న్యాయం జరగదని రైతులు అభిప్రాయపడ్డారు. దీనిపై కేంద్రంతో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. 2017లో కూడా ధర పతనమైనప్పుడు వెంటనే తమ ప్రభుత్వం స్పందించి క్వింటాకు రూ.1500 చొప్పున అందించామని, అందుకు రూ.135 కోట్లు ఖర్చు చేశామని సీఎం గుర్తు చేశారు. ఇప్పుడు కూడా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కష్టాల నుంచి గట్టెక్కించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది నిన్న ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి చర్చించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నారని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600/ లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. ఈక్రాప్ ఆధారంగా రైతులకు సాయం ఈక్రాప్‌లో నమోదైన రైతుల వివరాలు, యార్డులో పంటను అమ్ముకుని రికార్డులో నమోదై ఉన్న వివరాలా ఆధారంగా రైతులకు సాయం చేసే అంశాన్ని పరిశీలిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కువగా మామిడి, మిర్చి సాగు ఉన్నందును బోర్డు ఏర్పాటుపైనా త్వరలో చర్చిస్తామని సిఎం అన్నారు. తక్షణమే కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం, అధికారులతో మాట్లాడి మిర్చి కంటెయినర్‌ల రవాణాకు చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. వ్యవసాయమంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. మిర్చిరైతులకు గిట్టుబాటు ధర అంశంపై సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొనుగోళ్ళు, ఎగుమతులపై సమాచారాన్ని అప్డేట్ చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.

సమావేశానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు మార్కెటింగ్ శాఖఅధికారులు హాజరయ్యారు.

# అసభ్య పోస్టులకు ఇక కళ్లెం!

>> కారణంతో వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగేలా అసభ్య పోస్టులు పెట్టడానికి వీల్లేదని స్పష్టం చేసారు.ఏది అసలైందో ఏది నకిలీనో గుర్తించలేకుండా ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్నారు. డీప్‌ఫేక్ ఫోటోలపైనా పోలీసులు దృష్టి పెట్టాలని సూచించింది. అసభ్య, అభ్యంతరకర పోస్టులను నిరోధించేందుకు ఇపపోలీసుల తరపున పీపీ మెండ లక్ష్మీనారాయణ వాదనలు విన్పించారు. పిటిషనర్ల చర్యలు వ్యవస్థీకృత నేరం కిందకు వస్తాయి. తప్పుడు పోస్టులు పెట్టేందుకు తాడేపల్లిలోని వైకాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కార్యాలయంలో 400 మందికి పైగా పనిచేశారు. అక్కడి నుంచి మార్ఫింగ్ చేసిన ఫోటోలు మెసేజ్‌లను జిల్లాస్థాయి సోషల్ మీడియా కన్వీనర్లకు పంపించేవారు. కోకన్వీనర్లు నిర్వహించే గ్రూపుల్లో 200-250 మంది సభ్యులుంటారు. ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన అసభ్య పోస్టులను ఫోటోలను వారు వివిధ గ్రూపుల్లో షేర్ చేసేవారు. అందుకు వారికి డబ్బులు చెల్లించేవారు. వైకాపా సోషల్ మీడియా నిర్వహణలో పిటిషనర్లది కీలకపాత్ర. సజ్జల భార్గవరెడ్డి సూచనల మేరకే అలాంటి పోస్టులు పెట్టామని నిందితులు వాంగ్మూలమిచ్చారు. నచ్చని ఏ వ్యక్తినీ ఏ వర్గాన్నీ వదిలిపెట్టకుండా వీరు పోస్టులు చేశారు. న్యాయమూర్తులను చివరకు దేవుళ్లనూ వదల్లేదు. ప్రతి ఒక్కరూ వీరి బాధితులే. పిటిషనర్లు నిరక్షరాస్యులేమి కాదు. బాగా చదువుకున్న వారు. వ్యక్తిత్వ హననం, ప్రతిష్ఠలను దెబ్బ తీయం, అపకీర్తి పాల్జేయడం, బెదిరించడంలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావేలేదు. నిందితులెవరూ దర్యాప్తునకు సహకరించడం లేదని వాదించారు. ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కేసు నమోదైన సందర్భంలో నిందితులు నేరుగా హైకోర్టును ఆశ్రయించడానికి వీల్లేదని సెక్షన్ 14ఏ ప్రకారం ముందుగా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని కోర్టు దృష్టికి తెచ్చారు.

# కుప్పకూలిన సొరంగం

**ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పనుల్లో అపశ్రుతి**

**లోపల చిక్కుకొన్న 8మంది**

**42 మంది సురక్షితంగా బయటకు**

**వారిని రక్షించేందుకు రెస్క్యూటీం యత్నాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) సొరంగ పనుల్లో అపశృతి చోటుచేసుకున్నది. బోరింగ్ పని మొదలుపెట్టిన వెంటనే టన్నెల్ పైభాగంలో ఒక్కసారిగా కుప్పకూలింది. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని దోమలపెంట సమీపంలో ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటరు వద్ద శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. లోపల సుమారు 50మంది వరకు కార్మికులు సిబ్బంది ఉండగా 42మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మరి కొందరిని బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు మంత్రులు, అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. ఇప్పటికే మంత్రుల బృందం,కలెక్టర్, ఎస్పీలు, ఇంజినీర్లు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

**అసలేం జరిగింది..** దోమలపెంట సమీపంలోని ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సీ నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం అకస్మాత్తుగా లోపలికి నీరు,మట్టి 8 కిలోమీటర్ల మేర రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెబుతున్నారు. రోజువారీగా పని మొదలు పెట్టినట్లే ఈ ఉదయం 8 గంటలకు పని మొదలు పెట్టిన 30 నిమిషాలలోనే ఈ సంఘటన జరగడంతో వెంటనే నిర్వాహకులు పనిని నిలిపి వేసి బయటకు రావడంతో పాటు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకొచ్చారన్నారు. 14వ కిలోమీటరు వద్ద సొరంగంలో సుమారు 3మీటర్ల మేర పైకప్పు కూలిపడింది. ఏదైతే టన్నెల్ బోర్ మిషన్ టీబీఎం, వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు,మట్టి చేరుతుండడంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వారు,వెనుక భాగంలో ఉన్న వారు బయటకు రాగలిగారని, మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ప్రమాదంపై ఎస్పీ వైభవ్ గైక్వాడ్ స్పందించారు. ప్రమాద సమయంలో 50మంది కార్మికులు ఉన్నారని, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని తెలిపారు. గాయపడిన ముగ్గురిని ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఎడమవైపు సొరంగం పనులు మొదలు పెట్టి నాలుగు రోజులు కావడం గమనార్హం.

**టన్నెల్‌లో చిక్కుకున్న వారి వివరాలు..**

1. మనోజ్ కుమార్ (పీఈ) ఉత్తర ప్రదేశ్
2. శ్రీనివాస్ (ఎఫ్ఈ) ఉత్తర ప్రదేశ్
3. సందీప్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
4. జటాక్స్ (కార్మికుడు)జార్ఖండ్
5. సంతోష్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
6. అనూజ్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
7. సన్నీ సింగ్ (కార్మికుడు)జమ్మూ కాశ్మీర్
8. గురుప్రీత్ సింగ్ (కార్మికుడు)పంజాబ్

**దురదృష్టకరంః తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్.ఎల్.బి.సి టన్నెల్ తవ్వ కాలలో ప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు.సంఘటనా స్థలిని పరిశీలించడంతో పాటు లోపట చిక్కుకున్న వారిని కాపాడడం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు గాను దోమలపెంటలోని జే.పి గెస్ట్ హౌస్‌లో సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి తెలంగాణా అగ్నిమాపక,రిస్క్యూ టీం డి. జి నారాయణ రావు,ఐ. జి సత్యనారాయణ నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్‌తో పాటు రాబిన్ సంస్థ కు చెందిన లెన్ మైనార్డ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారుఅనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందన్నారుఅందు కోసం ఇప్పటికే సింగరేణి కి చెందిన రిస్క్యూ టీం లు రంగంలోకి దిగాయని, భారత ఆర్మీ కి చెందిన రిస్క్యూ టీం లతో తాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడామని ఈ రాత్రి వరకు ఆ టీం ఇక్కడికి చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. అంతే గాకుండా టన్నెల్ వద్ద ప్రమాదాలు సంభవించినప్పుడు రంగంలోకి దిగి కాపాడే టీంలతో కుడా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ మధ్య కాలంలో ఉత్తరఖండ్ రాష్ట్రంలో ఈ తరహా సంఘటన చోటు చేసుకున్నప్పుడు రంగంలోకి దిగి ప్రాణాపాయం లేకుండా కాపాడిన టీంను కుడా రంగంలోకి దింపనున్నట్లు ఆయన తెలిపారురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లతో పాటు ఉన్నత స్థాయి ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ సమిష్టి నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. అగ్నిమాపక డి.జి నారాయణ రావు ఆధ్వర్యంలో రీస్క్యూ టీం పనిచేస్తుండగా ఐ. జి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బృందాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. ఇప్పటికే వైద్య బృందం అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచామన్నారునీటిపారుదల శాఖాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారిని కాపాడేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. అయితే వెంటిలేషన్ కు ఇబ్బంది లేదన్నారు. టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్న దన్నారు. లోపల చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడమే ప్రభుత్వం ముందున్న సవాల్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారుప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిలో ప్రాజెక్ట్ ఇంజినీర్,సైట్ ఇంజినీర్ తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు, నలుగురు వర్క ర్లు ఉన్నారని ఆయన వివరించారువారి వివరాలను ఆయన మీడియా కందించారు.



రాజంపేట మండలం మందపల్లె రెవెన్యూ పొలంలోని ప్రభుత్వ భూములు

# రాజంపేట ఎమ్మెల్యే భూ ఆక్రమణపై నివేదిక కోరిన ప్రభుత్వం

## జాయింట్ కలెక్టర్ విచారణ పూర్తి

## ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సిసోడియాకు నివేదిక

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణపై అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ విచారణ పూర్తి అయింది. జాయింట్ కలెక్టర్ జారీ చేసిన నోటిసులతో ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించి ఎమ్మెల్యే తరపున న్యాయవాది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఫిర్యాదుదారుడు గన్నే సుబ్బనర్సయ్య నాయుడు కూడ జేసీ ఎదుట హాజరయ్యారు. అమర్‌నాథ్ రెడ్డి న్యాయవాదిని జాయింట్ కలెక్టర్ ఈ భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అమర్‌నాథ్ రెడ్డి అనుభవంలోనే చాలా కాలం నుంచి ఉన్నాయని పేర్కొనట్లు తెలిసింది. ఆ భూములు మీకెలా సంక్రమించాయని జేసీ ప్రశ్నించారు. భూములు ఎలా వచ్చాయో ఆధారాలు సమర్పించాలని జేసీ కోరారు. రాజంపేట కోర్టులో దీనికి సంబంధించి కేసు నడుస్తోందని న్యాయవాది చెప్పారు. మార్చి 4న వాయిదా ఉందని తెలియజేశారు. ఇప్పటికే చాలా గడువు ఇచ్చామని శనివారం సాయంత్రం 5గంటలలోగా భూములకు సంబంధించిన ఆధారాలు ఉంటే సమర్పించాలని కోరారు. అయితే ఎలాంటి ఆధారాలు చూపనట్లు సమాచారం. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ న్యాయవాదిని పలు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. రాత్రికి రాత్రి రికార్డుల్లో ఎక్కిస్తే అమర్‌నాథ్ రెడ్డి భూములు ఎలా అవుతాయని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ సంధర్భంగా విచా రణలో రాజంపేట తహసీల్దార్ పీర్‌మున్నీ, ఆకేపాడు, మందపల్లె, శేషమాంబాపురం గ్రామాల వీఆర్వోలు జేసీ కోర్డులో హాజరయ్యారు. అంతకుముందు పత్రికల్లో ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఆకేపాటి ఎస్టేట్‌లో ఉన్న ప్రభుత్వ భూములపై పత్రికల్లో వెలువడిన వార్తలపై ప్రభుత్వం నివేదిక కోరినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(రెవెన్యూ) సిసోడియా ఎమ్మెల్యే భూముల ఆక్రమణపై సమగ్ర నివేదిక పంపాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు జేసీ విచారణ అనంతరం ప్రభుత్వానికి నివేదిక కూడ పంపినట్లు తెలుస్తోంది. ఈ సంధర్భంగా ఆకేపాడు, మందపల్లె భూములే కాకుండా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేర్లతో శేషమాంబాపురం, శ్రీరంగరాజు పొలెంలో కూడ పెద్దఎత్తున భూములు ఉన్నాయని, రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో కూడ వివరాలు ఉన్నాయని ఫిర్యాదుదారులు జాయింట్ కలెక్టర్ విచారణ సంధర్భంగా వివరాలు అందజేసినట్లు తెలుస్తోంది.

జాయింట్ కలెక్టర్ విచారణ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక ఆధారంగా ప్రభుత్వం ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే ఆక్రమించిన వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

# మహిళల రక్షణకు సురక్ష యాప్: హోం మంత్రి అనిత

>> నిఘా చర్యలుంటాయన్నారు.నేర నియంత్రణలో సురక్ష టీములు చురుగ్గా వ్యవహరించాలన్నారు. పోలీసులు శాంతిభద్రతల అంశంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎక్కడా సున్నిత పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నేర నియంత్రణకు సంబంధించి ప్రజలకు అత్యావసర సాయాన్ని అందించడానికి వీలుగా నిర్దేశించిన టోల్ నెంబర్లపై అవగాహన కల్పించాలన్నారు.

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

>> స్పీకర్, సీఎం వచ్చి వెళ్లే కారిడార్ లో ఇతరులకు అనుమతి లేదని స్పష్టం నాలుగో గేట్ గన్ పాయింట్ మినహా భద్రతా సిబ్బందిని అనుమతించేది లేదని వెల్లడి మంత్రులు, సభ్యుల పీఏలను అవసరం మేరకు మాత్రమే అనుమతి శాసనసభా వ్యవహారాలతో సంబంధం లేని ప్రభుత్వ సిబ్బందికి అనుమతి లేదని స్పష్టం శాసనసభ, మండలిలోకి సభ్యులు ఎవరూ ఆయుధాలతో రాకూడదని స్పష్టంఒక వేళ వచ్చినా ప్రాంగణంలో ఉన్న ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్‌లో డిపాజిట్ చేయాలని సూచన.

# అసెంబ్లీకి హాజరు కానున్న మాజీ సీఎం జగన్

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌తో పాటు అసెంబ్లీకి హాజరు కానున్న వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు. ఈ నెల24న మొదటి రోజు గవర్నర్ ప్రసంగం రోజున అసెంబ్లీకి జగన్ వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
దశమి మ.1.57
మూల సా.6.42
వర్జ్యం : తె.4.24-6.01
దు.సా.4.43-5.30
శుభసమయం : ఉ.7.00-8.00
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఊహించని సంఘటనలు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్ప ధన లాభం పొందుతారు.

**మిథునం:** పనులలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** సోదరులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కరించుకొంటారు. ఇంటా బయటా అనుకూలం.

**కన్య :** ముఖ్యమైన పనులలో ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**తుల :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం.

**వృశ్చికం:** ఆకస్మిక ధనలాభం పొందుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** బంధువర్గం నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం :** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటా బయటా అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-02Pg3exHMNWJQECTKR.qxd:23-02Pg3exHMNWJQECTKR.qxd 1/1/02 6:47 AM Page 1



## లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్‌ను నిర్వీర్యం చేసే కుట్ర

### - సంస్థ మాజీ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త ప్రతినిధి:** లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్ ను చంద్రబాబు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి ఆరోపించారు. అసత్యాలను ప్రచారం చేయడం ద్వారా సంస్థను భ్రష్టు పట్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఫైబర్ నెట్ ను ప్రైవేట్ కంపెనీలకు అప్ప గించేందుకు రంగం సిద్ధం చేశారని ఆరో పించారు. చంద్రబాబు ఆదేశాలతో ఫైబర్ నెట్‌లో అవినీతిని చేసేందుకు ప్రయత్నిస్తున్నా రన్నారు. ఈ విషయంపై న్యాయ,ప్రజా పోరాటం చేస్తామన్నారు. చంద్రబాబు ఫైబర్‌నెట్ విషయంలో చేస్తున్న అక్రమాలను చూస్తూ ఊరుకోమన్నారు.తమ ప్రభుత్వ హయంలో ఫైబర్ నెట్‌ను లాభాల బాటలోకి తెచ్చా మన్నారు.. అలాంటి సంస్థను నాశనం చేసేం దుకు యత్నిస్తున్నారని గౌతమ్ రెడ్డి విమర్శించారు. 2014- 19లోనే ఫైబర్ నెట్ లో చంద్రబాబు భారీ అవినీతి చేశారన్నారు. దీనిపై తమ హయాంలో విచారణ జరిపించామని తెలిపారు. చంద్రబాబు అవినీతి, అక్రమాలను సీఐడీ నిరూపించిందని చెప్పారు. ఫైబర్ నెట్ ప్రతి కాంట్రాక్టులో అవినీతి జరిగిందని అన్నారు. ఇప్పుడు సీఎం అయిన తర్వాత తన మీద ఉన్న కేసులను చంద్రబాబు మాఫీ చేయించుకుంటున్నారని తెలిపారు.



ధ్వజస్థంభంపై చీరలు అధిరోహిస్తున్న దృశ్యం

## కన్నుల పండువగా కైలాసనాధుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా,కన్నుల పండుగా కైలాసనాధుని తిరునాళ్ళుకు ధ్వజపూజలు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారం భించారు. శుక్రవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్సవాలకు శ్రీకారం కాగా స్వామి ధ్వజారోహణ ప్రారంభోత్సవం అని చెప్పవచ్చు. ఉదయం పట్టణ ప్రజలకు దాతలు అందించిన కొత్త వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శనమిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. ఆలయ అభిషేకగురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో వరదా గురుకుల్, వేదపండితులు,పౌరోహితులు అర్ధగిరి, శ్రీని వాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు, పంచపాలకులు, వరుణదేవుని కలశాల్ని ప్రతిష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు,పత్రి,పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. ఆలయ సంప్రదాయం మేరకు సుమారు రెండు గంటలకుపైగా వేదపండితుల వేదఘోషతో కార్యక్రమాలు సాగాయి. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజ మింటిని ఆధిరోహించారు.ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజస్థంభమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీతమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థంభానికి అభిషేకాలు జరిపారు.బలి ముద్దల నివేదన జరిపాక ఉత్సవర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు.అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిశాయి.ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మకుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఓ డి.బాపిరెడ్డి వ్యక్తిగతంగా పర్య వేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఇ మురళీ ధర్‌రెడ్డి,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్, ఏఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, వెంకటమునిరెడ్డి సుదర్శనం, ఏఇఓ విద్యాసాగర్‌రెడ్డి పర్యవేక్షణలో, వారి సిబ్బంది పర్యవేక్షించారు. కాగా ఈ కార్యక్రమాలకు ఎంఎల్ఏ మాతృమూర్తి బొజ్జలబృందమ్మ, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్,పట్టణ తెలుగుదేశం మహిళ అధ్యక్షురాలు సుమతి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### సర్వభూపాల వాహనంపై సిరులతల్లి

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యం లోని తమిళనాడు చెన్నైలో ఉన్న పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సర్వభూపాల వాహ నంపై పార్థసారధిస్వామి అలం కారంలో పద్మావతి అభయ మిచ్చారు. శ్రీవారి హృదయ పీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న అలిమేలుమంగ సర్వభూపాలురు వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. ఇందులో అష్టదిక్పాలకులు ఉన్నారు. వీరంతా జగదేకవీరుడైన శ్రీవారి అర్థాంగిని పద్మావతిని సేవించి తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ పార్థసారధి ,సూపరింటెండెంట్ పుష్పలత, ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.



### మకరవాహనంపై కపిలేశ్వరుడు అభయం

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి శేషవాహనంపై భక్తులకు అభయమిచ్చాడు. తన శిరస్సుపై పరమేశ్వరుడు శేషుని పడగలు గొడుగూగా వహించి పూజలందు కుంటున్నారు. ఉదయం బ్రహ్మోత్సవాల్లో సోమస్కంధమూర్తిగా కామాక్షి అమ్మవారితో కలసి మకరవాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరూవాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మకరం గంగాదేవికి నిత్యవాహనం. మకరం జీవప్రకృతికి ఉదాహరణ. భగవంతుని ఆశ్రయించినంత వరకు జీవుడు నీటిలో మొసలిలా బలపరాక్రమంతో జీవించవచ్చును. మధ్యాహ్నం సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారికి వేడుకగా విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



### భక్తితో లక్ష్మీకాసులహారం ఊరేగింపు

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అలంకరింపజేసే లక్ష్మీకాసుల హారం చంద్రగిరి శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లోశనివారం రాత్రి గరుడసేవలో అలంకరించారు. స్వామివారికి ఎంతో అమూల్యమైన ,అపూర్వకానుక లక్ష్మీకాసులహారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వద్ద నుండి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు భక్తితో పూజలు చేసి తలపై పెట్టుకుని ఊరేగింపుగా కాలినడకన తీసుకెళ్ళారు. అక్కడ స్వామివారికి అలంకరించేందుకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మంకు లక్ష్మీకాసులహారాన్ని అందజేశారు. స్థానిక ఆలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవకు లక్ష్మీకాసుల హారం తిరుమల నుండి పంపి అలంకరింపజేయడం శాస్త్రోక్తం. టిటిడి నుండి మూడు లక్ష్మీకాసుల హారాలను స్వామివారికి అందించినట్లు అదనపు ఇఒ తెలిపారు. తిరుపతి నగరవీధుల్లో ఈ లక్ష్మీకాసుల హారం భక్తితో, కళాకారుల నృత్యాల నడుమ ఊరేగించారు.




### రాష్ట్రం ఆర్థిక పరిస్థితి చక్కదిద్దాలని వేడుకున్నా

#### - ఐదేళ్లలో పూర్తిగా విధ్వంసమైంది :యనమల

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ఆర్థికపరిస్థితి పూర్తిగా దారుణంగా ఉందని, గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో అడ్డదిడ్డంగా అనుకూలురుకు నిధులు కేటాయింపులతో అప్పులమయమైందని టిడిపి సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు ఆరోపించారు. గడ్డు పరిస్థితిని గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబునాయుడు పూర్తిగా కష్టపడి పనిచేస్తున్నారన్నారు.గత ఐదేళ్ళలో దోచుకో దాచుకో అనేరీతిలో వైసిపి నాయకులు ఖజానా ఖాళీచేశారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఆర్థికంగా కోలుకోవాలని, అందుకు అవసరమైన పూర్తిస్థాయి ఆశీస్సులు స్వామివారిని వేడుకున్నట్లు యనమల తెలిపారు. చాలారోజుల తరువాత తిరుమలకు వచ్చిన ఆయన శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. అంతా మంచిజరగాలని, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేసే శక్తిని ముఖ్యమంత్రికి ఇవ్వాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అధికారులు దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



### అలిపిరిలో వాహనాల తనిఖీలకు మరింత సాఫీ లైన్లు

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు రానున్న వేసవిలో భక్తుల తాకిడిపెరిగే అవకాశం ఉండటంతో ముందుగానే టిటిడి అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా తిరుమలకు ముఖ్యమైన ప్రవేశద్వారమైన అలిపిరి టోల్‌గేట్‌ప్రాంతంలో వాహనాలు రద్దీ పెరిగితే గంటల తరబడి నిరీక్షణ, తనిఖీలు అంతంతమాత్రమే. కొన్ని సార్లు నామమాత్రంగా తనిఖీలు చేసి కొండకు వచ్చేస్తుంటాయి. దీనివల్ల అన్యమత స్టిక్కర్లు వాహనాలు, నిషేధిత పదార్థాలు తిరు మలకు చేరుతున్నాయి. దీన్ని కట్టడిచేసి పూర్తిస్థాయిలో నియంత్రించడానికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇటీవల అలిపిరి తనిఖీకేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ వాహనాలు బారులు తీరకుండా, ప్రత్యేక వరుసలతో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలు పెద్దసంఖ్యలో చేరినా వరుసక్రమంలో రావడంతో వెంటనే తనిఖీలు చేసి పంపడంతో భక్తులు కూడా కొంతవరకు సంతృప్తి చెందారు.



## సాగుతున్న తొక్కిసలాట కేసు విచారణ!

### - మలివిడత రంగంలోకి విశ్రాంత న్యాయమూర్తి - బాధిత సాక్షుల విచారణతోనే వాస్తవాలు

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరిలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టోకన్లు జారీలో జరిగిన తొక్కిసలాట కేసు మలివిడత విచారణ సాగుతోంది. తాజాగా గత జనవరి 8వతేదీ రాత్రి జరిగిన తొక్కిసలాటఘటనలో ప్రత్యక్ష సాక్షులైన తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను పిలిచి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఈ కేసు దర్యాప్తు అధికారి జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తి కారణాలను రాబడుతున్నారు. అసలు ఈ తొక్కిసలాట ఎలా జరిగింది?ఎంతమంది ఒక్కసారిగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి ఉద్యానవనం నుండి రామానాయుడు పాఠశాల ఆవరణలోకి వెళ్ళేందుకు ప్రయత్నించారు, తొక్కిసలాట ఎలా జరిగిందంటూ ప్రత్యక్షసాక్షులు కొందరిని విచారణ చేయడానికి ప్రశ్నావళి సిద్దం చేసుకున్నారు. ఈ కేసులో మొదటి విడతలో టిటిడి ఇఓ శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, సిఐలు,ఎస్ఐలను కొందరిని తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రత్యేక గదిలో విచారణ చేసి వారి నుండి వివరాలు సేకరించారు. ఇప్పుడుప్రత్యక్షసాక్షులను మాట్లా డించి వివరాలు రాబట్టేందుకు చూస్తున్నారు. దీనితరువాత అసలు కారకులు ఎవరనేది రానున్న వారంలో విశ్రాంత న్యాయమూర్తి నివేదికలు సిద్ధం చేయనున్నారనేది తెలుస్తోంది. దాదాపు 50మందికిపైగా క్షతగాత్రులు ఉన్నా వారిలో తీవ్రంగా గాయపడి కోలుకున్న వారిని మాత్రమే విచారణకు పిలిచి సమాచారం రాబట్టనున్నారు. జనవరి 8వతేదీ దేవుని దర్శనానికి వైకుంఠద్వార మోక్షమార్గానికి రమ్మని పిలిచి సరైన సౌకర్యాలు,భద్రత కల్పించలేకపోవడంతో తొక్కిసలాట జరిగిందనే ప్రధాన కారణంగా ఇప్పటికే సమాచారం ఉంది. మళ్ళీ రెండవ విడత న్యాయమూర్తి రావడంతో శనివారం నుండి ఈ కీలక విచారణ మొదలైంది. వైకుంఠద్వార దర్శన టోకెన్ల జారీకి ముందే చోటుచేసుకున్న తొక్కిసలాటకు కారణాలు, అక్కడ భద్రత ఏర్పాట్లుపై సంబంధిత పోలీసు, రెవెన్యూ, టిటిడి అధికారుల వ్యవహారంపై ప్రజల నుండి ఆధారాలు రాబట్టనున్నారు. తిరుపతిలో బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనం లో, శ్రీనివాసం వసతిసముదాయం ప్రాంగణం లోపల, విష్ణునివాసంలో జరిగిన ఘటనలు విషాదకరమే. పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులంద రికీ తగిన ఆహారం, తాగునీరు,టీ,కాఫీ వంటి సదుపాయాలుగానీ, విశాలమైన చోట్ల వసతి లేకపోవడంతోనే టోకెన్లు జారీ సమయంలో తొక్కిసలాట జరిగిందని కొందరు తెలిపినట్లు సమాచారం. ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట జరిగిందనేది వివరాలు వెల్లడించినట్లు తెలుస్తోంది.

ఈ ఘటనలో గతంలోనే టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణపై బదిలీ వేటు పడిన విషయం విదితమే. బైరాగిపట్టెడలో బందోబస్తు పర్యవేక్షణలో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి సస్పెన్షన్ చేశారు.

## ఉద్యోగుల బకాయిలు చెల్లించేలా బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలి

### రాష్ట్ర విఆర్ఓ అసోసియేషన్

**విజయవాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** సోమవారం నుండి జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో ఏపి ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పాతబకాయిలు, డిఏ, ఐఆర్, పిఆర్‌సి కమిటీపై నిర్ణయం తీసుకుని ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఏపి విఆర్ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోగా నిర్ణయం తీసుకుంటామని డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం రావడానికి కృషి చేసిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, సిపిఎస్ ఉద్యోగులకు పరిష్కారం చూపాలన్నారు.

## ఏడు వారాల నగలు: శివరాత్రి అలంకరణలో ప్రత్యేకాకర్షణలు



.విలువ కట్టలేని శెనగపూల దండ, వజ్ర వైఢ్యూర్యాలు పొదిగిన స్వామి అమ్మవార్ల కిరీటాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఏడాది పొడవునా బ్యాంకు లాకర్లలో కునుకు తీసే స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలు మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలంటే వెలుగు చూస్తాయి. వాటితో అలంకరించటం విగ్ర హాలకే ప్రత్యేకత సంతరించు కుంటుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కైలాసనాధునికి రాజులు చేయించిన విలుక కట్టలలేని, కోట్ల రూపాయల విలువ కల్గిన నగలతో ముస్తాబు చేయనున్నారు. ఈ మేరకు ఆలయ ఇఓ బాపిరెడ్డి,బాధ్యులు రాజేష్‌గురుకుల్, సూరి గురుకుల్,అకౌంటెంట్ యుగం ధర్, బాలాజి బ్యాంకులోంచి ఏడు వారాల నగల్ని బయటకు తీసారు. వాటిని అలంకార గురుకుల్స్‌కు అప్పగించారు. 1999లో అప్పటి ట్రస్టుబోర్డు చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి మొదటి సారి లాకర్లలోని నగల్ని బయటికి తీయించి భక్తులకు చూపించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వ రాలయానికి సంబంధించి రాజులు పరిపాలించిన కాలంలో ఏడు వారాల నగలు విలువ కట్టలేనివి అందించారు. ఈ నగలు మిరాసి ఉన్నంత కాలం ఆలయ ప్రధానార్చకుల చేతుల్లో ఉండేవి. 1984 తరువాత ఈ నగల్ని దేవస్థానంకు అప్పగించారు.అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి సంబంధించి కూడా కోట్ల విలువ చేసే ఏడు వారాల నగల్ని రాజులు బహుకరించారు. అయితే మిరాసి విధానం రద్దు అయిన తరువాత వీటిని దేవస్థానం స్వాధీనం చేసుకుంది. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచారు. 1998 వరకు ఈ నగలకు సంబంధించి భక్తులకు జనానికి తెలియదు. ఆ సంవత్సరం ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న కొండుగారి శ్రీరామమూర్తి చొరవ చూపి బ్యాంకు లాకర్లో మూలుగుతున్న కోట్ల విలువ చేసే బంగారు ఆభరనాల్ని బయటకు తీసారు. వాటిని స్వామి అమ్మవార్లకు అలంకరించి భక్తులకు కనువిందు చేశారు శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లకు రాజులు అందించిన ఏడు వారాల నగల్ని అలంకరించాలని ప్రస్తుత ఇఓ పి.బాపిరెడ్డి నిర్ణయించారు. దాంతో ఈ ఏడాది కూడా భక్తులు స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలతో దరి ్శంచుకోనున్నారు. శనివారం వెండిపల్లకీల్లో దర్శనమిచ్చిన స్వామిఅమ్మవార్లు, ఏడు వారాల నగలఅలంకార భూషితులై కనువిందుచేశారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయాల స్వతంత్ర హోదాను కొనసాగించాలి

### - సిఎంకు విజప్తి చేసిన రాష్ట్ర ఛాంబర్స్

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతిపాదిత వ్యవసాయ ఉద్యాన విశ్వవిద్యాలయాల విలీనాన్ని పునఃపరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసింది.సీఎం శనివారం ట్రెడర్స్ తో నిర్వహించిన సమావేశంలో ఎపి ఛాంబర్స్ అద్యక్షుడు పొట్లూరి భాస్కరరావు రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడంలో వ్యవసాయం, ఉద్యానవన విశ్వవిద్యాలయాలు పోషించే కీలక పాత్రను నొక్కిచెప్పారు. వారి ప్రత్యే సహకారాలను గుర్తిస్తూ ప్రత్యేక పరిశోదన కేంద్రీకృత విద్యరంగ నిర్ధిష్ట ఆవిష్కరణలను నిర్ధారించడానికి వారి స్వతంత్ర హోదాను నిలుపుకోవాలని చాంబర్ గట్టిగా వాదించింది. వ్యవసాయం మరియు ఉద్యానవన రెండు విభిన్న విభాగాలు, ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన సవాళ్లు మరియు అవకాశాలను కలిగి ఉన్నాయని ఎపి ఛాంబర్స్ పేర్కొంది. వ్యవసాయం పంటల ఉత్పత్తి నేల నిర్వహణ మరియు ఆహార భద్రతపై దృష్టి సారిస్తుండగా ఉద్యానవన పంటలు అధిక విలువైన పండ్లు కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు మరియు పూల పెంపకంలో ప్రత్యేకత కలిగి ఉన్నాయి. ఇవి ఎగుమతులు మరియు గ్రామీణ ఉపాధికి గణనీయంగా దోహదం చేస్తాయి. ప్రత్యే విశ్వవిద్యాలయాలను నిర్వహించడం ద్వారా కేంద్రీకృత పరిశోధన మరియు ఆవిష్కరణలు ప్రత్యేక విద్య మరియు శిక్షణ, సమర్థవంతమైన రైతు ఔట్రీచ్ కార్యక్రమాలు మెరుగైన నిదులు మరియు పరిశ్రమలు సహకారం మరియు వ్యవసాయ ఆధారిత వృద్ధికి ప్రభుత్వ దృష్టికి మద్దతు లభిస్తుందని ఛాంబర్స్ అభిప్రాయపడింది. ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక వృద్ధికి కీలకమైన ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, ఉద్యానవన కేంద్రీకృత సంస్థల నుంచి అంకితమైన పరిశోదన మరియు మద్దతు నుండి ఎంతో ప్రయోజనం పొందింది. గత 7-8 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ భారతదేశం యొక్క ఉద్యానవన కేంద్రంగా ఉద్భవించింది. పండ్ల ఉత్పత్తిలో నంబర్ 1 మరియు కూరగాయలు ఎగుమతుల్లో నంబర్ 2 స్థానంలో ఉంది. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2024-29 ప్రారంభించడంతో రాష్ట్రం ఉద్యాన అధారిత పరిశ్రమలు విలువ జోడింపు మరియు ఎగుమతి ప్రోత్సాహానికి తన నిబద్ధతను బలోపేతం చేసింది. రెండు విశ్వవిద్యాలయాల స్వతంత్ర హోదాను నిలుపుకోవడం ఈ దృక్పథానికి అనుగుణంగా ఉంటుందన్నారు.

## కుంభమేళాలో పుణ్యస్నానం - ఆధ్యాత్మిక అనుభవం

### - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుతం యుపిలో కొనసాగుతున్న మహా కుంభమేళాలో పుణ్యస్నానం ద్వారా కలిగే అనుభవం అనిర్వచనీయమైనదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం నాడు ఆయన ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళా సందర్భంగా పవిత్ర గంగానదిలో పుణ్యస్నానమాచరించారు. ఈ పవిత్ర స్నానం తనకు అత్యున్నత ఆధ్యాత్మిక అనుభవంతో పులకింప చేసిందని ఆయన “ఎక్స్” వేదికగా వ్యాఖ్యానించారు. ఈ స్నానం సందర్భంగా హైందవ సంస్కృతీ ప్రవాహం యొక్క విశిష్టతను అనుభవపూర్వకంగా తెలుసుకునే అవకాశం తనకు లభించిందన్నారు. ధనిక, పేద కుల, వ్యత్యాసాలకు అతీతంగా ఆధ్యాత్మిక వికాసానికి హిందూ ధర్మం చూపే విశ్వసనీయ మార్గానికి ఈ మహా కుంభమేళా సజీవ సాక్ష్యమని ఆయన అభివర్ణించారు. కోట్లాది మంది భక్తులు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రయాగ్ రాజ్ వద్ద పవిత్ర స్నానం చేయటానికి యుపి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అభినందనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

## సీమ మీదుగా గుజరాత్ వెళ్లే రైలు సర్వీసుల వేళల్లో మార్పులు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా చెన్నై సెంట్రల్ నుంచి ఏక్తానగర్,అహ్మదాబాద్‌లకు వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల వేళలను సవరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చెన్నై సెంట్రల్ నుంచి ఏక్తానగర్ వెళ్లే నెంబర్ 20919ఏక్తా ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 18నుంచి ప్రతి శుక్రవారాల్లో మధ్యాహ్నం 3.50గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి రేణిగుంట 6-30/35, కడప రాత్రి 8-08/10, గుంతకల్లు 11-15/20,రాయచూర్ 1-18/20, వాడి 3-20/25, కలబురిగి(గుల్బర్గా) 3-57/04-00,షోలాపూర్ ఉదయం 6-35/40,పూణే 11-00/05,కళ్యాణ్ మధ్యాహ్నం 1-22/25,వైసాయి రోడ్డు 2-20/25,వాపి 3-43/45, వల్సద్ సాయంత్రం 4-05/07,సూరత్ 4-52-55,వడోదర(బరోడా) 6-25/45,ఏక్తా నగర్‌కు శనివారం రాత్రి 8-40గంటలకు చేరుకుంటుంది. అలాగే చెన్నై సెంట్రల్ నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 20953వీక్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 20నుంచి ప్రతి ఆదివారాల్లో రాత్రి 10-40గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి అర్కోణం 11-38/40,రేణిగుంట 1-10/20,కోడూరు 1-54/55,కడప తెల్లవారుజామున 3-08/10, ఎర్రగుంట్ల 3-38/40, గుత్తి 5-19/20, గుంతకల్లు 5-50/06-00,ఆదోని ఉదయం 6-44/45,మంత్రాలయం 7-13/15, రాయచూరు 7-43/45,యాద్గిర్ 8-43/45, వాడి 10-10/15,కలబురిగి (గుల్బర్గా) 10-52/55, షోలాపూర్ మద్యాహ్నం 12-20/25,పూణే సాయంత్రం 4-35/40,కళ్యాణ్ 7-27/30, వసాయి రాత్రి 8-25/30,బయిసర్ 9-08/10,వాపి 9-51/53,సూరత్ 11-19/22, వడోదర(బరోడా) అర్థరాత్రి 12-58/1-03,ఆనంద్ 1-50/52,నదియాడ్ 2-07/09,అహ్మదాబాద్‌కు మంగళవారం తెల్లవారుజామున 3.20గంటలకు చేరుకుంటుంది.

## నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్‌గా బడే ప్రభాకర్



**విజయవాడ, ఫిబ్రవరి 22.ప్రభాతవార్తప్రతినిధి:** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఇండియా) న్యూఢిల్లీ సంఘ 202426 ద్వైవార్షిక ఎన్నికల్లో జాతీయ కార్యవర్గం ఎన్నిక 45మంది పాలకవర్గ సభ్యులతో ఇటీవల ఏకగ్రీవంగా జరిగింది. మధ్యప్రదేశ్ కు చెందిన సురేష్ శర్మ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన కార్యవర్గంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి బడే ప్రభాకర్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) సంఘ నేత ప్రభాకర్ జాతీయ సంఘ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ప్రజాప్రతినిధులు, సంఘనేతలు, అధికారులు హర్షం వ్యక్తంచేశారు.

ఇటీవల కాలంలో రాష్ట్రంలో మరికొన్ని హత్యలు ఈ తరహాలోనే జరగడం గమనార్హం. ఇది లావుండగా హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలంటే సాక్షులు కోర్టులో సాక్ష్యం చెపా ్పల్సి వుంటుంది. నిందితులకు శిక్షలు పడాలంటే ఇది ఎంతో ముఖ్యం. అనేకదేశాల్లో సాక్షులను కాపాడుకునే వ్యవస్థవుంది. ఈవ్యవస్థను విట్‌నెస్ ప్రొటెక్షన్ సిస్టం అని పిలుస్తుంటారు. ఈ వ్యవస్థ పటిష్టంగా వుండేందుకు ఆయా దేశాల్లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంటారు. అవసరమైతే సాక్షులకు పోలీసు విభాగాలు తాముండే సురక్షిత ప్రాంతాలలోనే వుండే వీలు కల్పించడంతోపాటు ఇదే ప్రాంతంలో ఉద్యోగాలు కూడా ఇస్తారు. ఈ తరహా వ్యవస్థను ఇండియాలోనూ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ దశాబ్దాలుగా అనుకుంటున్నా ఆచరణలో అమలు కావడం లేదు. ఈ కారణంగా హత్యలు, హత్యాయత్నాల వంటి కేసుల్లో నిందితులు సాక్షులను ప్రలోభపెట్టడం, లేదా తమకు అనుకూలంగా మలచుకుని కోర్టులకు రాకుండా చేయడం, ఒకవేళ వచ్చినా సాక్ష్యం చెప్పకుండా చేసి కేసుల నుంచి సులభంగా తప్పించుకుంటున్నారని న్యాయ నిపుణులతోపాటు సీనియర్ న్యాయవాదులు అంటున్నారు. ఈ విషయంలో పోలీసు విభాగం ఇకనైనా దృష్టి సారించాల్సిన అవ సరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హత్యలు, హత్యాయత్నా లకు పాల్పడిన వారికి కర్ణాటకతో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వున్నట్లుగా ఏడాది న్నర నుంచి రెండేళ్ల పాటు బెయిలు రాకుండా చూసేలా చట్టాలను మార్చాలని, ఈ వ్యవధిలోనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తిచేసి నింది తులకు జీవితఖైదు శిక్షలు పడేలా చేయడం ద్వారా హత్యలు, హత్యాయత్నాల వంటి తీవ్రమైన నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టవచ్చని న్యాయ నిపుణులు అంటున్నారు. •

# వరుస హత్యల కలకలం

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

రాష్ట్రంలో వరుస బహిరంగ హత్యలు, కిరాతక హత్యలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. చట్టం అంటే భయం లేదు. పోలీసులంటే లెక్కలేదు. చిన్నపాటి తగాదాలు, భూ వివాదాలతో ప్రత్యర్థులను దారుణంగా అంతమొందించే విషసంస్కృతి వేళ్లానుకోవడం అన్నివర్గాలను షాక్‌కు గురిచేస్తోంది. ఇదే సమయంలో తమ వారిని చిన్నపాటి కారణాలతో దారుణంగా చంపుతున్న వ్యక్తుల దారుణ ఘటనలు సైతం రాష్ట్రవ్యాప్తంగా పెరిగిపోతున్నాయి. హత్యల తరువాత తాఫీగా పోలీసులకు లొంగిపోతున్న నిందితుల్లో కొందరు ఆ తరువాత కోర్టుల నుంచి బెయిలు పొందుతూ ఆనక దర్జాగా మళ్లీ నేరప్రవృత్తిలో కొనసాగుతున్నారు. వరుసహత్యల్లో కొన్ని సుఫారి హత్యలు కూడా వుండడం గమనార్హం. హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీ వ్రమైన కేసుల్లో నిందితులకు సులభంగా బెయిలు లభిస్తుండడం ఒక ఎత్తయితే చాలా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు వేయించడంలో పోలీసులు విఫలమవుతుండడం కూడా ఈ తరహా నేరాల పెరుగుదలకు దోహదం చేస్తుందని నిపుణులు అంటున్నారు. కొన్ని సందర్భాలలో హత్యల తరువాత నిందితులు రొమ్ము విరుస్తూ చేతులు పైకెత్తి మేమే గెలిచాం..హాహా...ఓహో... అంటూ మీడియా, పోలీసుల సమక్షంలో నినాదాలు చేయడం పైశాచిక ప్రవృత్తికి నిదర్శనంగా చెప్పాలి. రాష్ట్రంలో గత ఏడాది 856 హత్యలు జరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతుండగా ఇందులో హత్యలతో కూడిన బందిపోటు దోపిడీల సంఖ్య 83వున్నాయి. 2023లో 789 హత్యలు జరగగా బందిపోటు దోపిడీల సంఖ్య 59వున్నాయి.మొత్తం హత్యలలో 200వరకు జంట నగరాలు శివారు ప్రాంతాలలోనే జరుగుతున్నాయి.కాగా రాష్ట్రంలో జరుగుతున్న హత్యల్లో కీలకమైన కేసులు కొన్నింటిని మినహాయించి మెజారిటీ కేసుల్లో దోషులకు శిక్షలు పడడం లేదనే వాదన వుంది. నిపుణులు చెబుతున్న దానిప్రకారం 80 శాతం వరకు కేసులు కోర్టుల్లో నిలవడం లేదంటే పోలీసుల దర్యాప్తు ఎంత అపసవ్యంగా వుందో ఊహించుకోవచ్చు. ఒకప్పుడు ఒకచోట హత్య జరిగిందంటే పోలీసులు తీవ్రంగా వ్యవహరించే వారు. కానీ నేడు హత్యలు సాధారణ నేరాలను మించిపోయాయంటే అతిశయోక్తి కాదు. ఒక మనిషిని కొందరు కలిసి చంపడం నీచంగా చెప్పాలి. ఈతరహా నేరాలకు పాల్పడే వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నా నిందితులను పొరుగు రాష్ట్రాలలో ముఖ్యంగా కర్ణాటకసహా పలు రాష్ట్రాల్లో వున్నట్లుగా కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర పాటు జైల్లో నిర్బంధించలేకపోవడం ఇక్కడి పోలీసు వైఫల్యంగా నిపుణులు చెబుతున్నారు. ఒక రకంగా ఇదిచట్టాలలో వున్న లోపాలుగా వారంటున్నారు.



దీని కారణంగా హత్యలకు పాల్పడుతున్న నిందితులు రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే బెయిలుపై విడుదలవుతున్నారు. కొన్నిసార్లు నెలన్నరలోపే విడుదలవుతున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఇక హత్యలవంటి తీవ్రమైన కేసుల్లో నిందితులపై మోపుతున్న అభియోగాలు కోర్టుల్లో చాలా సందర్భాలలో నిలబడడంలేదు. ఈ కారణంగా నిందితులు నిర్దోషులుగా విడుదలవుతుండడం పోలీసు శాఖకు పెద్ద వెలితిగా మారింది. సరిగ్గా ఈ అంశాలే హత్యలకు బరితెగిస్తున్న వ్యక్తులకు ఊతంగా మారుతుందనే విమర్శలు వున్నాయి. ఇది ముమ్మాటికి నిజమని నిపుణులుంటున్నారు. హత్యలకు పాల్పడ్డ వారిపై కొంతకాలం పోలీసులు నిఘా వుంచి ఆ తరువాత తమ పనుల్లో బిజీగా వుండడంవల్ల వీరి గురించి మరచిపోతున్నారు. హత్యకేసులతోపాటు హత్యకు ప్రయత్నించిన కేసుల్లో నిందితులుగా వున్న వారిపై పోలీసులు వెంటనే రౌడీషీట్ తెరుస్తూ వారంతా కొన్ని రోజుల పాటు ప్రతి రోజు, మూడు నెలల తరువాత వారానికి ఒకసారి, చివరగా ఇంకొంత కాలం తరువాత నెలకోసారి పోలీసు స్టేషన్లకు వచ్చి తమ వివరాలు ఇవ్వాల్సి వుంది. అయితే చాలాచోట్ల ఈ ప్రక్రియ సవ్యంగా అమలవడం లేదనే ఆరోపణలున్నాయి. నిందితుల తరపున కొందరు బడా నేతలు పోలీసులకు నజరానాలు ఇస్తూ హత్య కేసుల్లో నిందితులు స్టేషన్లకు రాకుండా చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇలా హత్యలు, హత్యాయత్నం కేసుల్లో నిందితులుగా వున్న వారు బడానేతలతో కలిసి పోలీసులకు ఆమ్యామ్యాలు ఇస్తూ దర్జాగా తిరుగుతూ మళ్లీమళ్లీ నేరాలు చేస్తున్నారనే అభియోగాలు కూడా వున్నాయి. ఇక చాలాకేసులు కోర్టులో వీగిపోవడానికి పోలీసుల విచారణ సరిగ్గా సాగడం లేదనే ఆరోపణలువున్నా అసలు విషయం మాత్రం కోర్టుల్లో దాఖలు చేస్తున్న ఛార్జిషీట్లు సవ్యంగా వుండడం లేదని న్యాయ నిపుణులు అంటున్నారు. హత్యలు, హత్యాయత్నం కేసుల్లో నిందితులుగా వున్నవారిపై పోలీసులు కోర్టులకు సమర్పించే ఛార్జిషీట్లు చాలావరకు సరిగ్గా వుండడంవల్ల నిందితులు అతి సులభంగా తప్పించుకుంటున్నారని హైకోర్టు సీనియర్ న్యాయవాదులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇటీవల వెలుగు చూసిన సంచలన హత్యల విషయానికి వస్తే భూపాలపల్లిలో మేడిగట్ట ప్రాజెక్టు సవ్యంగాలేదని మొదటగా పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తిని ప్రత్యర్థులు నడిరోడ్డుపై కిరాతకంగా కత్తులతో పొడిచి హత్యచేశారు. భూ వివాదం కారణంగా ఈ హత్య జరిగినట్లు చెబుతున్నా దీని వెనుక రాజకీయ కారణాలున్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ హత్యకు సంబంధించిన కేసువిచారణను సిఐడికి అప్పగించారు. అంతకు ముందు మేడ్చల్‌లో ఉమేష్ అనే వ్యక్తిని అతని సోదరులే నడి రోడ్డుపై వెంటాడి కత్తులతో పొడిచి, గొడ్డలితో నరికి చంపారు. కుటుంబ కలహాల వల్ల ఈ హత్య జరిగినట్లు తేలింది. హత్య తరువాత నిందితులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివారం పట్టపగలు కుషాయిగూడలో ఒక యువకుడు ఆస్తి వివాదం కారణంతో తండ్రిని నడిరోడ్డుపై కత్తితో పొడిచి చంపాడు. ఈ మూడు హత్యలకు ముందు శివార్లలోని మీర్‌పేట్‌లో గురుమూర్తి అనే మాజీ సైనికుడు తన భార్యను కిరాతకంగా హత్యచేసి శవాన్ని ఇంట్లోనే ముక్కలు చేసి, వాటిని వేడినీళ్లలో వుంచి, గ్యాస్ స్టౌవ్‌పై మాడిపోయాలచేసి, ఆనక మాంసం ముద్దలు పౌడర్‌గా మారాక సమీపంలోని చెరువులో పడవేసిన వైనం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. అంతకు ముందు మీర్‌పేట్‌లోనే రెండు కిరాతక హత్యలు జరిగాయి. మూడేళ్లక్రితం నిజామాబాద్‌లో న్యాయ వాద వృత్తిలో వున్న దంపతులను ప్రత్యర్థులు దారికాచిహత్య చేయడం సంచలనం రేపింది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో మరికొన్ని హత్యలు ఈ తరహాలోనే జరగడం గమనార్హం. ఇది లావుండగా హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలంటే సాక్షులు కోర్టులో సాక్ష్యం చెపా ్పల్సి వుంటుంది. నిందితులకు శిక్షలు పడాలంటే ఇది ఎంతో ముఖ్యం. అనేక దేశాల్లో సాక్షులను కాపాడుకునే వ్యవస్థ వుంది. ఈవ్యవస్థను విట్‌నెస్ ప్రొటెక్షన్ సిస్టం అని పిలుస్తుంటారు. ఈ వ్యవస్థ పటిష్టంగా వుండేందుకు ఆయా దేశాల్లో ప్రత్యే కంగా నిధులు కేటాయిస్తుంటారు. అవసరమైతే సాక్షులకు పోలీసు విభాగాలు తాముండే సురక్షిత ప్రాంతాలలోనే వుండే వీలు కల్పించడంతో పాటు ఇదే ప్రాంతంలో ఉద్యోగాలు కూడా ఇస్తారు. ఈ తరహా వ్యవస్థను ఇండియాలోనూ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ దశాబ్దాలుగా అనుకుంటున్నా ఆచరణలో అమలు కావడం లేదు. ఈ కారణంగా హత్యలు, హత్యాయత్నాల వంటి కేసుల్లో నిందితులు సాక్షులను ప్రలోభపెట్టడం, లేదా తమకు అనుకూలంగా మలచుకుని కోర్టులకు రాకుండా చేయడం, ఒకవేళ వచ్చినా సాక్ష్యం చెప్పకుండా చేసి కేసుల నుంచి సులభంగా తప్పించుకుంటున్నారని న్యాయ నిపుణుల తో పాటు సీనియర్ న్యాయవాదులు అంటున్నారు. ఈ విషయంలో పోలీసు విభాగం ఇక నైనా దృష్టి సారించాల్సిన అవసరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడిన వారికి కర్ణాటకతోపాటు పలు ఉత్తరాదిరాష్ట్రాల్లో వున్నట్లుగా ఏడాదిన్నర నుంచి రెండేళ్ల పాటు బెయిలు రాకుండా చూసేలా చట్టాలను మార్చాలని, ఈ వ్యవధిలోనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తిచేసి నింది తులకు జీవితఖైదు శిక్షలు పడేలా చేయడం ద్వారా హత్యలు, హత్యాయత్నాల వంటి తీవ్రమైన నేరాలకు ఫుల్‌స్టాప్ పెట్టవచ్చని న్యాయనిపుణులు అంటున్నారు. •

---

కర్ణాటక

# గెలిచినట్లేనా?

**ఎ.వి.వి ప్రసాద్**

నేరం చేయకపోవడం వేరు,నేరం చేశాడనే అభియోగానికి సాక్ష్యాధారాలు లేకపోవడం వేరు. కానీ కోర్టునుంచి ఈ రెండింటికి 'క్లీన్‌చిట్' అనేపదాన్నే ఉపయోగిస్తారు.'ముడా' కుంభకోణంలో చిక్కుకొన్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య,ఆయన భార్య పార్వతి,కొందరు సమీపబంధువులకు అలాంటి 'క్లీన్‌చిట్' లభించడంతో ఆ కుంభకోణం నుంచి ముఖ్యమంత్రి బయటపడినట్లే అనే ప్రచారమే జరుగుతోంది.ఆరోపణలన్నీ తప్పనీ, కుంభకోణంతో సిద్దరామయ్యకుగానీ, ఆయన భార్యకు గానీ ఎలాంటి సంబంధంలేదనీ ఆయన అనుచరులు, కాంగ్రెస్ నేతలు పుంఖానుపుంఖాలుగా ప్రకటనలు చేస్తున్నారు. గత బుధవారం (19, ఫిబ్రవరి) లోకాయుక్త పోలీసులు ఇచ్చిన నివేదిక తర్వాత సిద్దరామయ్య అనుచరులు సంబరాలు కూడా ప్రారంభించారు. అయితే సిద్దరామయ్య గండంనుంచి గట్టెక్కినట్లేనా? అన్నది పెద్ద ధర్మ సందేహం. సామాజిక కార్యకర్త 'స్నేహమయి' కృష్ణ గతసంవత్సరం 'ముడా' కుంభకోణం గురించి చాలా అంశాలు బహిర్గతం చేస్తూ సిద్దరామయ్య, ఆయన భార్య ఏ మేరకు అక్రమంగా ప్లాట్లు తమవశం చేసుకొన్నారో వివరించారు. అప్పటి నుంచి కర్ణాటకలో మొదలైన రాజకీయ తుఫాన్ చివరికి ముఖ్యమంత్రి పదవికే ఎసరు పెట్టేలా మారింది.అదే అదనుగాఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ పావులు కదపడం ఆరంభించారనీ, సిద్దూ రాజీనామా తప్పదనీ వార్తలు వ్యాపించాయి. ఈ వేడి మరింత అధికమవుతున్న దశలో లోకాయుక్త నివేదిక విడుదల కావడం ముఖ్యమంత్రి,ఆయన కుటుంబ సభ్యులకుఊరట కలిగించినా,రాజకీయవర్గాలలో మాత్రంఅలజడిని రేపుతూనే ఉంది. దానికి ప్రధాన కారణం లోకాయుక్త నివేదికలో సిద్దూకి వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలకు ఎలాంటి సాక్ష్యాధారాలు లభించలేదని చెప్పడమే. 'మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' నుంచి కోట్లాది రూపాయల విలువైన భూములను తనభార్య పార్వతికిలభించేలాముఖ్యమంత్రి కుట్రచేశారంటూ సమాచారహక్కు చట్టం కింద సామాజిక కార్యకర్తలు టిజె అబ్రహాం,ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈకేసుపై సమగ్రదర్యాప్తు జరిపించాలని కూడా వారు కోరారు. గవర్నర్ వెంటనే అనుమతి ఇవ్వటంతో దానిపై విచారణ మొదలయింది. ఆ తర్వాత కేసు అనేక మలుపులు తిరిగిందికూడా. ఈ కేసులో సిద్దరామయ్య, ఆయన భార్యతోపాటు బామమరిది మల్లికార్జున స్వామితోపాటు భూ యజమాని దేవరాజు కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గవర్నర్ తవర్ చంద్ గెహ్లోట్ తక్షణమే విచారణకు అనుమతించడం కూడా గతంలో సంచలనం కలిగించింది.



సిద్దరామయ్య

ముఖ్యమంత్రి వంటి కీలక నేతపై వచ్చిన ఆరోపణలపై విచారణకు అనుమతివ్వాలంటే కొంత 'ప్రాసెస్' జరగవలసిఉంటుంది. ఈలోగా సిఎం టెర్మ్ పూర్తయ్యే అవకాశం కూడా ఉంటుంది. కానీ ప్రభుత్వం కాంగ్రెస్‌ది కావడం వల్లనే గవర్నర్ అనుమతి వెంటనే లభించి ఉండవచ్చని కూడా రాజకీయవర్గాలలో భావించారు. ముఖ్యమంత్రి సతీమణి పార్వతికి మైసూరులోని కేసరే గ్రామంలో మూడెకరాల భూమి ఉంది. దానిని ఆమెకు సోదరుడు మల్లికార్జున్ 'బహుమతి'గా ఇచ్చారు. ఆ స్థలాన్నిఅభివృద్ధి చేయడానికి 'ముడా'తీసుకొంది. ఆ భూమిని స్వాధీనంచేసుకొన్నందుకు పరిహారంగా దక్షిణ మైసూరులోని విజయనగర్‌లో 38,238 చదరపు అడుగుల ప్లాట్లను ప్రభుత్వం కేటాయించింది. ఇదంతా2021లో జరిగింది. విజయనగర్‌లో కేటాయించిన ప్లాట్లు చాలా 'పోష్'కావడంతో ఆ కేటాయింపు వల్ల ప్రభుత్వానికి 45 కోట్ల వరకు నష్టం వచ్చినట్లుగా సమాచారం. సిద్దరామయ్య కుమారుడు ఎస్.యతీంద్ర, పలువురు 'ముడా' అధికారులకు కూడా ఈకుంభకోణంతోసంబంధం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో వారందరిని ఈ కేసులో చేర్చడంతో అతిపెద్ద కుంభకోణంగా మారింది.గతంలో అప్పటి ముఖ్యమంత్రియెడ్యూరప్పపై కూడా ఇటువంటి ఆరోపణలే రావడంతో ఆ కేసు విచారణ కూడా అప్పటి గవర్నర్ అనుమతి మంజూరు చేశారు. 2011 అక్టోబర్‌లోయెడ్యూరప్పను అరెస్టు చేశారు కూడా. దానితో ఆయన సిఎం పదవికి రాజీనామా చేసి23రోజులు జైలు శిక్ష కూడా అనుభవించారు. సిద్దరామయ్య కేసులో ఇడికూడా చర్యలు చేపట్టింది. భూకుంభకోణం ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు కూడా నమోదుచేసింది. దానితో రకరకాల కేసులు మెడకు చుట్టుకోవడంచూసి తనకు 'ముడా' కేటాయించిన 14 ప్లాట్లను తిరిగి ఇచ్చివేస్తున్నట్లుగా పార్వతి ప్రకటించారు. ఆమేరకు 'ముడా' కమిషనర్‌కు ఓ లేఖపంపించారు.గవర్నర్ అనుమతిని కర్ణాటక హైకోర్టు సమర్థించడమేగాక లోకాయుక్త విచారణకు కూడా ఆదేశించింది. అయితే లోకాయుక్త విచారణ అనగానే కేసులో నిజానిజాలు బయటకు వస్తాయా? అనే సందేహం కూడా అందరిలో కలిగింది.లోకాయుక్త నుంచివచ్చే తీర్పులపై గతంలో చాలామంది అనుమానాలు వ్యక్తం చేసిన ఉదాహరణలు అనేకం.అధికార నేతల నుంచి ప్రయోజనాలు ఉంటాయనీ, అందువల్లనే లోకాయుక్త నుంచి నిష్పాక్షికమైన విచారణ జరగదనీ గతం లో ఆరోపణలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు సిద్దరామయ్య విషయంలో లోకాయుక్త ఇచ్చిన 'క్లీన్‌చిట్' నివేదిక విషయంలో కూడా అవే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంపి, ఎమ్మెల్యేల స్పెషల్ కోర్టుకు లోకాయుక్త నివేదిక సమర్పించడంతో ఒక అంశం పూర్తయింది కానీ తుది తీర్పు ఇంకా వెలువడవలసి ఉంది. ఈ కేసులోని ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేవని మాత్రమే లోకాయుక్త చెప్పింది కానీ సిద్దరామయ్య 'నిర్దోషి'గా ప్రకటించలేదు గనుక దీనిపై తాము తిరిగి అప్పీలు చేస్తున్నామని కృష్ణ అంటున్నారు. అంటే కేసుకు ఇంకా తెరపడలేదనే అనుకోవాలి.కోర్టు ఎటువంటి తీర్పు చెబుతుందనే అంశంపై సిద్దరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఈలోగా అన్ని సంబరాలెందుకో ఆయన అభిమానులు ఆలోచించుకోవాలి. ఈ నెలాఖరులో బహుశా కోర్టు తీర్పు వెలువడే అవకాశాలున్నాయంటున్నారు. •

---

ద.కొరియా

# కటకటాల్లో కొరియానేత!

**గన్ని మోహన్**

పారిశ్రామికంగా సుసంపన్న దేశంగా భాసిల్లుతున్న దక్షిణ కొరియా రాజకీయ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. దేశఅధ్యక్షుడు పదవీ చ్యుతిపొంది అరెస్టు అయి జైలుకు పోగా విచారణకు హాజరయ్యేందుకు సియోల్ వీధుల్లో జైలుగార్డుల భారీ భద్రతమధ్య కోర్టులకు వెళుతున్నాడు. ఈ వారాంతంలోనే ఆయన రెండు కేసుల్లో కోర్టుకు హాజరయ్యాడు. దక్షిణకొరియా ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రకటించారని ఒకటి, తనను అధ్యక్ష పదవినుంచి దించివేసేందుకు కుట్రలు జరిగాయని విచారణల్లో సహకరించకపోగా తిరుగుబాటు చేసారని మరో అభియోగం ఆయనపై ఉన్నాయి. దక్షిణకొరియా చరిత్రలో పదవిలో ఉన్న అధ్యక్షుడు అరెస్టు కావడం ఇదే మొదటిసారి. రెండింటిలో ఒకటి శిక్షార్హమైన నేరంకాగా మరోటి పదవీచ్యుతి. ఈ రెండూ కూడా గత ఏడాది డిసెంబరులో స్వల్ప కాలంపాటు ఆయన విధించిన మార్షల్ లా వల్లనే అన్నది తెలిసిందే. సియోల్ సెంట్రల్ జిల్లాకోర్టుకు భారీ భద్రత నడుమ ఆయన విచారణకు హాజరయ్యారు. కోర్టులో ముందు సాక్షుల వాంగ్మూలాలు, అనంతరం యూన్‌పై క్రిమినల్ విచారణ వంటి వాటిని నిర్ధారిస్తారు. మరోకేసులో ప్రాథమిక విచారణను మార్చికి వాయిదావేసారు. తమ క్లయింట్ యూన్‌ను ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసారని, వెంటనే ఆయన అరెస్టును రద్దుచేసి ఆయన్ను కస్టడీ నుంచి విడుదల చేయాలని వాదించారు. నేషనల్ అసెంబ్లీ ఇప్పటికే ఆయన్ను గద్దెదించింది. ప్రధాని హాన్‌డక్‌సూ ఒక సాక్షిగా కోర్టుహాలులోకి రావడంతో యూన్ అక్కడినుంచి పక్కకు వెళ్లిపోవడం వంటి సంఘటనలుచూస్తే ఆయన సొంతపార్టీలోనే ఆయనకు అసమ్మతి సెగలు పెరిగిపోయాయయని తెలుస్తోంది. అధ్యక్షుడు, ప్రధాని ఒకేసారి కోర్టుహాలులో కనిపిస్తే దేశ ప్రజలకు తప్పుడు సంకేతాలు వెలువడతాయని అందువల్లనే వేరువేరుగా విచారణ చేయాలన్న ప్రతిపాదనతో ప్రధానిని కోర్టుహాలులో ఉంచి యూన్‌ను తాత్కాలికంగా బయటకు పంపించారు. మార్షల్‌లాను ప్రకటించేముందు కేబినెట్ సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయాలనుచర్చించాల్సి ఉండగా యూన్ ఆవిషయంలో పూర్తిగా విఫలం అయ్యారని ప్రధాని హ్యాన్‌డక్ వాదించారు. మార్షల్‌లా పరంగాయూన్ రాజ్యాంగ నిబంధనలు సైతంఉల్లంఘించారని ఆయన ఆరోపించారు. కేబినెట్‌లో ఏఒక్క సభ్యుడు కూడా యూన్ మార్షల్‌లా ప్రకటనకు మద్దతివ్వలేదని అటువంటి పరిస్థితుల్లో మార్షల్‌లా ఎలా విధిస్తారని ఆయన కోర్టుకు నివేదించారు. ఉత్తరకొరియాకు సన్నిహితంగా మెలుగుతున్నారని, దేశద్రోహ చర్యలకు పాల్పడుతుండటంవల్లనే దేశాన్ని రక్షించడంకోసం



యూన్‌సుక్ ఇయోల్

తాను మార్షల్‌లా విధించాల్సి వచ్చిందని యూన్ సుక్ ఇయోల్ చెప్పిన సంగతి తెలిసిందే. తీవ్రస్థాయిలో వ్యతిరేకత రావడంతో వెనువెంటనే ఆయన మార్షల్‌లా విరమించుకున్నారు. అయితే పాలనలో యూన్ విఫలం అయ్యారంటూ ఆయన తక్షణమే గద్దెదిగిపోవాలని చట్టసభలో సభ్యులంతా ఏకమై తీర్మానం ప్రతిపాదించారు. యూన్‌కు వ్యతిరేకంగా ప్రధాని, నిఘా ఏజెన్సీ డిప్యూటీ డైరెక్టర్లు కూడా తమ వాదనలు వినిపించారు. కీలకమైన రాజకీయ నాయకులందరినీ అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారని వారిలో స్పీకర్ వూవాన్‌షిక్‌తో పాటు ప్రతిపక్షనేత లీ.జాయ్ మ్యుంగ్ వంటి వారున్నట్లు ధర్మాసనం ముందు వివరించారు. గతనెల 26వ తేదీనే తిరుగుబాటు అభియోగాలపైయూన్‌ను అరెస్టు చేయాలని నిర్ణయించారు. ఈ అభియోగాలు రుజువైతే జీవితాంతం జైలు లేదా మరణ శిక్షకూడా విధించే అవకాశాలున్నాయి. దక్షిణ కొరియాలో అధ్యక్షులకు ఇలాంటి శిక్షలనుంచి కొంతమేర ఉపశమనం లభిస్తుంది. అయితే దేశద్రోహం,తిరుగుబాటు వంటి నేరాలపై మాత్రం ఎలాంటిమినహాయింపులు రావు. దేశంలో మార్షల్‌లా విధించడం అక్రమమని జాతీయ అసెంబ్లీని రద్దుచేసి రాజకీయ నాయకులు, ఎన్నికల అధికారులు అందరినీ అరెస్టులు చేయాలని భావించడం నియంతృత్వానికి దారితీస్తుందని ప్రభుత్వంలోని ఇతర పెద్దలందరూ కూడా ధర్మాసనం ముందు తమతమ వాంగ్మూలాలను ఇచ్చారు. వీటన్నింటినుంచి దేశాన్ని రక్షించేందుకే యూన్‌ను అధ్యక్ష అధికారాలను రద్దుచేసి ఆయన్ను పదవవీచ్యుతి చేయాల్సివచ్చిందని జాతీయ అసెంబ్లీ ప్రతినిధులు కూడా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాసనం ముందే యూన్ తన భవిష్యత్తును పరీక్షించుకోవాల్సి వస్తోంది. మార్షల్‌లాను కేవలం ఆరుగంటల్లోనే యూన్ ఎత్తివేసారు. దేశంలో రాజకీయ దుమారం పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో తన నిర్ణయం నుంచి యూన్ వెనక్కితగ్గారు. యూన్‌కు మద్దతిస్తున్న కన్సర్వేటివ్‌లు, యూన్‌తరపు న్యాయవాదులు జిల్లాకోర్టు పరిధిని అతిక్రమించిందంటూ వాదించారు. అయినా కూడా యూన్‌ను అరెస్టు చేయాల్సిందేనన్న రూలింగ్‌తో ఇప్పుడు ఇటు జైళ్లలోను అటు కోర్టుల చుట్టూ యూన్‌సుక్ ఇయోల్ న్యాయం కోసం వెంపర్లాడాల్సి వచ్చింది.ఆయన అనాలోచిత నిర్ణయాలే ఆయనకు ఈ పరిస్థితిని తెచ్చిపెట్టాయని కన్సర్వేటివ్‌లు కూడా భావిస్తున్నారు.తిరుగుబాటు ఆరోపణలపైనే యూన్‌తోపాటు ఆనాడు రక్షణమంత్రిపోలీస్ చీఫ్, అనేక మంది మిలిటరీ కమాండర్లను కూడా అరెస్టుచేసారు. ఇప్పుడు శిక్షార్హమైన కేసులనుంచి బయటపడటం కంటే దక్షిణకొరియా అధ్యక్షుడికి రాజ్యాంగ ధర్మాసనం ముందు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన అనివార్య పరిస్థితులు అలుముకున్నాయి. తన భవిష్యత్తుకాలమే నిర్ణయిస్తుందన్న ధైర్యంతో ఉన్న యూన్‌కు రాను రాను మద్దతు కూడా తగ్గుతుండటంతో కీలకమైన ఈ రెండు కేసులనుంచి బయటపడటం సాధ్యంకానిపనేఅని ఆయన సన్నిహితులు కూడా చేస్తున్న వాదనల్లో వాస్తవం లేకపోలేదు.మొత్తంగా చూస్తేయూన్‌సుక్ ఇయోల్ తొందరపాటు నిర్ణయాలే ఆయన భవిష్యత్తుకు గండికొట్టాయని చెప్పాల్సి ఉంది.ఇప్పుడు భారం అంతా కోర్టులపైనే వేసి న్యాయం కోసం యూన్ కాలక్షేపం చేయకపత్పదు. •

---

# డీ లిమిటేషన్ దక్షిణాదికి శాపమా?



సుంకవల్లి సత్తిరాజు

మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గాల డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్ల బిల్లు అమలు, జమిలీ ఎన్నికలు కీలకాంశాలుగా మారబోతున్నాయి. లోక్‌సభలో బిజెపికి తగినంత మెజారిటీ లేని దృష్ట్యా జమిలీ ఎన్నికలు జరుగుతాయా? లేదా? అనే సంశయం నెలకొంది. మహిళల రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే ఆమోదం పొందిన దృష్ట్యా, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగవచ్చు. జనగణన జరిగి, నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత మాత్రమే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఈ సంవత్సరం జనగణన జరగవచ్చనే సూచనలు కనిపిస్తున్నా యి. ఏకారణం చేతనైనా జనగణన చేపట్టకపోతే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు సంబంధించి నియోజకవర్గాల పునర్విభజన కూడా వాయిదా పడుతుందని చెప్పవచ్చు. ప్రస్తుతం వెలువడుతున్న కథనాల ప్రకారం ఈ ఏడాది జనగణన జరుగుతుందని, వచ్చేఏడాది డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం కావచ్చునే సమాచారముంది. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల ప్రక్రియకు విశేషమైన ప్రాధాన్యత ఉంది. 1950జనవరి 25వ తేదీన ఏర్పడిన స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమీషన్ ఎన్నికల వ్యవస్థలో అనేక మార్పులను ప్రవేశపెట్టింది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభలకు సీట్ల సంఖ్యను నిర్ణయించడానికి రాష్ట్రపతి ఉత్తర్వులతో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమీషన్‌ను ఏర్పాటు చేస్తుంది. 1971లో జరిగిన జనగణన ఆధారంగా డీలిమిటేషన్ కమీషన్ లోక్‌సభ స్థానాలను నిర్ణయించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించే హక్కు ఎవరికీ ఉండదు. డీలిమిటేషన్ కమిటీ నిర్ణయాలను లోక్‌సభ, శాసనసభలకు తెలియ చేస్తారు. ఈ నిర్ణయాలపై న్యాయస్థానాలకు వెళ్లే అధికారం ఉండదు. 1952, 1963, 1973, 2002వ సంవత్సరాల్లో నాలుగు పర్యాయాలు జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల సీట్ల సంఖ్యను పెంచడానికి డీలిమిటేషన్ కమిటీలు ఏర్పడ్డాయి. భారతరాజ్యాంగం 1950లో అమల్లోకి వచ్చింది. 1951-52 సంవత్సరాల మధ్య సుమారు నాలుగు నెలలపాటు మొదటి లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పటి దేశ జనాభా సుమారు 36కోట్లు. 499లోక్‌సభ సీట్లకుగాను 489 సీట్లకు అప్పట్లో ఎన్నికలు జరిగాయి. అప్పటి ఓటర్ల సంఖ్య సుమారు 17 కోట్లు. 1952 ఏప్రిల్ 17న మొదటి లోక్‌సభ ఏర్పడింది. ప్రస్తుత పార్లమెంటు దిగువ సభలోగల 543 మంది సభ్యులు 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత అప్పటి పరిస్థితులను బట్టి లోక్‌సభ,రాష్ట్ర శాసన సభల్లో ఆంగ్లో ఇండియన్‌లకు రిజర్వేషన్లు ఇవ్వబడ్డాయి. కేవలం పది సంవత్సరాలపాటు ఈ రిజర్వేషన్ల ఉనికి అమల్లోఉండాలి. అయితే రాజ్యాంగసవరణల ద్వారా2020 వరకు ఆంగ్లో ఇండియన్ల రిజర్వేషన్లు కొనసాగాయి. చట్టసవరణ ద్వారా 2020లో ఈ రిజర్వేషన్లను రద్దు చేసారు. దేశంలో ప్రతీ పది సంవత్సరాల కొకసారి జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. 2011 వ సంవత్సరంలో దేశంలో జనగణన జరిగింది. 2021లో జరగవలసిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదాపడింది. ఈ ఏడాది జనగణన జరిగే అవకాశాలున్నాయి. జనగణన ప్రక్రియ సుమారు సంవత్సరం పాటు కొనసాగుతుంది. 2026లో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో సీట్లసంఖ్య పెంచడానికి డీ లిమిటేషన్ కమీషన్ ఏర్పాటు చేయబడుతుందని తెలుస్తున్నది. అనధికార అంచనాల ప్రకారం ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్లసంఖ్య మరో 300వరకు పెరగవచ్చునే అంచనా ఉంది. డీ లిమిటేషన్ జరిగితే కొన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందనే అభ్యంతరాలతో అప్పట్లో ఇందిరా గాంధీ,వాజ్‌పేయ్ ప్రభుత్వాలు డీలిమిటేషన్ ప్రక్రియకు విరామం ప్రకటించాయి.




రాష్ట్రాల జనాభా నియంత్రణ కార్యక్రమాల ప్రభావం చట్టసభల సీట్ల సంఖ్యపై పడకూడదన్న ఉద్దేశ్యంతో జనాభా పెరిగినా, ఓటర్ల సంఖ్య పెరుగుతున్నా,నియోజకవర్గాల సంఖ్యను పెంచకుండానే ఎన్నికలు జరుపుతున్నారు. రాష్ట్రాల జనాభా నియంత్రణ కార్యక్రమాల ప్రభావం చట్టసభల సీట్ల సంఖ్యపై ప్రభావం చూపకూడదన్న ఉద్దేశ్యంతో జనాభా పెరిగినా, ఓటర్ల సంఖ్య పెరుగుతున్నా, నియోజకవర్గాలసంఖ్యను పెంచకుండానే ఎన్నికలు జరుపుతున్నారు. అయితే ఈసంవత్సరం జనగణన ప్రారంభమైతే, 2026లో డీలిమిటేషన్ కమీషన్ ఏర్పాటుచేసే అవకాశముంది. జనాభా ప్రాతిపదికన ప్రస్తుతమున్న 543లోక్‌సభ సీట్ల సంఖ్య753 నుండి 848 వరకు పెరగవచ్చునని ఒక ప్రచారం వ్యాప్తిలో ఉంది. 2023, 2024 అనధికారిక అంచనాల ప్రకారం వివిధ రాష్ట్రాల నుండి పెరిగే లోక్‌సభ సీట్ల సంఖ్య ఎలా ఉండబోతుందో స్థూలంగా ఒక నిర్ణారణకు రావచ్చు. జనగణన జరిగే వరకు లోక్‌సభలో ఏఏ రాష్ట్రాలకు ఎన్ని సీట్లు పెరుగుతాయే ఖచ్చితంగా ఒక నిర్ధారణకు రాలేము. కొన్ని అంచనాల ప్రకారందేశంలో అతి పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్లసంఖ్య 80నుండి 128కి, బీహార్‌లో 40నుండి 70వరకు, రాజస్థాన్‌లో 25నుండి 44 వరకు, మహారాష్ట్రలో 48నుండి 68వరకు, మధ్యప్రదేశ్‌లో 29నుండి 47వరకు లోక్‌సభ సీట్లసంఖ్య పెరగవచ్చుననే అంచనా ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కేవలం మూడుచొప్పున లోక్‌సభ సీట్లు పెరుగుతాయని, తమిళనాడులో రెండు సీట్లు పెరుగుతాయని, కర్ణాటకలో28నుండి 36కు పెరగవచ్చు.కేరళలో ప్రస్తుతమున్న లోక్‌సభ స్థానాల సంఖ్య 20నుంచి19కి పడిపోయే అవకాశముంది. 2026 నాటికి జనగణన పూర్తయి,ప్రస్తుతమున్న 543 లోక్‌సభ సీట్లను అలాగే ఉంచి, జనాభా ప్రాతిపదికన లోక్‌సభలో సీట్లను కేటాయిస్తే యు.పిలో 11 సీట్లు,బీహార్‌లో 10, మధ్యప్రదేశ్‌లో 4,రాజస్థాన్‌లో 6సీట్లుపెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాలైన ఉభయ తెలుగు రాష్ట్రాలు ప్రస్తుతమున్న సీట్లలో 8సీట్లు కోల్పోవచ్చు. కర్ణాటక, కేరళ రాష్ట్రాలు 2సీట్ల చొప్పు న కోల్పోవచ్చు. జనాభా సంఖ్య ఆధారంగా లోక్‌సభ సీట్లు 848కి పెంచితే యు.పిలో లోక్‌సభ సీట్లు ప్రస్తుతమున్న సీట్ల సంఖ్యకంటే 63 పెరుగుతాయి. బీహార్‌లో 39,మధ్య ప్రదేశ్‌లో 23, రాజస్థాన్‌లో 25,తమిళనాడులో 10,తెలుగు రాష్ట్రాల్లో 12, కర్ణాటకలో 13 సీట్లు పెరిగే అవకాశముంది. లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా ఉంచి, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియచేపట్టినా, తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. సీట్ల సంఖ్యను 848 పెంచినా ఈరాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు పెద్దగా పెరిగేదేమీ లేదు.1991 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్ జరగలేదు. 2001 లో జనగణన జరిగినా లోక్‌సభ సీట్ల సంఖ్యనుపెంచలేదు. మహిళల రిజర్వేషన్ల బిల్లును అమలు చేస్తే 19వ లోక్‌సభలో మహిళా సభ్యుల సంఖ్య181కి పెరగవచ్చు.అధికజనాభా గల ఉత్తరాది రాష్ట్రాలు తక్కువ జనాభా కలిగి, కేంద్రానికి అధికపన్నులు చెల్లిస్తున్న దక్షి ణాది రాష్ట్రాలను కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వాలు చులకనగా చేస్తూ, బడ్జెట్‌లో అరకొర నిధులను కేటాయిస్తున్నదనే అపప్రథ ఇప్పటికే ఉంది. కేంద్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్నా దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తున్నదనే భావన ప్రజల్లో నెలకొని ఉన్న నేపథ్యంలో డీలిమిటేషన్ అంశం ఉత్తరాది రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాలమధ్య పెను రాజకీయ వివాదాలకు కారణమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్రప్రభుత్వనిర్ణయాలకు అనుగుణంగా దక్షిణాదిరాష్ట్రాలన్నీ చాలావరకు జనాభాను నియంత్రణలో పెట్టాయి. అక్షరాస్యత విషయంలోను, అవగాహన విషయంలోను,అభివృద్ధిలోను ఉత్తరాది రాష్ట్రాల ను వెనుకకు నెట్టిదక్షిణాది రాష్ట్రాలు స్వాతంత్ర్యానంతరం అనేకరంగాల్లో ముందుకు దూసు కుపోతున్నాయి. ఆదాయం లోను, కేంద్రానికి చెల్లించే పన్నుల్లోను దక్షిణాది రాష్ట్రాలదే సింహభాగం. కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి జనాభాపెరుగుదలను అరికట్టి,దక్షిణాది రాష్ట్రాలు తమకున్న వనరులను సద్వి నియోగంచేసుకుని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి, అభివృద్ధిపరంగా ఉత్తరభారతదేశానికి దక్షిణభారతదేశం ఆదర్శప్రాయంగా నిలిచింది.పలు ఉత్తరాది రాష్ట్రాలు ఈనాటికీ అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఉత్తరాది రాష్ట్రాలు ప్రవేశపెట్టలేకపోయాయి. కేంద్రప్రభుత్వం దక్షిణాది కి నష్టం కలగని రీతిలోసముచిత నిర్ణయం తీసుకోవాలి. •

# నేటి నుంచి 3 రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడురోజులపాటు మూడురాష్ట్రాల్లో పర్యటిస్తారు. మధ్యప్రదేశ్, బీహార్, అస్సోం రాష్ట్రాల్లో 23నుంచి 25వరకూ ఆయన పర్యటన కొనసాగిస్తారు. మధ్యప్రదేశ్‌లో భాగేశ్వర్‌దామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌కు మోడీ శంకుస్థాపనచేస్తారు. ఇన్వెస్టర్స్ సదస్సును సోమవారం ప్రారంభిస్తారు. అసోంలో జమోయిర్ బినాందిని కార్యక్రమంలో పాల్గొంటారు. టీ పరిశ్రమ, పారిశ్రామికీకరణ జరిగి 200 ఏళ్లు అయినసందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని అసోం ప్రభుత్వం నిర్వహిస్తోంది. పీఎం పర్యటన వివరాల ప్రకారం 23వ తేదీ మధ్యప్రదేశ్ ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు భాగే స్వర్ మెడికల్ సంస్థకు శంకుస్థాపన 24 వతేదీ భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును ప్రారంబిస్తారు. 60దేశాలకు సంబంధించిన ప్రతినిదులు, అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు, ఇండియాలోని 300 మందికిపైగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఈ ఇన్వెస్టర్ల సద స్సులో పాల్గొంటారు. అలాగే బీహార్‌లో 24వ తేదీ ఉదయం 2.15 గంటలకు బీహార్‌లోని భాగల్‌పూర్‌చేరతారు. పిఎంకిసాన్‌స్కీమ్ 19వ విడతను విడుదలచేస్తారు. పలు అభ్రివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితంచేస్తారు. ప్రధాని 24వ తేదీ సాయంత్రం ఆరుగంటలకు గౌహతి చేరుకుంటారు. మెఘా ఝుమోయిర్ 2025లో పాల్గొంటారు. ఉదయం 1045 గంటలకు గౌహతిలో జరిగే అడ్వాంటేజ్ అసోం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్రా సదస్సులో పాల్గొంటారు. వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు, పెట్టుబడిదారులు విధాన నిర్ణేతలు పరిశ్రమల నిపుణులు స్టార్టప్స్ విద్యార్థులు ఇతరులు పాల్గొంటారు.

# రాజస్థాన్ సిఎంను హత్య చేస్తామని బెదిరింపులు

**జైపూర్, ఫిబ్రవరి 22:** రాజస్థాన్ సీఎం భజన్ లాల్‌శర్మకు హత్యచేస్తామన్న బెదిరింపులు వచ్చాయి. దౌసా జైలులో ఉన్న ఓ ఖైదీ సీఎంను చంపేస్తానంటూ ఫోన్‌ద్వారా బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనితో అప్రమత్తం అయిన పోలీసులు దర్యాప్తుప్రారంభించారు. కాగా రింకు అనే వ్యక్తి పలుకేసుల్లో ఖైదీగా దౌసా జైలులో



శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే ఆతడు జైలు నుంచి పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసాడు. సీఎంను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు రాష్ట్ర హోంమంత్రి జవహర్‌సింగ్ బేధమ్ తెలిపారు. అప్రమత్తం అయిన పోలీసులు ఈఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. జైలులో ఉనన ఆతడికి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై దర్యాప్తుచేపట్టినట్లు చెప్పారు. ఈ ఘటనలో జైలులో మరో అధికారి ప్రమేయం ఉన్నట్లుప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి తెలిపారు.



## ప్రపంచ కుబేరుడు మస్క్ కుమారుడి అల్లరి కారణం!

# 145 యేళ్ల డెస్క్‌ను మార్చిన ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:**ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇటీవల తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన సంగతి తెలిసిందే. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో వీరిద్దరూ మీడియా సమావేశంలో పాల్గొనగా మస్క్ కుమారుడి అల్లరి నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, ఆ చిన్నారి వల్ల ట్రంప్ ఇప్పుడు తన డెస్క్‌ను మార్చుకోవాల్సి వచ్చిందట. ఓవల్ ఆఫీస్‌లో 145 యేళ్ల పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించిన ట్రంప్ దాని స్థానంలో సిఅండ్ఓ డెస్క్‌ను పెట్టించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన ట్రూత్ ఖాతాలో పంచుకున్నారు. అయితే, ఇది తాత్కాలిక మార్పేనని ఆయన పేర్కొన్నారు. మస్క్ కుమారుడు ఆ టేబుల్‌పై చేతులు పెట్టడం, రుద్దడం వంటి పనులు చేశాడు. బ్యాక్టీరియా భయంతో అతిశుభ్రతను పాటించే ట్రంప్ చిన్నారి చేష్టలకారణంగానే టేబుల్‌ను మార్చినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ మార్పుపై ట్రంప్‌పోస్ట్ చేస్తూ శ్వేత సౌధంలోని 7డెస్కుల్లో ఏదో ఎంచుకునే అవకాశం అధ్యక్షుడికి ఉంటుంది. ఈ సిఅండ్ఓ డెస్క్‌ను గతంలో జార్జ్ బుష్, మరికొందరు అధ్యక్షులు ఓవల్ ఆఫీస్‌లు వినియోగించారు. ఇప్పటివరకు ఇక్కడున్న రెజల్యూట్ డెస్క్‌ను మరమ్మతుల కోసం పంపించాం.అది చాలా అత్యవసరం' అని రాసుకొచ్చారు.ఈ రెజల్యూట్ డెస్క్‌ను 1880లో అప్పటి బ్రిటన్‌రాణి క్వీన్ విక్టోరియా, నాటి అమెరికా అధ్యక్షుడు రూథర్‌ఫోర్డ్‌కు కానుకగా ఇచ్చారు. దీని బ్రిటిష్ రాయల్ నేవీలో సేవలందించి వైదొలిగిన హెచ్‌ఎంఎస్ రెజల్యూట్ అనే నౌక చెక్కతో తయారుచేశారు. గతవారం మస్క్ శ్వేత సౌధానికి వచ్చి అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో కుమారుడు ఎక్స్ ఎఇఎ-12కూడా వెంటే ఉన్నాడు. మస్క్ మీడియాతో మాట్లాడుతుండగా ఈ పిల్లాడు చేసిన అల్లరి అంతా ఇంతాకాదు.తండ్రితలపై ఎక్కికూర్చున్న దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# పోప్ ఫ్రాన్సిస్‌కు న్యుమోనియా

## డ్రగ్‌థెరఫీని మార్చిన రోమ్ వైద్యులు

### ఇప్పటికీ ఆసుపత్రిలోనే క్యాథలిక్ మతపెద్ద



**వాటికన్‌సిటీ, ఫిబ్రవరి 22:** క్రైస్తవ మతపెద్ద పోప్‌ఫ్రాన్సిస్‌కు వృద్దాప్యసమస్యలు పెరగడంతో ఆయన ఆసుపత్రిలోనే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారు. 88 ఏళ్ల పోప్‌ఫ్రాన్సిస్ వారం రోజులుగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుంటే గతవారం రోమ్‌లోని ఆసుపత్రికి తరలించారు. అప్పటినుంచి పోప్ పరిస్థితి ఆందోలనగానే ఉంది. పోప్ ఛాతీని స్కాన్‌చేయగా ఆయన రెండు ఊపిరితిత్తులలో న్యుమోనియా కనిపించిందని ఇందుకు అదనపు చికిత్స అవసరమని తెలిపింది. పోప్ రక్త పరీక్షలకు సంబంధించిన రిపోర్టులను వైద్యులు పరిశీలించారని ఆయన ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడిందని వాటికన్ తెలిపింది. పోప్ ఉత్సాహంగానే ఉన్నారని,చదువుతూ విశ్రాంతి తీసుకుంటూ ప్రార్థనలు చేస్తూ రోజంతా గడిపినట్లు వాటికన్‌సిటీ వివరించింది. న్యుమోనియా వల్ల ఊపిరితిత్తుల్లో మంటను తెస్తుంది.ఛాతీనొప్పికి కారణం అయి శ్వాసను మరింత కష్టతరంచేస్తుందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఇటలీప్రధాని జార్జియా మెలోని పోప్‌ను పరామర్శించారు. పోప్ స్పందిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. ఆయనలో హాస్యచతురత తగ్గలేదని మెలోని అన్నారు. పోప్ సత్వరమే కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. పోప్ చాలాకాలంగా బ్రాంకైటిస్ లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. కార్యక్రమాల్లో పోప్ రాసిన ప్రసంగాలను అధికారులు చదివేవారు. 2025 క్యాథలిక్ హోలి ఇయర్‌కోసం జరిగే పలు కార్యక్రమాలకు పోప్ నాయకత్వం వహించాల్సి ఉంది. 2026 జనవరివరకూ జరగాల్సి ఉంది. పోప్ షెడ్యూలులోని అన్ని పబ్లిక్ ఈవెంట్‌లు ఆదివారం వరకూ రద్దుచేసారు. పోప్ ఆసపత్రిలోచేరడంతో వైద్యులు ఆయనకు మరోసారి డ్రగ్ థెరపీ మార్చారని వాటికన్‌సిటీ తెలిపింది. 21 ఏళ్ల వయసులో ఉండగానే పోప్‌కు ప్లూరిసీ డెవలప్ అయింది. ఇయనకు 21 ఏళ్లలోనే ఊపిరితిత్తుల్లో కొంతభాగం తొలగిం చారు. అర్జంటీనాకు చెందిన పోప్‌ఫ్రాన్సిస్ గడచిన 12 ఏళ్లనుంచి రోమన్‌క్యాథలిక్ చర్చ్‌కు నేతృత్వం వహిస్తున్నారు. ఇటీవలికాలంలో పోప్ చాలాసార్లు ఆసుపత్రి పాలయ్యారు. ఇందులో భాగంగానే 2023 మార్చిలో బ్రాంకైటిస్‌తో మూడు రోజులు ఆసుపత్రిలోనే గడపాల్సి వచ్చింది.

# ఉనికిలో లేని శాఖకు పంజాబ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ మంత్రి!

## అక్కడ పాలన ఒక జోక్ అంటూ ఎద్దేవా చేసిన బిజెపి

**చండీగఢ్, ఫిబ్రవరి 22:** ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించారట. ఈ విషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడయింది. దీనిపై బిజెపి తీవ్ర విమర్శలు చేసింది. 2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికిలేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. దీనిపై బిజెపి విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది.


# నాకు విరిగిన సీటిస్తారా?

## ఎయిర్ ఇండియాపై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ఆగ్రహం: క్షమాపణలు చెప్పిన సంస్థ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా పై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మండిపడ్డారు. ఇటీవల భోపాల్ నుంచి ఢిల్లీకి ప్రయాణించిన సందర్భంలో తనకు విరిగిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని, కానీ అది తన అపోహ మాత్రమేనని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించింది. ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారు అని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టం లేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నరపాటు కూర్చొని ప్రయాణించానని అన్నారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.


# ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా భగవద్గీతపై ప్రమాణంచేసిన కాష్‌పటేల్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అత్యున్నత దర్యాప్తుసంస్థ ఎఫ్‌బిఐ కొత్త డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాష్‌పటేల్ ప్రమాణంచేసారు. తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానంటూ భగవద్గీతపై ప్రమాణం చేసారు. వైట్‌హౌస్ ఆవరణలో ఉన్న ఐసన్‌హోవర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ భవనంలోని ఇండియన్ ట్రీటీ రూమ్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పటేల్ స్నేహితురాలు, ఆయన కుటుంబసభ్యులు హాజరయ్యారు. అమెరికా అటార్నిజనరల్ పామ్ బాండీ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇకపై ఎఫ్‌బిఐ లోపల, వెలుపల జవాబుదారీతనం ఉంటుందని ఆయన అన్నారు. కాష్‌పటేల్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పొగడ్తలతో ముంచెత్తారు. కాష్ కఠినమైన బలమైన వ్యక్తి అని ప్రశంసించారు. ఎఫ్‌బిఐ ఏజెంట్లను ఆయన ఎంతో గౌరవిస్తారని, కాష్‌ను ఎంపికచేయడానికి ఇదికూడా ఒక కారణం అన్నారు. ఈ పదవినిచేపట్టిన అత్యుత్తమ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని వెల్లడించారు. ఆయన నియామకంకోసం చాలా సులువుగా ఏకాభిప్రాయం సాధించగలిగానని తెలిపారు. ఎఫ్‌బిఐకి తొమ్మిదో డైరెక్టర్‌గా పటేల్‌నియమితులయ్యారు. అమెరికన్‌సెనేట్ ఆయన నియామకాన్ని ఆమోదించింది. పటేల్‌కు అనుకూలంగా 51, వ్యతిరేకంగా 49 ఓట్లు వచ్చాయి. ఇద్దరు డెమొక్రాట్లు ఆయనకు వ్యతిరేకంగా ఓట్లువేసారు. పటేల్ అమెరికాలోనిన్యూయార్క్‌లోనిగార్డెన్‌సిటీకి చెందిన వ్యక్తి అయినా ఆయన తల్లితండ్రులు గుజరాత్‌కు చెందినవారు. కాష్ తల్లితండ్రులు తొలుత ఉగాండాకు వెళ్లి అక్కడ జాతివివక్ష కారణంగా కెనడాకు వెళ్లారు. కాష్‌తండ్రి విమానయాన సంస్థ ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. కాష్ పటేల్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడనే పేరుంది. కాష్ రిచ్‌మండ్‌యూనివర్సిటీనుంచి హిస్టరీ, క్రిమినల్ జస్టిస్‌లో డిగ్రీపొందారు. పేస్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లానుంచి డిగ్రీకూడా పొందారు. గతంలో అమెరికా అధ్యక్షుడికి డిప్యూటీ అసిస్టెంట్‌గా, ఎన్‌ఎస్‌సిలో ఉగ్రవాద నిరోధక విభాగానికి సీనియర్ డైరెక్టర్‌గా పనిచేసారు.

# లంచం ఇస్తేనే భోజనం పెట్టారు..

## ఉగాండా జైలు కష్టాలు వెల్లడించిన స్విట్జర్లాండ్ వ్యాపారవేత్త కూతురు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** స్విట్జర్లాండ్‌లో ప్రముఖ వ్యాపారవేత్తగా పేరు గడించిన భారత సంతతికి చెందిన పంకజ్ ఓస్వాల్ కుమార్తె వసుంధర గతేడాది అక్టోబర్‌లో ఉగాండాలో అరెస్టయ్యారు. కిడ్నాప్, హత్య అభియోగాలపై ఆమెను అరెస్టు చేసిన పోలీసులు కొన్నాళ్లపాటు నిర్బంధంలో ఉంచారు. ఆ సమయంలో పోలీసులు తనతో చాలా దారుణంగా వ్యవహరించారని వసుంధర వెల్లడించారు. లంచం ఇస్తేనే తనకు ఆహారం, నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. ఈ ఘటన జరిగిన దాదాపు నాలుగు నెలల తర్వాత తాజాగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఆ రోజు పోలీసులు మా ఇంటికి వచ్చి వారెంట్ లేకుండా సోదాలు చేశారు. సెర్చ్ వారెంట్ అడిగితే ఇది యూరప్ కాదంటూ ఇష్టానుసారంగా మాట్లాడారు. ఇంటర్‌పోల్ డైరెక్టర్‌ను కలవాలంటూ బలవంతంగా నన్ను బయటకు తీసుకొచ్చారు. ఓ పురుష అధికారి నన్ను లాక్కెళ్లి వ్యాన్‌లో పడేశారు. ఆ తర్వాత అయిదు రోజుల పాటు నిర్బంధించారు. అనంతరం మరో రెండు వారాలు జైలుకు పంపించారు. ఆ సమయంలో నా ప్రాథమిక హక్కులకు తీవ్రంగా భంగం కలిగించారు. స్నానం చేయనివ్వలేదు. తిండి పెట్టలేదు. కనీసం నీళ్లు కూడా ఇవ్వలేదు. నాకు భోజనం, ఇతర కనీస సౌకర్యాలు కల్పించేందుకు నా తల్లి దండ్రులు పోలీసులకు లంచం ఇవ్వాల్సి వచ్చింది. ఒక దశలో నన్ను వాష్‌రూమ్‌కు కూడా వెళ్లనివ్వలేదు. క్రిమినల్ లాయర్‌ను అనుమతించకుండానే బలవంతంగా నాతో వాంగ్మూలం రాయించుకున్నారు.

# మరో ఆరుగురు బందీల విడుదలకు హామాస్ సిద్ధం

## వారిలో ఇద్దరు రెడ్‌క్రాస్ సంస్థ అధికారులకు అప్పగింత



**టెల్అవీవ్, ఫిబ్రవరి 22:** గాజాలో శాంతి స్థాపన కోసం ఇజ్రాయెల్-హామాస్ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. దీంతో 15 నెలలకుపైగా జరుగుతున్న భీకర పోరాటాన్ని పక్కనపెట్టి.. బందీలను, ఖైదీలను విడుదల ప్రక్రియను ప్రారంభించాయి. హామాస్ తమ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడతల వారీగా విడుదల చేస్తోంది. తాజాగా మరో ఆరుగురికి విముక్తి కల్పించేందుకు సిద్ధమైంది. ఆ ఆరుగురు బందీల వివరాలిలా ఉన్నాయి. ఎలియా కోహెన్, ఒమెర్ షెమ్‌టోవ్, ఒమెర్ వెంకెర్ట్, హిషం అల్ సయీద్, టాల్ షోహమ్, అవెరు మెంగిస్తు. కాగా, వారిలో ఇద్దరు ఇజ్రాయెలీ బందీలను రెడ్‌క్రాస్ వారికి హామాస్ అప్పగించింది. రెడ్‌క్రాస్ అధికారులకు అప్పగించే ముందు టాల్ షోహమ్, అవెరు మెంగిస్తులను చూపించారు. అయితే, వారిని ఎప్పుడు బయటకు పంపిస్తారన్న దానిపై ఇంకా స్పష్టమైన సమాచారం ఇవ్వలేదు.

**ఆ మృతదేహం ఆమెదే:** మరోవైపు.. ఇటీవల హామాస్ పంపించిన ఒక మృతదేహం తమ దేశానికి చెందిన మహిళది కాదని ఇజ్రాయెల్ ఆరోపించింది. దీనిపై తీవ్రదుమారం రేగింది. అయితే, ఆ మృతదేహం తమ కుమార్తెదేనంటూ మృతురాలి కుటుంబం తాజాగా ధ్రువీకరించడం గమనార్హం. షిరిబిబాస్ అనే మహిళ, తన ఇద్దరు చిన్నారులు హామాస్ చెరలో ఇన్నాళ్లు బందీగా ఉన్నారు. యుద్ధం కారణంగా మహిళతోపాటు చిన్నారులు కూడా మృతి చెందారు. ఇటీవల ఆమె మృతదేహాన్ని ఇజ్రాయెల్‌కు పంపించారు. అయితే, అది అసలు తమ దేశ పౌరురాలిది కాదని.. ఫోరెన్సిక్ అధికారులు ధ్రువీకరించారని ఇజ్రాయెల్ తెలిపింది. నిజానికి అది పాలస్తీనాకు చెందిన మహిళ శవంగా గుర్తించినట్లు పేర్కొంది. జరిగిన తప్పిదానికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు.

**దీనిపై స్పందించిన హామాస్:** బందీలు ఉన్న ప్రాంతంపై ఐడిఎఫ్ దాడులు చేయడంతో చనిపోయిన వారి మృతదేహాలు చెల్లాచెదుర్యాయని దాని వల్లే అవశేషాలు కలిసిపోయి ఉండొచ్చంటూ వ్యాఖ్యానించింది. అయినప్పటికీ దీనిపై మరోసారి సమీక్ష జరుపుతామని తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో షిరిబిబాస్ కుటుంబం స్పందిస్తూ అది ఆమె మృతదేహమేనని తెలిపింది.



# రేపు కొలువుదీరనున్న ఢిల్లీ కొత్త అసెంబ్లీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఢిల్లీలో కొత్తప్రభుత్వం ప్రమాణంచేసిన తర్వాత కొత్త అసెంబ్లీ తొలిసారి ఈనెల 24వ తేదీ సమావేశం అవుతోంది. సమావేశాలుప్రారంభంకాగానే ముందుప్రొటెమ్ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలనుంచి కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారాలు జరుగుతాయి. ఆ తర్వాత లంచ్ బ్రేక్ ఉంటుంది. తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్‌ను ఎన్నుకుంటారు. సమావేశాల రెండోరోజు 25న అసెంబ్లీలో లెఫ్టినెంట్‌గవర్నర్ వికె సక్సేనా ప్రసంగిస్తారు. గవర్నర్‌ప్రసంగం ముగియగానే ప్రభుత్వం కాగ్ నివేదికను అసెంబ్లీలోప్రవేశపెడుతుంది. మూడోరోజు 27వ తేదీ ఉదయం నుంచి గవర్నర్‌ప్రసంగంపై చర్చ జరుగుతుంది. చర్చ ముగిసిన తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. తర్వాత అసెంబ్లీ సమావేశాలనునిరవదికంగా వాయిదావేస్తారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. మొత్తం 70 అసెంబ్లీస్థానాల్లో బిజెపి 48స్థానాలుగెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచింది. ఆప్ కేవలం 22 స్థానాలు మాత్రమే గెలిచి ప్రతిపక్షానికే పరిమితం అయింది.

# మ్యాచ్ మాదే.. దేశమూ మాదే

## డొనాల్డ్ ట్రంప్‌కు కెనడా పిఎం ట్రూడో చురక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుంచి పొరుగు దేశం కెనడాతో కయ్యానికి కాలుదువ్వుతున్న సంగతి విదితమే. ఆ దేశంపై సుంకాలతో విరుచుకుపడటంతోపాటు కెనడాను 51వ అమెరికా రాష్ట్రంగా అభివర్ణిస్తూ వివాదానికి తెర లేపారు. ఈ పరిణామాల వేళ తాజాగా రెండు దేశాల మధ్య ఓ మ్యాచ్ జరిగింది. అందులో తమ దేశ జట్టు నెగ్గడంతో అమెరికా అధ్యక్షుడిపై ట్రూడో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బోస్టన్ వేదికగా 4 నేషన్స్ ఫేస్-ఆఫ్ ఐస్ హాకీ టోర్నమెంట్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో అమెరికా-కెనడా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు ముందు ట్రంప్ దీనిపై స్పందిస్తూ 'త్వరలోనే మన 51వ రాష్ట్రంగా మారే కెనడాపై గ్రేట్ అమెరికా హాకీ జట్టు విజయం సాధిస్తుందని విశ్వసిస్తున్నా' అని రాసుకొచ్చారు. అయితే, ఫైనల్ పోరులో కెనడా చేతిలో అగ్రరాజ్య జట్టు ఓటమి పాలైంది. దీంతో ట్రంప్ వ్యాఖ్యలకు ట్రూడో దీటుగా బదులిచ్చారు. మ్యాచ్ అనంతరం తన ఎక్స్ ఖాతాలో 'మీరు మా దేశాన్ని తీసుకోలేరు.. మా గేమ్‌ను తీసుకోలేరు' అని కౌంటర్ ఇచ్చారు.

కెనడాపై అధిక సుంకాలు విధిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారం నుంచే హెచ్చరిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదా సుంకాలు పెంచుతానని అన్నారు. అంతేగాక, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడాను చేర్చుకుంటానని హెచ్చరించారు. ఈ క్రమంలోనే 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఈ నేపథ్యంలోనే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కెనడాపై 25 శాతం సుంకాలను విధించారు. ఫిబ్రవరి 1 నుంచి అమ లులోకి వస్తాయని తెలిపారు. దీనికి ప్రతిగా.. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై తాము కూడా 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రూడో ప్రకటించారు. తర్వాత ఇద్దరి మధ్య చర్చలు జరగడంతో ప్రతిపాదిత టారిఫ్‌లను కనీసం 30 రోజులపాటు నిలిపి వేసేందుకు అంగీకారం కుదిరింది.

# 20యేళ్ల క్రితమే వచ్చి ఉంటే మరోలా ఉండేది!

## ఎంఎన్‌ఎం అధినేత కమల్ హాసన్



**చెన్నై, ఫిబ్రవరి 22:** రెండుదశాబ్దాలుముందే రాజకీయ ప్రవేశంచేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నటుడు మక్కల్ నీది మెయ్యం అధినేత కమల్‌హాసన్ అన్నారు. రాజకీయంగా తానెంతో ఉన్నతస్థానంలో ఉండేవాడినన్నారు అప్పట్లో రాజకీయాల్లోకి రాకుండా వెనుకంజవేయటమే తన మొదటి ఓటమి అని అన్నారు. తనపార్టీ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ఆళ్వార్‌పేటలోని పార్టీ కార్యాలయంలో ఆయన జెండా ఎగురవేసారు. తన రాజకీయ పయనంలో అభిమానులు వేరు, ఓటర్లువేరు అనే విషయాన్ని గ్రహించానన్నారు. పార్టీకి చివరి ఓటరు ఉన్నంతవరకూ తమ పార్టీ సేవలు కొనసాగిస్తామన్నారు. 20 ఏళ్లక్రితం తాను రాజకీయ ప్రవేశం చేసి ఉండాలని అప్పట్లో తగునిర్ణయం తీసుకుని ఉంటే తాను రాజకీయాల్లో ఉన్న తస్థితిలో ఉండేవాడినని కమల్‌హాసన్ అన్నారు. ఇక తమిళభాషపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరినీ సమైక్యపరిచేది తమిళభాషేనని తాను ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకు పోతుండటానికి కారణం తమిళ ప్రజలేనని కమల్ చెప్పారు. ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన తమిళ భాషను ఎవరూ కిందకు దించలేరని అన్నారు. అలాగే ఈ ఏడాదిపార్లమెంటులో తొలిసారి పార్టీ వాణి వినిపించనున్నదన్నారు. తమిళనాడులోని కొన్ని రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ముందుచేసుకున్న ఒప్పందం ప్రకారం అధికార డిఎంకె కమల్‌పార్టీకి రెండు ఎంపిస్థానాలు కేటాయించనున్నది. కమల్‌హాసన్‌తోపాటు ఆయన పార్టీకి చెందిన మరోవ్యక్తి రాజ్యసభకు వెళ్లనున్నారు. వచ్చే ఏడాది రాష్ట్ర అసెంబ్లీలోకూడా పార్టీ సభ్యులు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేసారు. పార్టీ శ్రేణులంతా తోచినట్లుగా ప్రజలకు సేవచేయాలని అప్పుడేపార్టీకి బంగారుభవిష్యత్తు ఉంటుందని కమల్‌హాసన్ అన్నారు.

# ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శిగా శక్తికాంతదాస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రధాని నరేంద్రమోడీకి ప్రధాన కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంతదాస్ నియమితులయ్యారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ఈమేరకు నోటిఫికేషన్ విడుదలచేసింది. శక్తికాంతదాస్ పదవీకాలం నరేంద్రమోడీ ప్రధానిగా ఉన్నంతవరకూ లేదంటే తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకూ ఏది ముందైతే అప్పటివరకూ ఉంటుందని కేంద్ర కేబినెట్ నియామకాలకమిటీ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. శక్తికాంతదాస్ గతంలో ఆర్థికశాఖలో కూడాపనిచేసారు.అనంతరం ఆయన్ను ఆర్‌బిఐ గవర్నర్‌గా ఎన్డీయే ప్రభుత్వం నియమించింది. పదవీవిరమణ తర్వాత ఆయనకు మళ్లీ పీఎంఒలో కీలక పోస్టు లభించింది. అదేవిధంగా నీతి ఆయోగ్ సిఇఒ బివి ఆర్‌సుబ్రహ్మణ్యం పదవీకాలం కూడా ఒక ఏడాదిపాటు పొడిగించారు. ప్రస్తుతం ఆయన పదవీకాలం 2025 ఫిబ్రవరి24తోముగుస్తుండగా ఈ పొడిగింపువల్ల ఆయన2026 ఫిబ్రవరి 24వరకూ కొనసాగుతారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన సుబ్రహ్మణ్యం 1987 బ్యాచ్‌కు చెందిన అధికారి రెండేళ్ల పదవీకాలానికి ఆయనను 2023 ఫిబ్రవరిలో నీతి ఆయోగ్ సిఇఒగా నియమించారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**- సుప్రీం తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి :అన్నమయ్య జిల్లా ఉమ్మడి అధ్యక్షుడు రత్నకుమార్**




**విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నేత లేబూరి రత్నకుమార్**

**తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** దేశంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు వంత పాడుతూ కార్మికుల హక్కులను ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణమని ఎన్‌టీయూసీ తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు లేబూరి రత్నకుమార్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు ఏనాడు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు వెలువరించిందని, నేటికీ ఈ తీర్పు అమలు కాకపో వడంతో టీటీడీ, వివిధ యాజమాన్యాలలో కార్మికులు చాలీ చాలని వేతనంతో బ్రతుకు జీవనం సాగిస్తున్నార న్నారు. కార్మికుల విధ విధానాలలో మార్పులు తీసుకుని రావాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘ విస్తరణలో భాగంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లె టౌన్ ప్రెసిడెంట్‌గా షేక్ ఆరీఫ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాబా జుబేర్‌ను నియమిస్తూ నియామక పత్రాలను వారికి అందించారు. మధ్యవర్తిత్వ వేతన పంపిణీ కాకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించే విధానాన్ని తతీసుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఆప్కాస్‌లో కలపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఆర్. మురళీధర్, మహిళా అధ్యక్షురాలు అనూష, పీలేరు ఆటో యూనియన్ అధ్యక్షులు బోధేషా వల్లి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశం భ్రష్టు పట్టింది

**- బిజెపి గెలుపునకు ఇవిఎం మిషన్లే కారణం.. రాష్ట్రంలో బాబు పాలన పర్వాలేదు!**

**- ఎస్సీ వర్గీకరణ దేశానికే ప్రమాదం : కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**




**పాత్రికేయుల సమావేశంలో ప్రసంగిస్తున్న చింతామోహన్**

**కుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం భ్రష్టు పట్టిందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆరోపిరారు. శనివారం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన అదానీ కేసుల మాఫీ కోసమేనని ఆయన విమర్శించారు. భారతీయ జనతా పార్టీ గెలుపుకు ఇవిఎం మిషన్లే కారణమన్నారు. ఎక్కడో అంతరిక్షంలో ఉన్న సునీతా విలియమ్స్‌ను భూమిపైనుంచి దిశానిర్దేశం చేస్తున్న తరుణంలో పాఠశాల భవనాల్లో ఉండే ఇవిఎం యంత్రాలను మేనేజ్ చేయడం కష్టమా? అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అనేది రాజ్యాంగంలో లేదన్నారు. దళితుల్ని విభజించి పాలించాలనేది మానుకోవాలన్నారు. వర్గీకరణపై ఏకసభ్య మిశ్రా కమీషన్ వేశారన్నారు. వర్గీకరణతో దేశానికే ప్రమాదం అని దేశం కష్టాల్లో పడుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఉన్న బ్యాంకుల్ని వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 25శాతం ఉన్న దళిత, గిరిజనులకు కేవలం 1శాతం కంటే తక్కువగా బ్యాంకర్లు రుణాలిస్తున్నారన్నారు. అలాగే 50శాతం జనాభా గల ఒబిసిలకు 2శాతం రుణాలు ఇస్తూ మార్వాడీలకు 50శాతం బ్యాంకర్లు రుణాలివ్వడం దారుణమన్నారు. దేశ సంపద గుజరాత్‌కు తరలుతోందని దీనిపై ప్రధాని మోడీ స్పందించాలన్నారు. బిజెపి పాలనలో ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబు నాయుడు పాలన పర్వాలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతికి 60వేల కోట్లు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో వెనుకబడ్డ ఒక్కో జిల్లాకు 3వేల కోట్లు నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. రాయలసీమనుంచి వచ్చిన ముఖ్యమంత్రులు రాయలసీమకు ఏం చేశారని ప్రశ్నించారు. మాజీ సిఎం జగన్ ఒక్కఛాన్స్ అడిగారని అక్కడికే పరిమితం అని పేర్కొన్నారు. మరలా అధికారంలో వస్తానని జగన్ చెబుతున్నారని రాష్ట్రంలో ఆ పరిస్థితులు లేవని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత నిజాం పాల్గొన్నారు.

# గంజాయి మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది : డిజిపి

**యడ్లపాడు(పల్నాడు జిల్లా), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** గంజాయి మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, కొత్త కార్యక్రమం ప్రారంభించటం జరిగిందని, ఇందులో ఈగల్ అర్గనైజేషన్ ఏర్పాటుచేసి ఏవిధంగా నిర్మూలన చేయాలన్నదానిపై ఒక విధానాన్ని రూపొందించామని, ఇందులో పోలీస్ డిపార్ట్‌మెంట్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, ఈగల్ అర్గనైజేషన్ మొత్తం గంజాయి గ్యాంగులపై దృష్టి పెట్టామని, త్వరలోనే వారిని అదుపులోకి తీసుకొని సమస్యను అదుపులోకి తీసుకు వస్తామని అంధ్రప్రదేశ్ డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా తెలిపారు. పల్నాడు జిల్లా, యడ్లపాడు మండల పరిధిలోని కొండవీడు రెవిన్యూ గ్రామం కొత్తపాలెం వద్ద ఏర్పాటుచేసిన జిందాల్ వేస్ట్‌మేనేజ్ మెంట్ ఎనర్జీ పవర్ ప్లాంటుకు అయన శనివారం విచ్చేసారు. కృష్ణా జిల్లాలో పట్టుబడిన గంజాయి 3737కేజీలు మరియు 4.22కిలోల లిక్విడ్ గంజాయిని నియమ నిబంధనలు అనుసరించి డ్రగ్ డిస్పోజల్ కమిటీ సమక్షంలో దగ్ధం చేయు కార్యక్రమానికి రావటం జరిగిందన్నారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ ఉన్న సమస్యఅల్లా ఒరిస్సా రాష్ట్రం నుండి దిగుమతి అవుతుందని, వాటిని పట్టుకుంటున్నామని, మన రాష్ట్రంలో గంజాయి సాగు అవుతున్న రెండు వందల ఎకరాల వరకు ధ్వంసం చేయటం జరిగిందన్నారు. పరివర్తన పేరిట అన్ని కళాశాలల్లో అవగాహనకలి ్పంచి అక్కడ ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయిస్తున్నామని, ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారంగా వారి అస్తుల్ని సైతం సీజ్ చేయడం జరుగుతు ందని, ఇలాంటి వ్యవహారాలు చేసిన కొందరు ఇతర రాష్ట్రాల్లో ఉన్నా అక్కడి వారితో కోఆర్డినేట్ చేసుకొని మన టాస్క్‌ఫోర్స్ పంపించడం జరిగిందన్నారు. త్వరలో వారిని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. బెంగుళూరు నుంచి వచ్చిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గుంటూరు నగరంలో గంజాయి, మత్తు పదార్దాల సరఫరా చేస్తున్నారన్నారు. వారందరిపై నిఘా పెట్టామని గుంటూరులో రెండు కేసులు వచ్చాయని పరిశీలిస్తున్నామన్నారు. కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్దులు వారి తల్లిదండ్రులు సమన్వయంగా గంజాయి, ఇతర మత్తు పదార్దాల నిర్మూలనకు పోలీసులతో సహకరించాలని, అనుమానమున్న అన్ని ప్రాంతాల్లో నూ వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విద్యార్దులకు అవగాహన కలి ్పంచి వారిచే ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు గంజాయి గ్యాంగ్స్‌ను అందరికి హెచ్చరిస్తున్నామని, మత్తు పదార్దాల విక్రయాలు, కొనుగోలు చేసేవారిపై పూర్తి నిఘా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వాటిలో దొరికిన వారిపై క్రిమినల్ కేసులే కాకుండా కఠిన శిక్షలు కూడా పడేలా చేస్తామని, మత్తు పదార్దాలు విక్రయించే వారిని గుర్తించి వారి అస్తుల్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవిజి అశోక్‌కుమార్, ఈగల్ ఐజీ అకే రవి కృష్ణ, గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ, కృష్ణ జిల్లా ఎస్పీ అర్ గంగాధర్, పల్నాడు ఎస్పీ కె శ్రీనివాసరావు, జిందాల్ ప్లాంట్ ఎండీ చారీ, జీఎమ్ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**సమావేశంలో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా**

# యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు భారత్ పర్యటన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లేయేన్ వచ్చే వారం రెండురోజులపాటు భారత్‌లో పర్యటించనున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. ఆమెతోపాటు హైపవర్ యూరోపి యన్ యూనియన్ కాలేజ్ ఆఫ్ కమిషనర్లు కూడా భారత్‌లో పర్యటిస్తారు. ఈనెల 27,28 తేదీల్లో ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానంమేరకు భారత్ పర్యటనకు వస్తున్నారు. భారత్‌లో ఈయూకాలేజ్ ఆఫ్ కమిషనర్లు మొదటిసారి పర్యటనకు వస్తున్నారు. ప్రధానిమోడీతో ఉర్సులా వాండర్ లేయెన్ ప్రతినిధిబృందం స్థాయి చర్చలు జరుపుతారు. ఈయూ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్, ద్వైపాక్షికమంత్రిత్వస్థాయి సమావేశాలు జరుగుతాయి. యూరోపియన్ యూనియన్ కమిష నర్లు, భారతప్రతినిధిబృందంతో సమగ్ర చర్చలుజరుపుతారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలిగా ఉర్సులా వాండర్‌లేయన్ మూడ ోసారి పర్యటనకు వస్తుఆన్నరు. 2022 ఏప్రిల్‌లో మొదటిసారి ద్వైపాక్షిక పర్యటనగా వచ్చారు. ఆ తర్వాత 2023 సెప్టెంబరులో జి20 నేతల సదస్సుకు భారత్‌లో పర్యటించారు. గత ఏడాది యూరోపియన్ పార్ల మెంటరీ ఎన్నికలు జరిగిన తర్వాత ఈయూ కళాశాల ఉంటాయన్నారు.



**సరుకు పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల, ఆనం, ఎంపి వేమిరెడ్డి తదితరులు**

# వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులు

**- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్**

**బుచ్చి (నెల్లూరు)ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** వచ్చే నెలలో ఆధునిక టెక్నాలజీతో క్యూ ఆర్ కోడ్‌తో కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. సంగం మండలం జెండాదిబ్బ వద్ద స్టాక్ పాయింట్‌ను ,దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. స్టాకు పాయింట్‌లో ఉన్న సరుకు పూర్తిగా పరిశీలించారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాత ప్రభుత్వం అని అన్నారు. వచ్చే నెల నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు రానున్నాయని తెలిపారు. రేషన్‌కార్డులలో మార్పులు,చేర్పులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల మ్యానిపెస్టులో ఇచ్చిన విధంగా దీపం-2 పథకం హామిని సిఎం చంద్రబాబు నెరవేర్చారని,ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో93.42 లక్షల మందికి గ్యాస్ కనక్షన్ ఇచ్చామని తెలిపారు. మేనెల నుండి అన్ని సంక్షేమ హాస్టళ్ళలలో పాఠశాలల్లో మధ్యహ్నా బోజనం పథకాన్ని మంచి సన్నబియ్యంతో పంపిణి చేస్తామని తెలిపారు. కోవూరు నియోజకవర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అహర్నిశలు శ్రమిస్తు నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తున్నారని అన్నారు. ప్రజలందరు కూడా మంచి పరిపాలన అందిస్తున్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు.అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు మంత్రి నాదెండ్ల మనోహార్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారని,ఇలాంటి చిత్తశుద్ది గల మంత్రి సివిల్ సప్లయిస్ కి మంత్రగి ఉండడం మనందరి అదృష్టమని అన్నారు. జిల్లాలోని స్టాక్‌పాయింట్లు అధికారులు అందరు అప్రమత్తమై ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజలకు తుకాల్లో తేడాలు లేకుండా నాణ్యమైన వస్తువులు కూడా ప్రభుత్వ నిబందనల మేరకు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేమూలపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్స్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్ద డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తిక్, ఆర్డీవోపావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి,డిసివో గురప్ప, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, మున్సిఫల్ చైర్‌పర్సన్ సుప్రజా మురళీ,వైస్ చైర్‌పర్సన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, బత్తల హరికృష్ణా, విజంల రామానాయుడు, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి శ్రీదేవి,ఎంపిఎం శ్రీదర్,మెప్మా ఎపిఎం అంకయ్య, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్,తాళ్ళ నరసింహస్వామి, టిడిపినాయకులు పఠాన్ మహబూభాషా, కౌన్సిలర్ రహమత్, జెండా దిబ్బ టిడిపి నారాయణనాయుడు, నరేష్ చౌదరి,వెంకటరత్నం, చిన్న జబ్బార్, తదితరులు పాల్గోన్నారు. మంత్రులకు ఘనస్వాగతం మంత్రులు ఆనం రామనారాయణరెడ్డికి, సివిల్ సప్లయ్ మంత్రి నాదెండ్ల మనోహార్‌ని,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని టిడిపినాయకులు మోర్ల మురళీ, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్ యాదవ్ క్రేన్‌తో మాల తెప్పించి ఘన స్వాగతం పలికారు.

# అదానీ ప్రయోజనాలు కోసమే మోడీ అమెరికా ప్రయాణం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి. హరినాథరెడ్డి**




**సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథరెడ్డి**

**తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోదీ ఆగమేఘాలపై అమెరికాకు వెళ్ళింది కేవలం అదాని ప్రయోజనాలను కాపాడేందుకేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు పి. హరినాథరెడ్డి తీవ్రంగా విమర్శించారు. స్థానిక బైరాగిపట్టెడ సీపీఐ కార్యాలయంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం చిన్నిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన విధానం మొత్తం కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడేందుకు తమ శక్తి మంచి పని చేస్తున్నాడని ఈ దేశ ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేశారని ట్రంప్ మోదీ సమక్షంలో తీవ్రంగా మాట్లాడుతున్న కనీసం నోరు కూడా మెదపకుండా భారత దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మోదీ వ్యవహరించదానికి ఆయన తప్పు పడుతూ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఈ రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రకటించిందని దీన్ని బట్టి చంద్రబాబు నాయుడు మాట్లాడక పోవడం అంటే బీజేపీకి ఎంత అణికి మణిగి ఉంటున్నాడో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్‌కు తాకట్టుపెడుతున్న మోదీతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన ధర్మం పేరుతో బీజేపీ అజెండాను మోస్తున్నాడన్నారు. అందులో భాగంగానే దక్షిణ భారతదేశ గుడిలోన్నింటిని తిరిగి రావడం కాషాయ వస్త్రాలు ధరించి మోదీకి వీరభక్తున్ని అని చెప్పుకోవడం నిదర్శనమన్నారు. బీజేపీ బడ్జెట్‌ను వ్యతిరేకించలేని చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిని ఎలా సాధిస్తాడో ప్రజలకు చెప్పాలన్నారు. హిందుత్వం పేరుతో ప్రజలపై భౌతిక దాడులకు పాల్పడుతున్న మతోన్మాద శక్తులను అడ్డుకోవాలంటే జనసేనా దళల్ కార్యకర్తలకు మరింత శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కోసం పోరాటాలను ఉధృతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ఇస్తున్న ఉచితాల వలన సోమరిపోతులు ప్రజలు మారుతున్నారని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చెప్పడం సరైన విధానం కాదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళీ మాట్లాడుతున్న రానున్న మార్చి నెల లోపు ప్రతి శాఖ మహాసభ పూర్తి చేయాలని అలాగే అన్ని పట్టణాలలో బాడుగ ఇళ్ళలో ఉన్న నిరుపేదలందరికీ ఇళ్ళ స్థలాల మంజూరు కోసం వారందరినీ పోరాటానికి సిద్ధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేవాదళ్ శిక్షణ ఏర్పాట్లు చేయడానికి శశికుమార్ బండి చలపతి బాధ్యత వహించాలని అలాగే మేధావుల అందరిని ఐక్యం చేస్తూ ప్రజా చైతన్యం కోసం సాహిత్య సమావేశాలు ఏర్పాటు చేయడానికి చిన్నం పెంచలయ్య బాధ్యత వహించాలని సమావేశంలో తీర్మానించారు.



**ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సాహిత్యసంస్థల ప్రతినిధులు**

## రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

**అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సభలో వక్తలు**

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుభాషను రాజభాషగా చేసి, తొలి తెలుగు శాసనాన్ని చెక్కించిన రేనాటి చోళరాజు ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి శిలావిగ్రహాన్ని శాసనసభా ప్రాంగణంలో ప్రతిష్టింపచేయాలని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తొలి తెలుగు దివ్వె తెలుగు మూలాల అధ్యయన సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సభలో వక్తలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముందుగా సంఘ అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి జ్యోతి ప్రజ్వలనం చేసి తొలి తెలుగు శాసనకర్త నిలువెత్తు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీశ. 6 నుండి 10వ శతాబ్దం వరకు తెలుగును రాజభాషగా కొనసాగించి తెలుగుభాషను అభివృద్ధి చేసిన రేనాటి చోళమహారాజుల చరిత్రను ఉన్నతవిద్యలో ఒక పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. క్రీ.శ. 575 సం.లోనే తెలుగుభాషను రాజభాషగా చేస్తూ శాసనం ముత్తురాజు చేసారన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు

**- 24 నుండి మార్చి 3 వరకు నిర్వహణ**

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అలాగే మార్చి 1 నుండి 3 వరకు ద్వాదశ ప్రదక్షణలు, పవళింపు సేవలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 24న సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ గంగాపార్వతి సమేత మల్లేశ్వర స్వామి ఉత్సవర్లకు మంగళ స్నానములు, వధూవరులుగా అలంకరిస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు గణపతి పూజ, పుణ్యాహావచనము, అంకురార్పణ, మండపారాధన, కలశ స్థాపన, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన, మూలమంత్ర హావనములు, బలిహారణ, హారతి, మంత్రపుష్పం, తీర్ధ ప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. ఈనెల 25నుండి 28 వరకు మంటప పూజ, మూలమంత్ర హావనములు, హారతి, మంత్రపుష్పం, తీర్ధ ప్రసాద వినియోగం, ఈనెల 26న ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు త్రికాల అభిషేకాదులు, రాత్రి 9 గంటలకు మహన్యాసం, అనంతరం లింగోద్భవ కాల అభిషేకము అనంతరం మహానివేదన, హారతి, మంత్రపుష్పం, శ్రీ గంగాపార్వతి (దుర్గా) సమేత మల్లేశ్వర స్వామివార్ల దివ్యలీలా కళ్యాణోత్సవము జరుగుతాయన్నారు. 27న సాయంత్రం 4 గంటలకు రథోత్సవము, 28వ తేదీన ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ధాన్యకోటోత్సవం, వసంతోత్సవము, అవభృథోత్సవం (దుర్గాఘాట్‌నందు) , తదుపరి ధ్వజారోహణం జరుగుతాయన్నారు. మార్చి 1న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు సాయంత్రం పంచహారతులు, ద్వాదశ ప్రదక్షణలు, పవళింపు సేవ, మార్చి2, 3వ తేదీల్లో ఉదయం 8 గంటలకు పవళింపు సేవలు జరుగుతాయన్నారు. 26వ తేదీ నిర్వహించే మహాశివరాత్రి కళ్యాణోత్సవంలో పాల్గొన వలసిన ఉభయ దాతలు ఆర్జిత సేవా రుసుము రు.1,116లను చెల్లించి పాల్గొనాలన్నారు. పాల్గొన్న వారికి శేషవస్త్రము, రవిక, శ్రీ చక్రలడ్డూ అందిస్తామన్నారు. టిక్కెట్లను డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. కనకదుర్గమ్మ. ఓఆర్‌జి నందు టిక్కెట్లు బుక్‌చేసుకోవాలన్నారు.

# కొత్త ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు శిక్షణ

## 28 నుంచి మార్చి 12 వరకు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా నియమితులైన ఉపాధ్యా యులకు పాఠశాల విద్యా శాఖ తరఫున శిక్షణ ఇవ్వనున్నారు. ఎస్‌జీటీలతోపాటు, స్కూల్ అసిస్టెంట్, పండిట్స్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు 3 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. డీఎస్సీ-2024లో నియమితులైన వారికి ఈ శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 28 నుంచి శిక్షణను ప్రారంభించ నున్నారు. ముందుగా ఈ నెల 27 నుంచి శిక్షణను ప్రారంభించాలని భావించినప్పటికీ.. 27న రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ ఉన్న నేపథ్యంలో దానిని కాస్త 28 నుంచి ప్రారంభించాలని షెడ్యూల్‌లో మార్పులు చేశారు. రాష్ట్రంలోని ఎస్‌జీ టీలకు ఈ నెల 28 మార్చి 1, 3 తేదీల్లో శిక్షణ నిర్వహించనున్నారు. మార్చి 4 నుంచి 6 వరకు స్కూల్ అసిస్టెంట్స్(ఎస్‌ఏ), పండిట్స్‌కి శిక్షణ ఇవ్వనున్నారు. మార్చి 10 నుంచి 12 వరకు స్పెషల్ ఎడ్యుకేషననటీచర్లకు శిక్షణ ఇవ్వను న్నారు. 2024 డీఎస్సీ ద్వారా ఎంపికైన 10006 మందికి రాష్ట్ర విద్యాశాఖ బోధన ప్రణాళికలో శిక్షణ ఇవ్వనున్నారు. వారికి శిక్షణ ఇవ్వడానికి జిల్లాల స్థాయిలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్(డీఆర్‌పీ)లను ఎంపికచేసి వారికి హైదరాబాద్‌లో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు, వారిలో 2006, 2008, 2012, 2017 డీఎస్సి పూర్తి చేసినవారు ఉన్నారు. వారందరూ తమ జిల్లాల్లో .. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్త టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఒక్కోబ్యాచ్‌కి 40 నుంచి 45 మంది ఉపాధ్యాయుల చొప్పున ఏర్పాటు చేసి.. జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వ నున్నారు. ఎస్‌జీటీలకు కొత్త జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనుండగా.. స్కూల్ అసిస్టెం ట్(ఎస్‌ఏ)తోపాటు మిగిలినవారికి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకి వెళ్లే ఉపాధ్యాయులందరికి టీఏ/డీఏ సౌకర్యం కల్పించ నున్నా రు. శిక్షణ జరిగే తేదీల్లో ఉపాధ్యాయులకు ఎలాంటి సెలవులు ఇవ్వరాదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**డిఆర్‌పిలకు పాఠశాల విద్యా డైరెక్టర్ నరసింహారెడ్డి సూచనలు**

కొత్తగా నియమితులైన డిఎస్సి-2024 ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి హాజరైన డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలను ఉద్దేశించి డైరెక్టర్ నరసింహారెడ్డి కొన్ని సూచ నలు చేశారు. ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించి ఉంటారని పిల్లలు ఉపాధ్యాయుడు చెప్పిన దేనినైనా నమ్ముతారని అన్నారు.

పరిస్థితులు ఎలా ఉన్నా విద్యార్థిలో ఆలోచనలకు.. ఆలోచనల మార్పునకు దోహదపడే విధంగా ఉపా ధ్యాయులు ఉండాలన్నారు. ఇప్పుడు ఎఫ్‌ఎల్‌ఎన్‌లో భాగంగా విద్యార్థులను ఒక నిమిషంలో ఎన్ని పదాలు చదవగలుగుతారో పరీక్షిస్తున్నారు. కానీ ఉపాధ్యా యులుగా మీరు ఎప్పుడైనా ఒక నిమిషంలో ఎన్ని పదాలు చదవ గలరో పరీక్షించుకున్నారా అని ఆర్‌పీలను డైరెక్టర్ ప్రశ్నించారు. పిల్లలకు ఇచ్చిన పాఠ్య పుస్తకాలు అభ్యాసానికి అనుగుణంగా ఉన్నాయని.. పాఠ్యపుస్తకంలోనే అభ్యాసాల సాధనకు వీలుగా ఉన్నాయని.. దాంతోపాటు అదనంగా వర్క్ బుక్స్ అంటే అభ్యాసపత్రాలు సాధన చేద్దాం పేరుతో ఇచ్చారు. ఈ రెండింటిని సమన్వ యం చేసుకొని బోధించేలా ఉపాధ్యాయుల కొరకు హ్యాండ్‌బుక్స్ కూడా ఇచ్చామని అన్నారు. మూడింటిని సమన్వయం చేసుకుంటూ బోధన కొనసాగిస్తే పిల్లలు తప్పకుండా చదవడం.. రాయడం నేర్చుకుంటారని అన్నారు. పిల్లలు పాఠశాలకు రాకముందే మాట్లాడటం నేర్చుకుని ఉంటారు. కాబట్టి వారికి బడికి వచ్చాక చదవ డం. రాయడం నేర్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. అందుకొరకు సాంకేతికను కూడా ఉపయోగించి బోధన చేయాలని నరసింహారెడ్డి సూచించారు.

# బిట్‌కాయిన్ పేరుతో మోసం..

**చెన్నైలో నిందితుని అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు**

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్, హైదరా బాద్‌లోని బాధితుడు (35) బిట్‌కాయిన్ ఇండియా సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బిట్‌కాయిన్ ఇండియా వాలెట్ ఎక్స్ఛేంజ్ ద్వారా మోస పో యానని పేర్కొన్నాడు. బాధితుడు బిట్‌కాయిన్ ఇండియా నుండి రూ. 8,49,585 విలువైన క్రిప్టోకరెన్సీ 256416 క్యాటీని కొనుగోలు చేశాడు. అయితే కొన్ని తెలియనికారణాల వల్ల బాధితుడి ఖాతాను సస్పెండ్ చేసి, సమీక్షలో ఉందని పేర్కొంటూ, బాధితుడి ఖాతాను రద్దుచేసి/బ్లాక్‌చేశాడు. ఆ తరువాత బాధితుడు తన ఖాతాలోకి లాగిన్ అవ్వగలిగాడు కానీ అతను తన ఖాతా బ్యాలెన్స్ పోర్ట్ ఫోలియోను తనిఖీ చేసినప్పుడు అది సున్నా, గడువు ముగిసినట్లు కనిపించింది. బాధితుడు వెంటనే ఇ మెయిల్ ద్వారా బిట్ కాయిన్ ఇండియా వాలెట్ మద్దతును సంప్రదిస్తే మోసగాడు నిర్వహణ రుసుం పేరిట అతని మొత్తం నిధులను దోచుకున్నాడు. కాగా హైదరా బాద్‌లోని సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. నిందితుడు రామ కృష్ణారెడ్డి తన సోదరుడితో కలిసి భారతదేశ మంతటా అమాయక క్రిప్టోకరెన్సీ వ్యాపారులను మోసం చేయడానికి ప్రణాళికను రూపొం దించారు. అందులో భాగంగానే వారు బిట్‌కాయిన్ ఇండియా సాఫ్ట్‌వేర్ సర్వీ సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని ప్రారంభించి, 'క్రిప్టోకరెన్సీ అప్లికేషన్ బిట్‌కాయిన్ ఇండియా వాలెట్ ఎక్స్ఛేంజ్' వెబ్‌సైట్‌ను సృష్టించారు. ఈ కేసు లో ఫిర్యాదుదారుడిని మోసం చేసిన నిందితుడు రామకృష్ణారెడ్డిని హైదరా బాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చెన్నైలోని అన్నానగర్‌లో అరెస్టు చేశారు.



## ఏపీఈపీడీసీఎల్‌కు స్వానిటీ సాంకేతిక సహకారం



66వ వార్డు కొత్త గాజువాకలో హజరత్ బాబా సయద్ మధీనాశ అలియా (రా) 68వ వార్షికోత్సవం సందర్భంగా ముసిలిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి గారు, మొహమ్మద్ గౌస్, షౌకత్ ఆలీ, ముసిలిం సోదరులు



## ఎమ్మెల్సీ అభ్యర్థికి అధిక మెజారిటీనివ్వాలి

భీమిలి పార్టీ శ్రేణులకు గంటా రవితేజ పిలుపు

వివరాలు 8లో..

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 23 ఫిబ్రవరి 2025





# ట్విన్స్‌డే వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### ట్విన్స్ డే వేడుకలో పాల్గొన్న 50 కి పైగా కవలలు

విశాఖపట్నం ఫిబ్రవరి 22: ప్రభాతవార్త

ట్విన్స్ డే సందర్భంగా ఈరోజు డాబా గార్డెన్స్ వద్ద ప్రముఖ హొటల్ జరిగిన వేడుకలలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న సుమారు 50కి పైగా కవలలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఒకే రూపంతో ఇద్దరు మనుషులు ఉండడం, ఒకసారి ఇంతమంది కవలలును చూడటం చాలా సంతోషంగా వుందని అన్నారు. కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసిన విశాఖపట్నం చెందిన రామ్ లక్ష్మణ్ ,సోంపేటకు చెందిన రామరాజు లక్ష్మరాజు ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అభినందించారు . అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఉన్నత ఆలోచనలతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పెద్దలు శ్రీ నాగరాజు గారు, త్రివేణి గారు, సునీల్ గారు, రామకృష్ణ గారు , అధిక సంఖ్యలో కవలలు పాల్గొన్నారు...



# మిస్సింగ్ కేసుల్లో.. మిస్టరీ.. హత్యలు..!



- విశాఖ వేదికగా అదృశ్యం కేసుల్లో హత్య సంఘటనలు
- కోకొల్లలు గా ఘటనలు
- వందలకు పైగా ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు?
- ముందు అదృశ్యం,తర్వాత హత్య గా మారుతున్న కేసులు ఎన్నో..!
- ఇన్వెస్టిగేషన్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసులు
- ఆనందపురం పోలీసుస్టేషన్ ఉదాహరణ..!
- ముందంజలో నార్త్ సబ్ డివిజన్..!
- పోలీసు బాస్ దృష్టి పెట్టిన అధికారల్లో షరా మామూలే..!



విశాఖ క్రైం : ఫిబ్రవరి22 ప్రభాత వార్త

విశాఖలో మిస్సింగ్ కేసులు సంఖ్య పెరుగుతూ ఉంది. నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఈ కేసులు నమోదు అవుతున్నాయి. ఇందులో కొన్ని కేసులు మాత్రమే పరిష్కారం అవుతున్నాయి. చాలా కేసులు పెండింగ్లో ఉంటున్నాయి. పోలీసుల విచారణలో జాప్యం,నిర్లక్ష్యం వల్ల పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. ఇందులో చాలా కేసులు సంచలన మిస్టరీగానే ఉన్నాయి. కొన్ని కేసులలో పోలీసులు వేగంగా స్పందించి ఆ కేసులను ఛేదిస్తున్నారు. మరొకని కేసులకు అతీగతి లేకుండా పోతుంది. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉండిపోతున్నాయి. విచారణ అధికారులు మారుతున్న పెండింగ్ కేసులు అలాగే ఉంటున్నాయి. అయితే కొంతమంది మిస్సింగ్ కేసులకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. నగరంలో ఇలా ఫిర్యాదులు చేయని కేసులు ఎన్నో ఉన్నాయి.కుటుంబ పరువు ప్రతిష్టల దృష్ట్యా, హార్దిక్రమైన పరిస్థితులు దృష్ట్యా,వేరే ఇతర కారణాల వలన కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. పోలీసులకు వస్తున్న ఫిర్యాదుల సంఖ్య వందలలో ఉన్నప్పటికీ పరిష్కారం అయ్యేవి పదులలోనే ఉంటున్నాయి. పోలీసులు ఈ కేసులను సీరియస్ గా తీసుకొని విచారిస్తే త్వరిత గతిన మిస్సింగ్ కేసుల చేదన త్వరగా పూర్తి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

**పెరుగుతున్న మిస్సింగ్ కేసుల సంఖ్య..!**

నగరం నేరాలకు నిలయంగా మారింది.ప్రతిరోజు ఏదో చోట నేరం జరగడం సర్వసాధారణమైపోయింది. ఇందులో పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసులు కొన్ని ఉంటే నమోదు కాని కేసులు మరెన్నో ఉన్నాయి. ఇందులో దొంగతనాలు, దోపిడీలు, కొట్లాటలు, ఆత్మహత్యలు, హత్యలు, మిస్సింగ్ కేసులు ఇలా ఎన్నో ఉన్నాయి. వీటిలో కొన్ని కేసులు మాత్రమే పోలీసులు వరకు వస్తున్నాయి. మిగతా కేసులు పోలీసుల స్టేషన్ల చుట్టూ రావడం లేదు. ప్రస్తుతం నగరంలో హత్యలు, ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల

- వార్త 8లో..

# యూట్యూబర్ నాని అరెస్టు..

- రిల్స్ చేసి అడ్డగా బుక్కైన నాని
- బెట్టింగ్ లపై సోషల్ మీడియాలో వ్యాపారం!
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు
- రిమాండ్ కి తరలింపు




విశాఖ క్రైం : ఫిబ్రవరి22 ప్రభాత వార్త

ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లు కుటుంబాలను బలితీసుకుంటున్నాయి. యువకులతోపాటు ఉద్యోగులు, పోలీసులు వాటి బారినపడుతున్నారు. అదేపనిగా బెట్టింగ్ చేస్తూ ఆన్ లైన్ గేమ్స్ ఆడుతూ ఉన్నదంతా పోగొట్టుకుంటున్నారు. తద్వారా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నారు. ఈ బెట్టింగ్ యాప్ లతో డబ్బులు పోగొట్టుకున్నవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఇటీవలి కాలంలో యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, ఇతర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వీడియోలు పెడుతూ ఫేమస్ అయిన వారు.. డబ్బుకోసం కక్కుర్తిపడి బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తూ అమాయకపు యువకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అయితే, కొద్దికాలంగా ఇలాంటి వారి ఆటలను ఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి సజ్జనార్ ట్విటర్ ద్వారా అరికడుతున్నారు. సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ద్వారా బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు. యూట్యూబ్ ఛానెల్ ద్వారా వీడియోలు పోస్టుచేస్తూ లోకల్ బాయ్ గా, ఫిషర్ మెన్ గా పాపులర్ అయిన నాని బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న వీడియోను సజ్జనార్ షేర్ చేశారు.ఇన్ స్టాగ్రామ్,ఫేస్ బుక్, యూట్యూబ్ లో ఫిషర్ మ్యాన్ గా నాని అనే వ్యక్తికి మంచి ఫాలోయింగ్ ఉంది. అతన్ని ఫాలో అయ్యే నెటిజన్ల సంఖ్య లక్షల్లో ఉంటుంది. తనకున్న ఫాలోయింగ్ ను సొమ్ముచేసుకునేందుకు అతను ఇటీవల కాలంలో బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్నాడు. ఆ వీడియోను సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసి బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్లు ఆపండి అంటూ సూచించారు. సోషల్ మీడియా సోషల్ మీడియాలో, మేం ఏం చేసిన నడుస్తుందనే భ్రమలో ఉండకండి. చట్టప్రకారం మీకు శిక్షలు తప్పవని గుర్తుంచుకోండి అంటూ హెచ్చరించారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. లోకల్ బాయ్ యూట్యూబర్ నాని అనేకమంది పిర్యాదులు చేయడం తో సైబర్ క్రైం పోలీసులు యూట్యూబర్ నాని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.నాని పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నారు.

# కేసుల చేధనలో ప్రతిభ కనబరుస్తున్న పోలీస్ అధికారులు

### 300 మందికి సిపి రివార్డులు అందజేసిన సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కేసుల చేధనలో ప్రతిభ కనబరుస్తున్న పోలీస్ అధికారులను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ కొనియాడారు. నమోదైన కేసులను నిర్దిష్ట సమయంలో పరిష్కరిస్తున్న అధికారులను కొనియాడారు.సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందించిన సేవల యందు ప్రతిభను గుర్తిస్తూ, ఉన్నతాధికారుల సమక్షంలో 300 మందికి సిపి రివార్డులను అందజేశారు. శనివారం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి క్రైమ్ రివ్యూ మీటింగ్ లో గత నెల 26 నుండి ఈ నెల 21 వరకూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 300 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ,నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో,చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో,సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 300 మంది హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించాలని అభిలాషించారు. విశాఖ నగరంలో ముందెన్నడూ లేని విధంగా స్వయంగా సిపి తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ సిపి డా.శంఖబ్రత బాగ్చికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఎ.పి.ఎం.ఇ.ఎస్.ఎ విశాఖ జీవీఎంసీ ప్రధాన కార్యదర్శిగా ఇరుసుమళ్ల అప్పలరాజు.



విశాఖపట్నం ఫిబ్రవరి 22: ప్రభాతవార్త

మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ విశాఖ జీవీఎంసీ విభాగానికి ప్రధాన కార్యదర్శిగా జీవీఎంసీ ఇన్చార్జ్ క్రీడా సంచాలకులు (స్పోర్ట్స్ డైరెక్టర్) ఇరుసుమళ్ళ అప్పలరాజును జివిఎంసి ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎ.పి.ఎం.ఇ.ఎస్.ఎ జీవీఎంసీ రాష్ట్ర కోశాధికారి ఎం.రవి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఫిబ్రవరి 21 శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ విశాఖ జివిఎంసి కార్యవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధాన కార్యదర్శిగా ఇరుసుమళ్ళ అప్పలరాజును ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, జెమ్స్ అధ్యక్షులు అప్పలనాయుడు, జీవీఎంసీ అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సన్యాసిరావు (సన్నీ) తో కలిపిన త్రిసభ్య కమిటీ, జీవీఎంసీ ఉద్యోగులు, ఈసీ సభ్యులతో అలాగే రాష్ట్ర

తరువాయి 8లో..

# స్వదేశీ కళారూపాలతో ఆర్కిటెక్చర్‌కు స్ఫూర్తి

### ఉత్తరాంధ్ర కళలపై గీతం విద్యార్థుల అధ్యయనం

విశాఖపట్నం ఫిబ్రవరి 22: ప్రభాతవార్త

ఆర్కిటెక్చర్ నైపుణ్యాలకు సంప్రదాయ కళల నుంచి స్ఫూర్తి పొందితే ఆ అనుభవం వృత్తిలో మరింతగా రాణించడానికి ఉపయోగపడగలదన్న భావనతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సరికొత్త కార్యక్రమాన్ని రూపొందించింది.వాస్తు శాస్త్రం వంటివి పరిశీలించడానికి ప్రాచీన దేవాలయాలు, అధునాతన కట్టడాలను గురించి తెలుసుకోవడానికి ఇతర దేశాల సందర్శనకు వెళ్ళే ఆర్కిటెక్చర్ విద్యార్థులకు విభిన్నమైన కళలను అధ్యయనం చేసే అవకాశం కల్పించింది. ప్రకృతి సిద్ధమైన ఉత్పత్తులను ఉపయోగిస్తూ సంప్రదాయ పద్ధతిలో బొమ్మలతయారీతో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన ఏటికొప్పాక కళాకారులను,



ఖద్దరు తయారీలో పేరుగాంచిన పొందూరు నేత కళాకారులను, తీరప్రాంతంలో నివశిస్తూ వాతావరణాన్ని తట్టుకు నిలిచే గృహలనిర్మాణంలో ఆరితేరిన మత్స్య కారులను స్వయంగా కలసి వారి సంపరదాయ కళారూపాల గొప్పదనాన్ని తెలుసుకోవడానికి వీలుగా ఉత్తరాంధ్ర అధ్యయన యాత్రను గీతం నిర్వహించింది. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తొలి సంవత్సరం విద్యార్థులు, అసోసియేట్ ప్రొఫెసర్ రవీంద్ర పాట్నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ హేమ గుడ్ల, అతిథి అధ్యాపకులు జస్వంత్, జ్యోతి మిశ్రా మార్గదర్శకత్వంలో ఉత్తరాంధ్ర లోని పలు స్వదేశీ గ్రామాలు, శిల్ప కళలను పరిశీలించారు. . బేసిక్ డిజైన్ మరియు విజువల్ ఆర్ట్స్-%××%లో భాగంగా నిర్వహించిన ఈ అధ్యయనం, వృత్తిపరమైన స్థలాల నిర్మాణ విధానాలను, ఆయా గ్రామాలలోని జీవన శైలి అనుగుణంగా అవి ఎలా రూపుదిద్దుకుంటాయో అర్థం చేసుకోవడమే లక్ష్యంగా సాగింది. ఈ క్రమంలో నర్సీపట్నం

తరువాయి 8లో..

## మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, విశాఖపట్నం నిర్వహించిన డ్రైవ్ ద్వారా 25 మంది విద్యార్థులకు ప్లేస్మెంట్



విశాఖపట్నం ఫిబ్రవరి 22: ప్రభాతవార్త

"మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, ద్వారకనగర్లో శనివారంనాడు నిర్వహించిన కాంపస్ డ్రైవ్ ద్వారా 25 మంది విద్యార్థులు ప్లేస్మెంట్స్కు ఎంపికయ్యారు" అని మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ శ్రీ వరదా రవి కుమార్ చెప్పారు. అప్లికేషన్ డెవలప్మెంట్& డిప్లాయ్మెంట్ టెక్నాలజీలో ప్రముఖ కంపెనీలలో ఒకటైన యలమంచిలి సాఫ్ట్వేర్ ఎక్స్పోర్ట్స్, విశాఖపట్నంతో దేవోప్లాస్ ఇంజనీర్, సాఫ్ట్వేర్ డెవలపర్ మరియు సిస్టమ్ ఇంజనీర్ వంటి బహుళ ఉద్యోగాల కోసం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు

తరువాయి 8లో..

## ఏపీఈపీడీసీఎల్ కు స్వానిటీ సాంకేతిక సహకారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 22: ప్రభాతవార్త

ఏపీఈపీడీసీఎల్ లో అమలు చేస్తున్న పథకాలకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని తీసుకొనేందుకు స్వానిటీ ఇనిషియేటివ్ తో ఒప్పందం కుదుర్చుకొంది. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సమక్షంలో సంస్థ ఎనర్జీ కన్సర్వేషన్ విభాగం సీజీఎం జె.శ్రీనివాసరావు సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో స్వానిటీ ఇనిషియేటివ్ సంస్థ ట్రస్టీ ఉమ బట్టాచార్య ఎంఓయూ పై సంతకాలు చేశారు. ఏపీఈపీడీసీఎల్ లో అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, ఫీడర్ స్థాయిలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్లు, డిస్ట్రిబ్యూటెడ్ బ్యాటరీ స్టోరేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని ఉచితంగా అందించేందుకు అమెరికా కు చెందిన స్వానిటీ ఇనిషియేటివ్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ సంస్థ ఓపెన్ యాక్సెస్ విధానం వలన ఈపీడీసీఎల్ ఆదాయంపై కలిగే ఆర్థిక ప్రభావాన్ని అధ్యయనం చేయడం, సంస్థ ఆర్థిక నష్టాలను తగ్గించడం, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దీర్ఘకాళిక ప్రణాళికలను రూపొందించడమే కాకుండా విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించనుంది.

## ఎమ్మెల్సీ అభ్యర్థికి అధిక మెజారిటీనివ్వాలి

### భీమిలి పార్టీ శ్రేణులకు గంటా రవితేజ పిలుపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22: ప్రభాతవార్త

పార్టీకి కంచు కోటైన భీమిలి నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు అధిక మెజారిటీ అందివ్వాలని టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ పిలుపునిచ్చారు. ఈనెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహరచన కోసం ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయం లో శనివారం పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి టీడీపీ అంటే పార్టీ కార్యక్రమాల అమలులో ముందుంటుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో 92,401 ఓట్ల మెజారిటీ సాధించడానికి, ఇటీవలి సభ్యత్వాల నమోదులో లక్ష మార్కు దాటడానికి కార్యకర్తల కృషి, పట్టుదల ప్రధాన కారణమని ప్రశంసించారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో హైస్కూల్స్ లో విస్తృత ప్రచారం చేపట్టి ఓటర్లను నేరుగా కలుసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి రఘువర్మను ఈనెల 27 న జరిగే ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు అన్నపూర్ణేశ్వరరావు, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, పార్టీ నాయకులు డి.ఎ.ఎన్.రాజు, అనీల్ ప్రసాద్, మొల్లి లక్ష్మణ్, ఎం.సోంబాబు, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర, పాసి త్రినాథ్, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎ.పి.ఎం.ఇ.ఎస్.ఎ విశాఖ జీవీఎంసీ ప్రధాన కార్యదర్శిగా ఇరుసుమళ్ల అప్పలరాజు.

(7వ పేజీ నుంచి తరువాయి)

కోశాధికారి రవి, కార్యదర్శి రాజేష్ సమక్షంలో ఈ ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ను అపహాస్యం చేసి జీవీఎంసీ ఉద్యోగులను, రాష్ట్ర నాయకులను కించపరిచిన బిర్లంగి శంకర్ ను ప్రధాన కార్యదర్శి హోదా నుండి తొలగించిన కారణంగా ఏ పి ఎం ఈ ఎస్ ఏ "వి"శాఖ జీవీఎంసీ ప్రధాన కార్యదర్శి హోదా ఎంపిక శుక్రవారం ఏ పి ఎం ఈ ఎస్ ఏ "వి"శాఖ ప్రత్యేక సమావేశము నిర్వహించి ఆ స్థానంలో జీవీఎంసీ ఇన్చార్జ్ క్రీడా సంచాలకులు ఇరుసుమళ్ళ అప్పలరాజును ఎంపిక చేయడం జరిగినదని ఏ పి ఎం ఈ ఎస్ ఏ, జీవిఎంసి రాష్ట్ర కోశాధికారి ఎమ్.రవి తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ఇన్చార్జ్ క్రీడా సంచాలకులు అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకుల సలహాలు, సూచనలతో తన బాధ్యతను నిర్వర్తిస్తానని, జీవీఎంసీలో అన్ని క్యాడర్ల ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నాయకులతో శక్తి వంచన లేకుండా పని చేస్తానని, అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ విశాఖ జివిఎంసి విభాగానికి ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేసిన తన తోటి ఉద్యోగులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ విశాఖ జీవీఎంసీ రాష్ట్ర నాయకులు, ఈసీ సభ్యులు, మినిస్టీరియల్ జీవీఎంసీ సంఘాల ప్రతినిధులు, మహిళా సభ్యులు, టాక్స్ కలెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, డఫేదార్లు, డ్రైవర్లు,పిహెచ్ మేస్త్రీలు, పిహెచ్ వర్కర్లు, మజ్దూర్లు తదితరులు హాజరయ్యారు.

## స్వదేశీ కళారూపాలతో ఆర్కిటెక్చర్‌కు స్ఫూర్తి

(7వ పేజీ నుంచి తరువాయి)

రోడ్డుకు సమీపంలోని ఏటికొప్పాక గ్రామాన్ని సందర్శించిన విద్యార్థులు, అక్కడి ప్రఖ్యాత చెక్కబొమ్మల తయారీ ప్రక్రియను పరిశీలించారు. ప్రకృతి రంగులతో, సేంద్రీయ పదార్థాలతో తయారయ్యే ఈ కళాకృతులు స్థానిక శిల్పుల సంప్రదాయ జ్ఞానాన్ని పరిశీలించారు. అలాగే జాజువనిపాలెం గ్రామాన్ని సందర్శించి, అక్కడి కుండల తయారీ ప్రక్రియను అధ్యయనం చేశారు. శ్రీకాకుళం జిల్లా బుడితి, పొందూరు గ్రామాలను పరిశీలించారు. బుడితిలో శిల్పులు లోహ శిల్పాలను రూపొందించే విధానాన్ని నేర్చుకోగా, పొందూరులో ఖాదీ నూలు వృత్తి ప్రాముఖ్యతను పరిశీలించారు. ముడి పదార్థాల ఎంపిక నుండి తుది ఉత్పత్తి రూపకల్పన వరకు, ప్రతి దశను గమనిస్తూ, శిల్పుల పని స్థలాలు వారి ఇళ్లతో ఏ విధంగా అనుసంధానమై ఉంటాయో అర్థం చేసుకున్నారు. చేపలపాడ, కపులుప్పాడ సమీపంలోని కళాగ్రామాన్ని సందర్శించారు. చెపలుపాడలో మత్స్యకారుల జీవన విధానాన్ని పరిశీలిస్తూ, సముద్ర తీర ప్రాంత జీవన సౌకర్యాలు, వాస్తు నిర్మాణాలను గమనించారు. కళాగ్రామంలో కళాకారుల సృజనాత్మక పనితీరును అధ్యయనం చేశారు. ఈ అనుభవాత్మక అధ్యయనం ద్వారా విద్యార్థులు స్వదేశీ సంప్రదాయాలకు దగ్గరయ్యే అవకాశం పొందారని అలాగే . ఈ పరిశోధన భవిష్యత్‌లో శిల్ప సంపదను పరిరక్షించే బాధ్యతాయుతమైన వాస్తుశిల్పులుగా విద్యార్థులు ఎదగడానికి వారిలో అవగాహనను పెంచిందని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ విభూతి సచ్‌దేవ్ పేర్కొన్నారు.

## మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, విశాఖపట్నం నిర్వహించిన డ్రైవ్ ద్వారా 25 మంది విద్యార్థులకు ప్లేస్మెంట్

(7వ పేజీ నుంచి తరువాయి)

ఆయన తెలిపారు. " సి, పైథాన్, ఎడబ్ల్యుఎస్, డివోప్స్, ఆపరేటింగ్ సిస్టమ్స్, సిసిఎన్ఎ, సిసిఎన్పి మరియు హార్డ్వేర్ నాలెడ్జ్ లలో మంచి నైపుణ్యం కలిగిన సుమారు 275 B.టెక్ (ఫ్రెషర్లు/గ్రాడ్యుయేట్లు క్యాంపస్ డ్రైవ్లో పాల్గొనగా, 25 మంది అభ్యర్థులను ప్లేస్మెంట్కు ఎంపిక చేశారు "అని సెంట్రల్ మేనేజర్ తెలిపారు. అయితే, 18 జనవరి 2025న మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, భర్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం తో నిర్వహించిన కాంపస్ డ్రైవ్లో 35 మంది సిఎస్ఇ విద్యార్థులు ప్లేస్మెంట్ను సాధించారు అని ఆయన గుర్తుచేశారు. ఈ కాంపస్ డ్రైవ్ మరియు జాబ్ ఫెయిర్లు ప్రతి నెలా ప్రముఖ కంపెనీలతో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. "మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ మార్కెట్లో ప్రస్తుత ట్రెండ్ ఉన్న కోర్సులను అందించడం మీద దృష్టి పెడుతుంది" అని ఆయన వెల్లడించారు. మిలీనియం డేటా సైన్స్, ఎడబ్ల్యుఎస్, డెవొప్స్ మరియు ఫుల్ స్టాక్ వంటి మార్కెట్లో అధిక డిమాండ్ కలిగి ఉన్న ట్రెండింగ్ కోర్సులను పరిశ్రమలో గొప్ప అనుభవజ్ఞుల అధ్యాపకుల ద్వారా అందిస్తోంది, ఆయన ప్రచారం చేశారు. "ఉద్యోగ కాంపస్ డ్రైవ్ మార్చ్ నెల తొలి వారంలో నిర్వహించబడుతుంది" అని హెచ్ఆర్ మేనేజర్ దివ్యశ్రీ బి అన్నారు. "యలమంచిలి సాఫ్ట్వేర్ ఎక్స్పోర్ట్స్, విశాఖపట్నంలో మంచి కెరీర్ అవకాశాలను కలిగి ఉన్న ప్రముఖ ఐటీ & బిజినెస్ సొల్యూషన్స్ ప్రొవైడర్" అని హెచ్ఆర్ రిక్రూటర్ ప్రిన్స్ ఫిలిప్స్ పేర్కొన్నారు. ఈమె ఎడబ్ల్యుఎస్ మరియు డెవలెప్మెంట్ కోర్సులు మంచి కెరీర్ అవకాశాలను కలిగి ఉంటాయని అభిప్రాయపడ్డారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అనేక సాఫ్ట్వేర్ కోర్సులకు మంచి శిక్షణ కేంద్రంగా గుర్తింపు పొందిన సంస్థగా వ్యాఖ్యానించారు మరియు కాంపస్ డ్రైవ్ నిర్వహించినందుకు మేనేజ్మెంట్కు ప్రశంసించారు. తర్వాత, రెండువర్గాల మేనేజర్లు అన్ని ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. యలమంచిలి సాఫ్ట్వేర్ ఎక్స్పోర్ట్స్ నుండి హెచ్ఆర్ అసిస్టెంట్ శ్రీ హరీష్ కుమార్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి వత్సల్య సాయి మరియు మిల్లీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ నుండి హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ శ్రీ హెచ్ఆర్ సాగర్ మరియు ఇతరులు కాంపస్ డ్రైవ్లో పాల్గొన్నారు.

## గాజువాక వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలిగా పల్లా చినతల్లి



గాజువాక,ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త):

గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ మహిళా అధ్యక్షురాలుగా మాజీ డీసీసీఎంఎస్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ పల్లా చిన్న తల్లిని నియమించిన సందర్భంగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని,గాజువాక నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డిని శనివారం గాజువాక లోని వారినివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి లతో పాటు నియోజకవర్గం మహిళలు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలిపారు. మరిన్నిఉన్నతపదవులుఅదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళ నేతలు రోజా రాణి,కల్యాణ,లక్ష్మి,కనకలక్ష్మి, దుర్గమ్మ,లావణ్య,అన్నపూర్ణ,జిత్తులక్ష్మి,ఈశ్వరి,స్వాతి,సూర్య,ఉమ,సోనీరీనా,రామలక్ష్మి,శ్రీదేవి,భవాని తదితరులు పాల్గొన్నారు.

### బి పి ఎం ఎస్ నేత ఆర్ కే మిత్రా కు ఘన సత్కారం

జీవీఎంసీ నాగపూర్ లో జరిగిన త్రై వార్షిక సమావేశంలో బి పి ఎం ఎస్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన ఆర్ కే మిత్రా మొదటిసారి విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా శనివారం 104 బ్లాక్లో గల బి ఎం ఎస్ జిల్లా కార్యాలయం నందు బి ఎస్ ఎస్ ఎం ఎస్ జనరల్ సెక్రెటరీ రాజేష్ ఆధ్వర్యంలో స్వాగత,సత్కార కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బి పి ఎం ఎస్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఆర్ కే మిత్రా , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పుల్లా విద్యాసాగర్ , స్టేట్ జనరల్ సెక్రటరీ ఎం వి ఎస్ నాయుడు, ట్రెజరర్ లాలం ప్రసాద్, జి ఎస్ సి మజ్దూర్ సంఘ్ గౌరవ అధ్యక్షులు దేవుడు నాయుడు, ఫెడరేషన్ సి ఇ సి మెంబర్ సత్య శ్రీనివాస్ , జిల్లా వైస్ ప్రెసిడెంట్ చింతాడ రమణ, ఉద్యోగ్ నేవల్ కమాండ్ వివిధ యూనిట్ల జనరల్ సెక్రెటరీలు, వర్క్స్ కమిటీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో ప్రారంభమైన పశువుల వారపు సంత



పద్మనాభం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

మండలంలో మద్దిగ్రామంలో అయ్యప్ప స్వామి, సాగరదుర్గ అమ్మవారి ఆలయాల సమీపంలో నిర్వాహకులు బి.అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం పశువుల వారపు సంత ప్రారంభమైంది.ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి తీసుకొచ్చిన పశువులు, మేకలు,గొర్రెలు, క్రయవిక్రయాలు జరిగాయి. అలాగే ఈ సంత ఏర్పాటు చేయడం అభినందనీయమని రైతులు, వ్యాపారులు అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసుల్లో మిస్టరీ హత్యలు..!

(7వ పేజీ నుంచి తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన బెంగాల్ విద్యార్థిని రీతు సాహ మృతి కేసు కూడా ఇటువంటిదే. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనేది రొటీన్ మాట.కానీ ఆ చట్టమే సరిగా పనిచేయకుండా పక్కదారి పడితే పర్యవసానం ఎలా ఉంటదన్నది ఫోర్త్ టౌన్ పోలీసులు రీతూ సహా కేసులో వ్యవహరించిన తీరును బట్టి తెలుస్తుంది.చివరకు బెంగాల్ సిఐడి కూడా రంగంలోకి దిగి విశాఖ పోలీసులతో తప్పనట్లు తమ విచారణలో నేరుగా ఇప్పుడు ఉన్న సీపీ అప్పుడు విచారణాధికారి గా ఉన్న పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తేల్చేశారు. ఈ మేరకు ఇద్దరు ఐపీఎస్ అధికారులను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. మొన్ననే పెందుర్తి లో మిస్ అయిన వ్యక్తి ఆనందపురంలో మిస్సింగ్ కేసు నోమోదై చివరకి భీమిలీ లో హత్యకు గురవడం జరిగింది.అలాగే నరవ ప్రాంతంలో కూడా ఇదే తరహాలో హత్య జరిగింది. అయితే విశాఖలో క్రైమ్ కథ ఇక్కడతో ఆగిపోలేదు. నేరాలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి.ఇందులో ముఖ్యంగా మిస్సింగ్ కేసులు సంఖ్య పెరుగుతూ ఉంది.రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి.

**మిస్సింగ్ అవుతున్న వారిలో మహిళలే ఎక్కువ..!**

నగరంలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన మిస్సింగ్ కేసులలో ఎక్కువగా మహిళలే ఉండటం విశేషం.అదృశ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు చాలా కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయి. పోలీసుల రికార్డుల్లో నమోదు అవుతున్న కేసుల కంటే అసలు పోలీసు దృష్టికి రానివి ఎన్నో ఉన్నట్టు కూడా సమాచారం. మారుమూల గ్రామాల్లో యువతీ యువకుల అదృశ్యాల గురించి ఫిర్యాదు చేయడానికి కుటుంబ సభ్యులే వెనుకంజ వేస్తున్నారు. ముఖ్యంగా కుటుంబ గౌరవప్రతిష్టలకు భంగం వాటిల్లుతున్నదని పక్కింటివారికి కూడా తెలియకుండా జాగ్రత్తపడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి.పోయిన యువతి తిరిగి వచ్చినా వివాహం, తదితర విషయాల్లో సమస్యలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు. ఇలా ఎన్నో కేసులు నమోదు కావడం లేదు.అయితే నమోదు అయిన కేసులను కూడా పోలీసులు పెద్దగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనుల ఒత్తిడి, ప్రాధాన్యతల దృష్ట్యా వీటి వైపు దృష్టిసారించలేకపోతున్నారు.

**పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి..**

అదృశ్యమైన వ్యక్తికి సంబంధించిన వారసత్వపు హక్కుల ధృవీకరణ పత్రం రాదు. పింఛన్ లాంటి అవకాశాలు అంత సులభం కాదు.ఏడు సంవత్సరాలు ఎదురుచూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత ఆచూకీ దొరకకపోతే అప్పుడు ఆయన మరణించినట్లుగా భావించి పింఛన్, ఇతర సౌకర్యాలు వారసత్వం కుటుంబ సభ్యులకు కల్పిస్తుంది.ఈ విషయంలో శ్రద్ధ చూపాలి. అవసరం అనుకుంటే చట్టానికి మార్పులు చేయాలి.పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కనిపించక అనేక కుటుంబల్లో కన్నీళ్లు..!**

అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు అటు సైబర్ నేరాలతో పాటు రౌడీ షీటర్ల అలజడులు వీటన్నింటిని మించి విఐపిల భద్రతలాంటివి పెరగడంతో వీటిపై అంత శ్రద్ధచూపలేకపోతున్నారు.అందుకే ఎన్నో కేసులు అపరిష్కృతంగానే ఉండిపోతున్నాయి. ఎవరైనా విఐపిలో,వారి కుటుంబ సభ్యులో అదృశ్యమైనప్పుడు మాత్రం కొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కన్పించినా ఫలితాలు రావడం లేదు.ఇలా ఎన్నో కేసులు మిస్టరీగానే మిగిలిపోతున్నాయి.ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధ మాటలకు అందదు. భర్త బతికి ఉన్నాడో లేడో చెప్పలేరు. హిందూ సంప్రదాయం ప్రకారం ఖర్మకాండలు నిర్వహించాలో లేదో తెలియని సందిగ్ధ పరిస్థితి. ముత్తైదువగా ఉండాలో లేదో తెలియని అయోమయం.ఏ శుభకార్యాలకు వెళ్లినా అవమానాలు తప్పవు.ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు. నెలకాదు, ఏళ్ల తరబడి ఆ కుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలాంటిదో చెప్పక్కర్లేదు.

**ఆచూకీ తెలియక నరకయాతన అనుభవిస్తూ..**

దీంతో కొందరు బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొని న్యాయస్థానం కొన్ని కేసుల్లో జోక్యం చేసుకోవడమేకాక అదృశ్యమైన వారిని కోర్టుకు హాజరుపరచాల్సిందని కూడా ఆదేశాలు ఇచ్చిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి.అనారోగ్యం కారణంతోనో, ప్రమాదవశాత్తు లేక, ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది.కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు.

ఆ లోటు పూర్తిగా మరిచిపోకపోయినా మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలు అప్పుడప్పుడు నెమరవేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైపోతే నెలల తరబడి, ఏళ్లతరబడి వారి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం ఎదురుచూపులతో అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. మరికొన్ని కుటుంబాలు గుడులు,గోపురాల చుట్టూ తిరుగుతూ కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని వారిని ఆశ్రయిస్తున్నారు. అదృశ్యమైతున్న వారిలో అధికశాతం మహిళలే ఉండటం ఆందోళన కలిగించే అంశం.

**ఆనందపురం పోలీసు స్టేషన్ ఉదాహరణ..!**

భీమిలీ లో సంచలన రేపిన జ్యోతిష్యుడి హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. ఈనెల 10 తేదీన మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు తమ పని సక్రమంగా చేసి ఉంటే బాధితుడు ప్రాణాలతో ఉండేవాడిని మృతుడు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఫిర్యాదు ఇచ్చిన తర్వాత 10 రోజుల తర్వాత అతి కిరాతకంగా రౌడీషీటర్ చేతి లో హత్యకు గురైడు.ఆనందపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ పై నిఘా పెట్టకుండా దర్జాగా గాలికి వదిలేశారు.కనీసం పిర్యాదు అందిన వెంటనే ఆనందపురం పోలీసులు అతని కాల్ డేటా,లొకేషన్,చుట్టుపక్కల సీసీ కెమెరాలు చూసిన ఈ కేసు చిక్కుముడి ఎప్పుడో విడేది.. పూర్తిగా ఆనందపురం పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్న పై అధికారులు చోద్యం చూస్తూ నవ్వుతూ వదిలేశారు!ఇలా విధి నిర్వహణలో క్రమశిక్షణ లేకపోతే మరెంత క్రైం రేట్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికైనా నగర పోలీసు కమిషనర్ దృష్టి సారించి అధికారుల పనితీరు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

### భార్యకు తీవ్ర గాయాలు





ఆనందపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని గిడిజాల వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆనందపురం పంచాయితి పొడుగుపాలెం గ్రామానికి చెందిన భార్య భర్తలు బంటుబిల్లి లక్ష్మణరావు (45), వరలక్ష్మి(37) ఓ కార్యక్రమం నిమిత్తం గిడిజాల పంచాయితీ దిబ్బడపాలెంలో గల బంధువులు ఇంటికి వెళ్ళారు. అక్కడ నుంచి వారు శనివారం ఉదయం ద్విచక్ర వాహనం తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. కాగా గిడిజాల కాలనీ దగ్గరికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో భార్యా భర్తలిద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ మేరకు వారిని చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న లక్ష్మణరావు మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన వరలక్ష్మి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ప్రమాదంలో కారు, ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జయ్యాయి. కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 24న ఘంటసాల స్వర నీరాజనం

### పోస్టర్ విడుదల చేసిన సీపీ శంఖ బ్రత బాగ్చి

జగదాంబ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఈనెల 24 న జరగనున్న ఘంటసాల స్వర నీరాజనం శీర్షికన జరగనున్న ఘంటసాల సినీ సంగీత విభావరిని విజయవంతం చేయాలని విశాఖ పోలీసు కమీషనర్ శంఖ బ్రత బాగ్చి కోరారు. కార్యక్రమ వివరాలతో రూపొందించిన వాల్ పోస్టర్ ను శనివారం ఉదయం సూర్యా బాగ్ లో సీపీ తన చాంబర్ లో విడుదల చేసి మాట్లాడారు. అనంతరం ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. ఎన్. కె మహంతి, చెన్నా తిరుమలరావులు మాట్లాడుతూ అమర గాయకుడు ఘంటసాల 51 వర్ధంతి ని పురస్కరించుకొని ఈ నెల 24 న సాయంత్రం 6 గంటల నుండి ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో ఘంటసాల స్వర నీరాజనం ఏర్పాటు చేశామన్నారు. సినీ, కళా, సామాజిక సేవా రంగాలకు సేవలందిస్తున్న డా. కంచర్ల అచ్యుత రావును కళా మిత్ర బిరుదు ప్రధానం చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు చిప్పాడ సోమేశ్ సంగీత నిర్వహణలో ఘంటసాల సినీ సంగీత విభావరి ఏర్పాటు చేశామని చెన్నా పేర్కొన్నారు.

## ఏపి ఎం ఈ ఎస్ ఏ విశాఖ ప్రధాన కార్యదర్శిగా ఇరుసుమాలు అప్పలరాజు



ఆరిలోవ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మున్సిపాల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ఏపీ ఎం ఈ ఎస్ ఏ ) విశాఖ ప్రధాన కార్యదర్శిగా జీవీఎంసీ క్రీడా సంచాలకులు (స్పోర్ట్స్ డైరెక్టర్ )ఇరుసుమాలు అప్పలరాజు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ విభాగం లో నిర్వహించిన ఓ సమావేశంలో తొలగించబడిన శంకర్ స్థానంలో ఇరుసుమాల అప్పలరాజును ఎంపిక చేసి నిర్ణయం తీసుకున్నట్లు సంఘ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలరాజు 'జేమ్స్' అధ్యక్షులు అప్పలనాయుడు సంఘం విశాఖ అధ్యక్షులు వి. సన్యాసిరావు (సన్నీ) తదితరులు త్రిసభ్య కమిటీగా ఏర్పడి అధిక సంఖ్యలో హాజరైన జీవీఎంసీ ఉద్యోగులు తీసి సభ్యులతో సంఘం రాష్ట్ర కోశాధికారి రవి కార్యదర్శి రాజేష్ సమక్షంలో ప్రజాస్వామ్య రీతిలో అప్పలరాజు పేరును ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ నేతలు, సీనియర్ల సలహాలు సూచనలతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో రాష్ట్ర నేతల సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేస్తామని సహచర నేతలు తెలిపి అప్పలరాజును ఘనంగా సత్కరించారు.

## పాండ్రంగి దేముడుబాబును పరామర్శించిన వైసీపీ ఇనచార్జ్ చిన్నశ్రీను.

పద్మనాభం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మండలలో పాండ్రంగి గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ సీనియర్ నాయకుడు, పి.ఎ.సి.ఎస్. మాజీ అధ్యక్షుడు ఆర్.ఎస్.దేముడుబాబును శనివారం భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జ్ మజ్జి చిన్నశ్రీను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి ఎలాగుందని ఆయన దేముడుబాబును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు, యూత్ అధ్యక్షుడు సత్యనారాయణ, పి.ఎ.సి.ఎస్.మాజీ చైర్మన్ అముజూరి అప్పారావు,అప్పలరాజు,నారాయణరావు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తులు నుండి చెట్టు కొమ్మను తొలగించి.. ఆరు నెలల శిశువును కాపాడిన వైద్యులు





ఆరిలోవ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఒరిస్సా కు చెందిన ఆరు నెలల శిశువు, తక్కువ రక్త ఆక్సిజన్ స్థాయిలు మరియు చిరాకుతో విషమ స్థితిలో మెడికవర్ హాస్పిటల్స్ లో చేరారు. అయితే తల్లి తన శిశువు చింతపండు గింజను మింగిందని తెలపడంతో పల్మానాలజిస్ట్ డాక్టర్ సుదీర్ తలే అత్యవసర బ్రాంకోస్కోపి నిర్వహించి ఊపిరితిత్తులో చెట్టు కొమ్మ ఉన్నట్లు గుర్తించారు. వ్యాయమార్గం పూర్తిగా అడ్డంకి గా మారిందని తెలుసుకొని వైద్య బృందం పది నిమిషాల్లో బ్రాంకోస్కోపీ బాస్కెట్ను ఉపయోగించి ఆ కొమ్మను విజయవంతంగా తొలగించారు. శాస్త్ర చికిత్స అనంతరం శిశువు చురుకుగా మారడంతో పాటు ఆక్సిజన్ స్థాయిలో మెరుగుపడ్డాయి మరుసటి రోజే ఆ చిన్నారిని డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఇంతటి క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసిన మెడికవర్ వైద్యులను ఆ తల్లితండ్రులు మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## నేరాల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలి

### రివ్యూ మీటింగ్ లో సిపి డాక్టర్ శంఖభ్రత బాగ్చీ వెల్లడి





విశాఖ క్రైం : ఫిబ్రవరి22 ప్రభాత వార్త

నేరాలు తగ్గు ముఖం పట్టేలా తగు చర్యలు తీసుకోవాలని నగర సిపి డాక్టర్ శంఖభ్రత బాగ్చీ తెలిపారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును సిపి పరిశీలించారు.ఈ నెల సమీక్షా సమావేశంలో జి.ఆర్.పి పోలీసులతో చర్చించి రైల్వే స్టేషన్ నందు, స్టేషన్ పరిసర ప్రాంతాలలో గంజాయి ఇతర మాదక ద్రవ్య నివారణతో పాటుగా నగర భద్రతతో పాటుగా రైల్వే స్టేషన్ పరిధిలో భద్రతపై, ఇతర అంశాలపై చర్చించి, పలు ప్రతిపాదనలు చేశారు. ట్రాకింగ్ ఆఫ్ మిస్సింగ్ చిల్డ్రన్ కోసం నూతనముగా ఏర్పాటు చేసిన మిషన్ వాత్సల్య పోర్టల్ ను వివరించి , సదరు పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధానం వివరించి, తగు ఆదేశాలను జారీ చేశారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రివెన్, ఆటోమేటిక్ ఈ చలానింగ్ సిస్టమ్ త్రూ, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ ,సీసీటీవీ కెమెరాస్ పైలట్ ప్రాజెక్టు నగరంలో ఏర్పాటు చేసే దిశగా ఢిల్లీలో జరిగిన ట్రాఫిక్ ఇన్ఫ్రా టెక్ ఎక్స్పో-2024 నకు హాజరైన అధికారులు ఇచ్చిన పీపీటీ వీక్షించి, నగరంలో అత్యాధునిక పోలీసింగ్ కు ఉపయోగపడే పరికరాలను పరిశీలించి, తదుపరి చర్యలపై ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా ఇటీవల మన రాష్ట్రంలో జరిగిన డ్రోన్ ఎక్స్పో కు హాజరైన అధికారులతో చర్చించి నగర పోలీసు శాఖకు అవసరమైన డ్రోన్ల పై చర్చించి, తదుపరి చర్యలకు ఆదేశాలు జారీచేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చించి, పోలీసు అధికారులు పలు న్యాయ సంబంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకున్నారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు.నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్.డి.పి.ఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి ఎన్.డి.పి.ఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు.ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్ లో ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు. సిపి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సిపి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికాయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియ జేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఫిర్యాధులు స్వీకరిస్తున్న తీరు, విచారణ చేసి పరిష్కరిస్తున్న విధానాలపై పలు ముఖ్య కార్యాచరణలను తెలిపి తక్షణమే ఆచరణలో పెట్టాలని తెలిపారు నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు.పొక్సో కేసుల పైన ఆరా తీశారు. నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు.విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్)ను పూర్తిగా లా అండ్ ఆర్డర్, క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగంగా గుర్తించాలని తెలిపారు.సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు. ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు.ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు.పొక్సో కేసుల పైన ఆరా తీశారు.కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా,కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు, సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు. క్రైమ్, ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు.నగర పోలీసు అధికారులు,సిబ్బంది పూర్తి పారదర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా,అధికార దుర్వినియోగానికి పాల్పడినా,అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.ఈ సమావేశంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల,జాయింట్ సిపి(ఇంచార్జ్)డి.సి.పి-2 (ఎల్ అండ్ ఓ) డి.మేరి ప్రశాంతి,డి.సి.పి(క్రైమ్స్) కే.లతా మాధురి, నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు, నగర ఏ.డి.సి.పి లు, సంబంధిత ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ దుర్గ అమ్మవారి సారి ఊరేగింపు

ఆరిలోవ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



జీవీఎంసీ, 9వ వార్డు పరిధి లో గల విజయదుర్గా కోలని లో వెలసిన శ్రీ విజయదుర్గా అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు సందర్భంగా శనివారం విజయదుర్గ కాలనీ గ్రామ ప్రజలు సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం నుంచి వివిధ రకాల పిండి వంటలు తో నాదస్వర వాయిద్యాల మధ్య విజయ దుర్గా దేవి అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ అధ్యక్షులు ఎస్ ఎస్ ఎన్ రాజు, కార్యదర్శి నాగభూషణరావు , తమ్మినాయుడు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లో సిఐలు కుమార స్వామి, రామకృష్ణ.!



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని రాజయ్య పేట సూకతాశ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న పోటీలను నక్కపల్లి సీఐ కుమారస్వామి, ఎస్.రాయవరం సిఐ లద్దు రామకృష్ణలు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా నక్కపల్లి సిఐ కుమార్ స్వామి, అడ్డరోడ్డు సిఐ రామకృష్ణలు కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు, రాజయ్యపేట గ్రామంజామి కొండల రావు జ్ఞాపకార్థంగా, శ్రీ బాల వినాయక యూత్తోపాటు పిక్కి స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను చూసిన వారు అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చుట్టుపక్కల గ్రామ యువకను ప్రోత్స హించిన సందర్భంగా అభినందనీయమని నక్కపల్లి సిఐ కుమార్ స్వామి, అడ్డరోడ్డు సిఐ రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రికెట్ అంటే చాలా ఇష్టమని ప్రతి యువత వారి ప్రతిభను కనబరిచేందుకు మంచి అవకాశమనియువతను ప్రోత్సహిస్తూ, వారు కూడా యువతతో పాటు క్రికెట్ మైదానంలో సరదాగా బ్యాటింగ్ అండ్ బౌలింగ్ చేయడంతో క్రీడాకారులు సంతోషం చేశారు. రాజయ్యపేటసూకతాశ క్రికెట్ పోటీలు వేడుకగా నిర్వహణ జరిగిందని స్వామి తెలిపారు.



## పారిశుద్ధ్య నిర్మూలనకు సహకరించండి.. గ్రామస్తులకు వినతి.!



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తడి పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రానికి చేర్చే విధంగా కృషి చేస్తే పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్మూలనకు గ్రామస్తులు సహకరించిన వాళ్ళు అవుతారని కార్యదర్శి పివిపి రాజశేఖర్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ సూచనలు అనుసరించి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో శనివారం తడి పొడి చెత్త వేరుచేసే క్లాప్ మిత్ర ల ద్వారా చెత్త సంపద కేంద్రాలకు తరలించే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి తరలించినట్టు ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే విషయంపై పూర్తిస్థాయిలో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ చంద్ర రావు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు రమణమ్మ, ఆశా కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారం




నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

తడి పొడి చెత్త వేరు చేసే కార్యక్రమంలో భాగంగా వేరు చేసిన చెత్తను సంపద కేంద్రానికి ఏ విధంగా తరలించాలని విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ సూచనలు అనుసరించి ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు, ఇంచార్జ్ ఈవో పిఆర్డి మజ్జి శ్రీనివాసరావులా ఆధ్వర్యంలో రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆయా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా వేలంపేట శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవం

కసింకోట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కసిం కోటలో వేలంపేట శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ గౌరీ పరమేశ్వరు లను పూజించారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనకాపల్లి తెలుగుదేశం ఇన్చార్జ్ అకౌంట్ సత్యనారాయణ, వేగి గోపి, కాంగ్రెస్ సతీష్, దాసరి బాబు, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, వేగి వెంకటరావు, ఆదారి నరసింగరావు పాల్గొని గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు జరిపారు. వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు సాధనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం



కసింకోట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కసింకోట మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్పెషల్ సానిటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. మండల విస్తరణాధికారిని వెంకటలక్ష్మి పాల్గొన్నారు. మండల మండల పరిషత్ కార్యాలయంలో మండల్ లెవెల్ కోఆర్డినేటర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీలో మనతో నుండి పలువురు రైతులు భూ సమస్యలపైచర్చించారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారిని సుభాసిని, ఎంపీడీవో పివి రవికుమార్, తాసిల్దార్ ఏ శ్రీనివాసరావు, ఏఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన హోంమంత్రి అనిత



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఏపీయూడబ్ల్యూజే 2025 సంవత్సరం డైరీని అనకా పల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర రావు నాయకత్వంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే చరిత్ర కలిగిన సంఘం అని అన్నారు. రాష్ట్రంలో పాత్రికేయుల సమస్యల పరిష్కార విషయం లో అండగా ఉంటానని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నప్పటికీ తమ దృష్టికి తీసుకు రమ్మని యూనియన్ నాయకులకు తెలిపారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ కుమార్, అధ్యక్షులు ఉచంట రామకృష్ణ గౌరవాధ్యక్షులు సత్యనారాయణ, పిఎస్ రమేష్, పాత్రికేయులు చిట్టిబాబు ,దవర సింగ్ రాంబాబు, నర సయ్య, హరిబాబు, లోవరాజు, బీవీ సత్యనారాయణ, సాగర్,కొల్లాటి తాతాజీ ,రామకృష్ణ, రాజు ఉన్నారు.

## చెట్టుపల్లిలో జాతీయ సైన్స్ దినోత్సవం



నర్సీపట్నం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పుర స్కరించు కుని శనివారం విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు. 6 నుంచి 10 తరగతి విద్యార్థులు 98 నమూ నాలను పర్యావరణము, రోబోటిక్స్, భౌతిక రసాయన జీవశాస్త్ర అంశాలపై నమూనాలను ప్రదర్శన నిర్వ హించారు. పాఠశాల కమిటీ చైర్మన్ పి.ఈశ్వరరావు ఈ ప్రదర్శనను ప్రారంభించగా రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కే.శ్రీనివాసరావు, ఎల్. తులసి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ నెల 28న విజేతలకు బహుమతులు అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఏవీ. రాజగోపాల్, రాఘవ నాయుడు, నిండుగొండ, చెట్టుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంకా కొనసాగుతున్న వైసిపి అక్రమాలు ?

### ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ప్రభుత్వం మారింది.... పాలనలో మార్పు వచ్చిందా అంటే గ్రామ స్థాయిలో ఇంకా వైసీపీ హవా కొనసాగుతూనే ఉంది. గ్రామాల్లో వైసీపీ హవా ఇంకా కొనసాగుతుంది అంటే సదరు గ్రామంలో గట్టి కూటమి నాయకులు లేకపోవడం లేదా వైసీపీ వర్గాలతో కుమ్మక్కు కావడం. రెండింటిలో ఏదో ఒకటి జరిగితేనే వైసీపీ నాయకుల హవా కొనసాగ గలదు. మండలంలోని అధిక శాతం సర్పంచులు వైసీపీ వారే కావడం తెలిసిందే. అనకాపల్లి మండలం సుందరయ్యపేట పంచాయతీ శివారు అచ్చియ్యపేట గ్రామ సర్వే నెంబర్ 511 లో గత ప్రభుత్వం 76 మందికి జగనన్న కోలనీ పేరుతో లేఔట్ నిర్మించారు. అయితే ఇదే లేఔట్ ను అనుకొని గ్రామ సర్పంచ్ బంధువులు అక్రమంగా ఇళ్లను నిర్మించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి వెళ్లడంతో గ్రామ రెవెన్యూ అధికారి సదరు నిర్మాణాలను నిలుపుదల చేసారు. కాగా సెలవు రోజుల్లోనూ, రాత్రి పూట భవన నిర్మాణాన్ని కొనసాగించడం, పరోక్షంగా పంచాయతీ అధికారు లు, పాలకవర్గం సహకరించడంతో చేసేదేమీలేక సదరు వీఆర్వో మిన్నకుండిపోతున్నట్లు సమాచారం. గత వైసిపి ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో చాలా అక్రమాలు జరిగినట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వ నాయకులే పలుమార్లు నోరు పారేసుకున్నారు. మరి ఇప్పుడు ఎందుకు ఈ గ్రామం విషయం లో మాట్లాడటంలేదు ? కాగా ఇప్పటికీ గ్రామంలో వైసిపి పాలన జరుగుతుందని కూటమి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ కార్యకర్తల ఆవేదన ను కూటమి నాయకులు ఇప్పటికైనా పట్టించుకుంటారా ? ఈ గ్రామంలో జరుగుతున్న బాగోతం అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లేందుకు కూటమిలో ఒక పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## సిసి రోడ్లను పరిశీలించిన హెూం మంత్రి అనిత

### హెట్రో యాజమాన్యానికి అభినందనలు.!



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల సందర్భంలో రథం తిరిగే మాడవీధుల్లో సిమెంట్ రోడ్ వేసేందుకు ముందుకొచ్చిన హెట్టిరో యాజమాన్యాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అభినందిం చారు. టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండ బాబు, బుజ్జిలతోపాటు గ్రామ పెద్దలు ఈ మాడవీధుల రహదారి విషయానికి 30 లక్షల ఖర్చు చేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించిన ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ రోడ్డు కి అటు ఇటు గ్రావిల్ తో పటిష్టం చేయాలని సూచించారు.

## విజయవంతంగా చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



జిల్లాలో ప్రతి ఇంటి నుండి చెత్తసేకరణ ప్రత్యేక డ్రైవ్ విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా పం చాయతీ అధికారి ఆర్. శిరీషారాణి తెలిపారు. పం చాయితీ రాజ్ కమిషనర్ ఆదేశాలను పురస్క రించుకొని శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 646 గ్రామాలలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమమును ఒక ప్రత్యేక డ్రైవ్గా నిర్వహించుట జరిగిందని, సదరు కార్యక్రమములో బాగముగా ఉదయం 6గం.లకు గ్రామ పంచాయితీలలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించడం జరిగిందన్నారు.జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి అధికారులందరూ పాల్గొనడం జరిగిందని, సదరు సేకరించిన చెత్తను సమీపంలో గల సంపద తయారీ కేంద్రములకు తరలించుట జరిగినదని, సదరు చెత్త సేకరణ కార్యక్రమము నూటికి నూరు శాతము పూర్తిచేయుట జరిగినదని తెలియజేసారు. ప్రతి ఇంటినుండి చెత్తను పంచాయతీ సిబ్బందికి అందించాలని, గ్రామాలను, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రజలను కోరారు. పరిశుభ్రమైన వాతావరణం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

## జగన్ రెడ్డి పాలన ఉపాధ్యాయులకు పీడకల

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన ఉపాధ్యాయులకు పీడకల అని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. శనివారం కొప్పాక తారక రామారావు కాలనీ హై స్కూల్, మర్రిపాలెం హై స్కూల్, కొండుపాలెం, తుమ్మపాల, సీతానగరం హై స్కూల్లో నాగ జగదీశ్వరావు ఉపాధ్యాయులను కలిసి కూటమి అభ్యర్థిగా రఘువర్మను గెలిపించాలని కోరారు. బుద్ధ నాగజగదీష్ మాట్లాడుతూ గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల దగ్గర కాపలా వేశారని అక్రమ కేసులు బనాయించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాటం చేస్తే అణిచివేసే విధంగా వ్యవహరించారని, ఉపాధ్యాయులను నానా ఇబ్బందులకు గురి చేసిన విషయం అందరికి తెలిసిందేనని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పెద్దల సభ నుండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించగల వ్యక్తి రఘు వర్మని జగదీష్ అన్నారు. మాదంశెట్టి నీలబాబు మాట్లాడుతూ రఘువర్మ ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి అని, అందుకే కూటమి నాయకులు మద్దతు ప్రకటించారని అన్నారు. ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు మాదం శెట్టి నీల బాబు, సాలాపు మోహన్, సిరసపల్లి సన్యాసిరావు, బోయన మురళి, వానపల్లి బాబురావు, కసిరెడ్డి సత్యనారాయణ, సిరసపల్లి షణ్ముఖ రాజు, అక్కిరెడ్డిపాలెం సర్పంచ్ సాలాపు అప్పారావు, ఏపీటీఎఫ్ నాయకులు కొణతాల గణేష్ విద్యా కమిటీ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ సంబంధించి లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సోమలింగపాలెం, కట్టుపాలెం, రామారాయుడుపాలెం, యలమంచిలి వ్యవసాయ కనెక్షన్ లు, యర్రవరం వ్యవసాయ కనెక్షన్లు, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, అవకాశం ఉన్న చోట ఉదయం 2 గంటల(తెల్లవారుజామున) నుండి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా చేయబడుతుందని విద్యుత్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఈ ఏడాది వెంకన్న ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం..

### అందరూ సహకరించండి... భక్తులకు ఇబ్బందులు ఉండకూడదు.! స్వామివారిని కన్నులారా చూసి సంతోషంగా వెళ్లేటట్లు ఏర్పాటు చేద్దాం: రాష్ట్ర హెూం మంత్రి అనిత




నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఎన్నడు జరగని విధంగా ఏడాది కలియుగ దైవం ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రజలందరూ సహకారంతో నిర్వహించేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మార్చి 10వ తేదీ నుంచి ఐదు రోజులపాటు జరిగే వార్షిక కల్యాణోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు విషయమై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శనివారం సాయంత్రం ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధికి వచ్చారు వచ్చిన ఆమెకు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, ఆకేటి గోవిందరావు, సిహెచ్ఆర్ఎస్ ఎన్ రాజు, కురందాసు నూకరాజు వైబోయిన వెంకటరమణ, దేవర సత్యనారాయణ లతోపాటు పలువురు స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాలు జరిగే పలు ప్రదేశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులు దర్శనాలకు వచ్చేటప్పుడు ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చూసుకోవాలని అన్నారు ఆలయం లోపల గాని బయట గాని వాహనాలు పార్కింగ్ ఉండడానికి వీలు లేదని సూచించారు. తను కూడా కాలినడకనే దర్శనానికి వస్తానని ఎవరికి అక్కడ ఇబ్బందులు కలిగించనని చెప్పారు. సువ్వా రాట్లు జరిగే ప్రదేశాన్ని స్వామివారి స్నానం చేసే బంధురు సరస్సును భక్తులు దర్శించుకున్న ప్రదేశాలు కొండమీదకి వెళ్లే మార్గాలను కళ్యాణం జరిగే ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు భక్తులు స్నానం చేసేందుకు సరస్సులో ఎటువంటి నాచు లేకుండా చూసుకోవాలని లోతుకి వెళ్లకుండా బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. భక్తులు స్నానమాడే ప్రదేశానికి సంబంధించిన పూర్తి వివరాలను కొప్పిశెట్టి బుజ్జి మంత్రికి వివరించారు రథం తిరిగే ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన బాధ్యులతోని ప్రధాన పూజారి గొట్టుముక్కల వరప్రసాదాచార్యులతో మాట్లాడారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అందరికీ జిల్లా అధికారులకు ఆహ్వానాలు పంపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నేరుగా ఆహ్వానిస్తానని మంత్రి వారికి చెప్పారు. ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని భక్తులకి ఎటువంటి అసౌకర్యం జరగకుండా కన్నులారా స్వామివారిని చూసి ఆనందపడే విధంగా ప్రయత్నిద్దామని చెప్పారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు స్వామివారిని అలంకరణకు సంబంధించిన నగలు ఉండేటట్లు కృషి చేయాలని మంత్రికి తెలియజేశారు. టీటీడీ అధికారులతో మాట్లాడి భద్రత విభాగంతో మాట్లాడి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఉత్సవాలు ఘనంగా జరగాలని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకూ డదని వీఐపీలు వస్తే వారికి సంబంధించి ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. భక్తులు స్వామివారి దర్శించుకోవడం వచ్చే రహదారి మార్గాలను పరిశీలిం చారు. ఎక్కడ మంచినీటి కొరత లేకుండా వాటర్ ప్యాకెట్ వాడుకున్న వాటర్ బాటిల్స్ వాడేటట్లు చూసు కోవాలని సూచించారు. ఉత్సవాలకు సంబంధించి ఎన్నికల కోడ్ అనంతరం అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. ఆమెతోపాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ గెడ్డం బుజ్జి ,మండల పార్టీ అధ్యక్షులు అమల కంటి అబద్ధం, రాష్ట్ర యువ నాయకుడు గుర్రం రామకృష్ణ, కార్మిక సంఘం నాయకుడు మజ్జూరి నారా యణరావు, నానేపల్లి రాఘవులు, గింజల లక్ష్మణరావు, కొండ్ర కాసులు, అయినంపూడి అప్పలరాజు, వెలగ శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, మీగడ సత్యనారాయణమూర్తి ,ఆకేటి శాంతి, తోలేటి శ్రీను, చింతలపు పద్దు, కొంకుపూడి దొరబాబు, కొప్పిశెట్టి జగదీష్ ,దార్ల కృష్ణ ,గొణ గాల రామకృష్ణ, చిక్కాల శ్రీను గాంధీ, వెలగా సుధాకర్, రత్నాజీ పాము గణేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఆలయంలో నిత్యం గోవింద నామస్మరణ వినిపించాలి: హెూం మంత్రి అనిత

నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



వెంకట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం సేవలు మొదలుకొని రాత్రి పూర్తయినంతవరకు ఆలయంలో గోవింద నామస్మరణ వినిపిస్తూ ఉండాలని అం దుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులకు తెలియజేశారు. ఆ విధంగా ప్రయత్నాలు చేయాలని ఆ సుప్రభాతం వినిపించాలని అన్నారు.

## కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ వామపక్షాలు నిరశన

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్ను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావులు పిలుపు నిచ్చారు. కేంద్ర బడ్జెట్కు వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్షపార్టీలు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా శనివారం అనకాపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచిన ఉపాధి హామీ పథకంలో రూ.60 వేల కోట్లు బడ్జెట్ లో కోత విధించారని, అలాగే పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చే విద్య, వైద్యం రంగాలల్లోను, వ్యవసాయ రంగానికి, ఉపాధిహామీ పథకానికి కూడా బడ్జెట్ను తగ్గించారని ఆరోపించారు. కార్పొరేట్ అదాని, అంబానీ వారికి ప్రయోజనం కలిగే విధంగా బడ్జెట్లో అనేక రాయితీలు కల్పించారని చెప్పారు. వికసిత్ భారత్ కోసం రూపొందించిన బడ్జెట్ గా మోడీ ప్రభుత్వం వర్ణించడం పచ్చి మోసమని విమర్శించారు. జిఎస్ టి, విద్యుత్ చార్జీల భారాలు వేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యన్నారాయణ, సిపిఐ జిల్లా నాయకులు ఆర్.దొరబాబు, సన్యాసిరావు, శంకరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాస రావు, అల్లు రాజు, బి.ఉమామహేశ్వరరావు, జి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఆర్డీవో వివి రమణ

గొలుగొండ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



రైతుల భూ సమస్యలపై నిర్వహిస్తున్న పరిష్కార వేదికలో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పరిష్కార వేదికలో అర్జీ దార్ల విన్నపాలను సుదీర్ఘంగా విన్నారు. ఎప్పటినుంచో సుదీర్ఘంగా వివాదంలో ఉన్న చంద్రయ్య పాలెం భూమి పై అక్కుదారులు సాగుదారుల సమక్షంలో ప్రతివాదం విన్నారు. పాత మల్లంపేట రెవెన్యూ పరిధి చంద్రయ్యపాలెం ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 936-4,6లో ఉన్న సుమారు 7 ఎకరాల భూ సమస్యపై నెలకొన్న సమస్యపై ఆదివాసీల సంగం తరపున పిఎస్ అజయ్ కుమార్ గిరిజనుల సాగు చేసుకుంటున్న భూమిపై వివరాలను ఆర్డిఓకి అందించారు. ఈ సమస్యను జేసీ వద్దకు సిఫార్సు చేయాలని ముందుగా ఆర్డీవోను కోరారు. హక్కుదారులు సాగు దారులు ఆధ్వర్యంలో జాయింట్గా సర్వే చేయించి ప్రస్తుత భూ పరిస్థితిపై వివరాలను నమోదు చేస్తామని అనంతరం తదుపరి నిర్ణయం వెల్లడిస్తామని ఆర్డిఓ తెలిపారు. దీనికి గిరిజనులు కూడా సమ్మతించి అంగీ కరించారు. ముందుగా నోటీసులు ఇరు వర్గాలకు అందజేసి తదుపరి సర్వే జరిపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. మరికొన్ని అర్జీదారుల వారి సమస్యలను రెవెన్యూ అధికారులు విన్నారు. అంతకుముందు తహసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను ఆర్డిఓ పరిశీలించి వివరాల నమోదు చేసుకున్నారు. తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మేరీరోజ్, రెవెన్యూ సిబ్బంది, అర్జీదారులు హాజరయ్యారు.

## దారమఠంలో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

గొలుగొండ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



గ్రామాల స్వచ్ఛతతోనే ప్రభుత్వా లక్ష్యాలు సాధ్యమని మం డల ప్రత్యేక అధికారి శామ్యూల్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దేవాస్ కార్యక్రమాన్ని దారమఠం పుణ్యక్షేత్రం దార మల్లేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో శనివారం నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకలు సమీపి స్తుండడంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఆలయ పరిసరా లలో చేపట్టామని అన్నారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యదాయకమని, గ్రామాలు పరిశుభ్రత స్వర్ణాంధ్ర కు పునాదిగా నిలుస్తాయని అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఏపీ ఈపీడీసీఎల్ అధికారులతో సోలార్ ఘర్ పై సమీక్షించారు. ప్రతి ఇంటిపై సోలార్ ఏర్పాటుకు ప్రజలను చైతన్యం చేయాలని ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వివరించాలన్నారు. ఇప్పటివరకు సోలార్ ఘర్ నమోదులు ఎన్ని జరిగాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇకమీదట మరింత వేగం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఏడిఈ సునీల్ కుమార్, ఏఈ రాజేంద్రప్రసాద్తోపాటు ఈఓపిఆర్డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి భద్రతా నియమాలు పాటించండి

మాకవరపాలెం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తూ భద్రతా నియమాలు పాటించాలని, నర్సీపట్నం డిఎస్పి టి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక అవంతి ఇంజ నీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ సి.మోహనరావు అధ్యక్షతన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. అవంతి ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి ఏపీ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన నర్సీపట్నం డిఎస్పి టి. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమావాళి తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రవాణా శాఖ అందించే ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన భద్రత నియమాలు పాటించడం వలన ప్రమాదాల స్థాయిని నివారించవచ్చని, దీనిపై విద్యావంతులైన విద్యార్థులు అవగాహన పెంచుకొని, ఇతరులకు మార్గదర్శకులుగా నిలవాల న్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు మారక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దు కోవాలని డీఎస్పీ సూచించారు. విలాసాలకు అలవాటు పడిన యువత మారకద్రవ్య రవాణాకు సైతం అలవాటు పడుతున్నారని డీఎస్పీ తెలిపారు.కార్యక్రమంలో అవంతి ప్రిన్సిపల్ సి మోహన్ రావు మాట్లా డుతూ వాహన చోటుకులు భద్రతా నియమాలు పాటించడం వలన ప్రమాదాల నివారణతో పాటు మనతోపాటు కొన్ని ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం, కష్టపడే తత్వం ఉన్నప్పుడే విజయం సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాకవర పాలెం ఎస్సై పి.దామోదరనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడకంలో జాగ్రత్త వహించాలని, మోసపూరిత యాప్ లు ద్వారా తీవ్ర స్థాయిలో నష్టపోవడం జరుగుతుందన్నారు. రుణాలు మంజూరు చేస్తామంటూ వచ్చిన ప్రకటనలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు మొబైల్ యాప్ ద్వారా వ్యక్తిగత సమాచారం సేకరించి అకౌంట్లో నగదు దొంగలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ బి.గణేష్ అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


## దొంగతనం కేసులో వ్యక్తి రిమాండ్

గొలుగొండ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కొత్త ఎల్లవరంలో ఒక మహిళ ఇంట్లో దొంగతనం పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పి రామారావు తెలిపారు. మండలంలో కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన చింతి రమణమ్మ ఇంటికి తాళం వేసుకొని ధాన్యం ఆడించే పని నిమిత్తం నర్సీపట్నం వెళ్లారని అన్నారు. ఆ సమయాన్ని గమనించి అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సుమారు 5 తులాల బంగారం నెక్లెస్, చైన్లు దొంగలించాడని విచారణలో తేలింది. ఆమె అందించిన ఫిర్యాదు మేరకు విచారణ ద్వారా క్లూస్ టీం ద్వారా సాక్షాలను గుర్తించి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. కేసు దొంగలించిన బంగారం స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని ఎస్సై తెలిపారు.

## నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్కు సోఫాలు, బారికేడ్లు వితరణ

నర్సీపట్నం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:



నర్సీపట్నం క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు శనివారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ కు మూడు స్టీల్ సీటర్ సోఫాలు, ఐదు బారికేడ్లు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగపడే బారికేడ్లు అందజేయడం హర్షణీయమన్నారు. అలాగే స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుడు కూర్చోనేందుకు సోఫాలు అందజేయడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజారావు, బ్యాంక్ సిబ్బంది పాల్గన్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈఓ

నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలో అంగన్వాడీ టీచర్లకు రెండు విడతలు గా ఆరురోజులు చేపట్టిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్ర మాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మం డల విద్యాశాఖాధికారి వేమగిరి నూకరాజు అన్నారు. నాలుగవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా నక్క పల్లి హైస్కూల్లో జరుగుతున్న శిక్షణ తరగతులను ఆయన శనివారం పరిశీలించారు.ప్రాథమిక విద్యావిధానంలో చేపడుతున్న సంస్కరణలు, విద్యావ్యవస్థ బలోపేతానికి, గుణాత్మకమైన విద్యను అందించడానికి ఈ శిక్షణ తరగతుల్లో చర్చించి అవగాహన కల్పించుకోవాలన్నారు. ప్రాథమిక విద్యలో పివన్పిటు వ్యవస్థలపై అంగన్వాడీ ఉపాధ్యాయుల భాగ స్వామ్యం పై ఆయన మాట్లాడారు. సూపర్ వైజర్ కె.లలిత, సత్యవతిలు మాట్లాడుతూ రాబోయే 3 సంవత్సరాల కాలంలో 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్లపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ తరగతులకు రిసోర్స్ పర్సన్ లుగా సీ.హెచ్. ప్రసాద్,జయరాజు, గణేష్లు వ్యవహరించి అంగన్వాడీ టీచర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు.

# 25 నుంచి మత్స్య గుండం మహా శివరాత్రి జాతర మహోత్సవం

పాడేరు,ఫిబ్రవరి22, ప్రభాతవార్త



ఈ నెల 25,26,27 తేదీల్లో హుకుంపేట మండలం, మఠం పంచాయతీ లోని మత్స్య గుండం శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారి జాతర నిర్వహించడం జరుగుతుం దని పాడేరు ఐటీడీఏ ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎం.జె.డా.అభిషేక్ గౌడ తెలిపారు. శనివారం పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద మత్స్య గుండం ఉత్సవ కమిటీ తో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. అనంతరం ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మఠం శాంత కుమారి మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం మరియు పరిసరాల్లో ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయని అన్నారు,25,26 తేదీ ల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, భజన, శివ పార్వతుల కళ్యాణం వైభవం గా నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాళ దాతల సహకారంతో 26 తేది ఉదయం గిరిజన విలేకరుల సేవాసంఘం ఆధ్వర్యంలో పులి హోరా ప్రసాదం, మంచినీరు పంపిణీ,26 మధ్యాహ్నం ఉత్సవ కమిటీ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం,26 సాయంత్రం అల్లూరి ఆదివాసీ విలేకరుల సంక్షేమ పరిరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న సంతర్పన,27న శ్రీ మోద మాంబ తాపీ మేస్త్రీల వెల్ఫేర్ సొసైటీ అల్లూరి జిల్లా వారి సహకారం తో భారీ అన్న దాన దేవాలయం ఆవరణలో భక్తుల సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు, ప్రతి ఏడాది లాగే భక్తులు ఈ సంవత్సరం మత్స్య గుండం విచ్చేసి మత్స్య లింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొంది, మహా శివరాత్రి జాతర విజయవంతం చెయ్యాలని కోరారు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మినుముల గోపాల పాత్రుడు, ఉత్సవకమిటీ ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు వంతల ఈశ్వర్, ప్రోటోకాల్ ఇంచార్జి మఠం సింహాచలం నాయుడు పాల్గొన్నారు.

# పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే'

పాడేరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫ్రెషర్స్ డే కార్య క్రమం కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థినులు నృత్య ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. మెడికల్ కాలేజీ మెడికో ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.డీవీఎస్‌ఎల్ నరసింహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల వైద్య విద్యార్థులతో డైరెక్టర్ పలు విద్యాబోధన అంశాలపై చర్చించారు. అనంతరం ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థినులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేయగా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ఫ్రెషర్స్ డే కార్యక్రమం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా హేమలత దేవి ఆధ్వర్యంలో జరగగా పాడేరు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.విశ్వామిత్ర,డిప్యూటీ సూపరింటెండెంట్ డా.టి.నరసింగరావు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు రోల్ మోడల్‌గా ఎదగాలి..

పాడేరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, సేవా భావం పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ అన్నారు. స్కౌట్ ఉద్యమ పితామహుడు బాడెన్-పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బాలురు తలారిసింగి పాడేరు శనివారం నిర్వహించిన "వరల్డ్ థింకింగ్ డే" (ప్రపంచ ఆలోచనా దినోత్సవం) వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కౌట్ అధికారులతో కలిసి బాడెన్-పావెల్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏ దేశంలోని ప్రజలు మంచి ఆలోచనలతో మెలుగుతారో ఆ దేశ భవిష్యత్తు బంగారుమయం అవుతుం దన్నారు. 'మన ప్రపంచం- మన భవిష్యత్తు' అనే నినాదంతో 2025 వరల్డ్ థింకింగ్ డే ని జరుపుకుం టున్నామన్నారు. ప్రజలకు మంచి ఆలోచనల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, పర్యావరణం, విద్య, లింగ సమానత్వం లాంటి సామాజిక అంశాలపై చర్చించేందుకు ఇటువంటి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. అంతేకాక యువతకు గల అధికారాలు, వారి బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అందుకే స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ప్రపంచ సోదర భావాన్ని, ఐక్యతకు గల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు చెప్పడం జరుగుతుందన్నారు. స్కౌటింగ్ ద్వారా శారీరక, మానసిక, సామాజిక పరిణామం సాధించవచ్చని అందువల్ల ప్రతి విద్యార్థి స్కౌటింగ్‌లో పాల్గొని సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి బాక లవకుశ, పాఠశాల ప్రదనోపాధ్యయరాలు కంబిడి సుమిత్ర, వ్యయమ ఉపాధ్యయులు, సింహాచలం , జి. మన్మధ రావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్య గుండానికి పాడేరు ఆర్టీసీ డిపో నుంచి 20 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

పాడేరు,ఫిబ్రవరి22, ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఆదేశాలు మేరకు భక్తుల సౌకర్యార్థం ఈ నెల 26 వ తేదీ ఉదయం ఐదు గంటల నుంచి పాడేరు నుంచి మత్స్య గుండానికి 20 ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుతున్నామని పాడేరు ఆర్టీసీ డిపిటిఓ ఉమామహేశ్వర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.26 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నామని భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే అదనంగా బస్సులను వేయడానికి ఆర్టీసీ సిద్ధంగా ఉందన్నారు.భక్తులు ఆర్టీసి కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఉమా మహేశ్వర రెడ్డి కోరారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి రక్షణ ఏది అనే వార్తను పత్రికలలో చూసి

# స్పందించిన జడ్పిటిసి పోతురాజు బాలయ్య


చింతపల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని హనుమాన్ జంక్షన్‌లో ఏర్పాటుచేసిన అల్లూరి విగ్రహం ఇటీవల 516 జాతీయ రహదారి పనుల విస్తరణలో భాగంగా దెబ్బతినింది. దీనిపై వివిధ పత్రికలలో అల్లూరి విగ్రహానికి రక్షణ ఏది అనే శీర్షికన వార్తలు విలువడ్డాయి. వీటిని చూసిన స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య వెంటనే స్పందించి విగ్రహాన్ని అక్కడనుండి కూలీలతోభద్రంగా తీయించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ గుడ్డేటి దేవుడు హయంలో స్థాపించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో 516 జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విగ్రహం కూడా తొలగించే పరిస్థితి వచ్చిందన్నారు. అల్లూరి విగ్రహం కొరకు నష్టపరిహారంగా నేషనల్ హైవే అథారిటీ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కొయ్యూరు బ్యాంక్ అకౌంట్ లో కొంత సొమ్మును జమ చేసినట్లు ఆ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి శ్యామల వరలక్ష్మి గారు చెప్పారన్నారు. అయితే ఎంత సొమ్ము జమ అయ్యింది తెలియలేదు అన్నారు. అల్లూరి సీతారామరాజు సంఘ సభ్యులతో కలిసి జాయింట్ కలెక్టర్ని కలిసి చింతపల్లిలో 20 సెంట్లు ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరామని, ఆ స్థలంలో అల్లూరి విగ్రహంతో పాటు మన్యం విప్లవ వీరుల విగ్రహాలు పెట్టి సందర్శకులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా చేస్తామని కోరమన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. అయితే ఇప్పటికి సుమారుగా ఆరు నెలలు గడిచినప్పటికీ ఆ పని కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న ఖాళీ స్థలంలో దిమ్మను ఏర్పాటు చేసి పది రోజులలోగా విగ్రహాన్ని ప్రతిష్టిస్తామన్నారు. ఈ స్థితిలో మనమందరం ఉన్నామంటే స్వాతంత్ర సమరయోధుల త్యాగాలేనని, మరి త్యాగాలను మనం ఎప్పుడు మర్చిపోకుండా మన మదిలో ఉంచుకోవాలని ఆయన అన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులుగా కందుల బ్రహ్మాజీరావు( బాబ్జి)

దేవీపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



వైసిపి పార్టీ జిల్లా కార్యవర్గంలో మరి కొంతమంది నేతలకు పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి స్థానం కల్పించారు అందులో భాగంగానే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంకి చెందిన కందుల బ్రహ్మాజీరావు(బాబ్జి)నీ అల్లూరి సీతా రామరాజు జిల్లా వైయస్సార్సీపి పార్టీ ఉపాధ్యక్షులుగా నియ మిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంలో కందుల బాబ్జి మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని నాకు జిల్లాస్థాయి పదవిలో నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు మా మండలానికి జిల్లాస్థాయి పదవి కట్టబెట్టినందుకు దేవి పట్నంలోని వైయస్సార్సీపి నాయకులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుండాల గ్రామంలో వాహన తనిఖీలు

ఎటపాక: ఫిబ్రవరి 22, ప్రభాత వార్త



మండల పరిధిలోని గుండాల గ్రామంలో స్థానిక సిఐ కనప రాజు ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు పరిశీలించి. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా వాహనదారులతో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెంట్ వాడాలి అని అతి వేగం ప్రమాదకరం అని సూచించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు అని తెలియజేశారు.డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలి అని తెలిపారు.వాహనదారులకు రోడ్డు భద్రత పై ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఈ తనిఖీ ల్లో సిబ్బంది పాల్గొన్నారు.



# నలుగురుకి బంగారు.. ఇద్దరికి వెండి పతకాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

గుంటూరు క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రాలేఖన పోటీలో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. నలుగురు బంగారు, ఇద్దరు వెండి పతకాలను సాధించారు. 34 మంది ప్రశంసా పత్రాలను సాధించారని ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ అన్నారు. డ్రాయింగ్ టీచర్ కొండ బాబు ను శనివారం నిర్వహించిన అభినందన సభలో అభినందించారు. బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగారు పతకాలు పొందిన విద్యార్దులు బిజీవన్ దుర్గేంద్ర, సిహెచ్ ధర్మవీరేంద్ర సింహాద్రి,. ఎం హిమశ్రీ, ఇ.ఎస్.ఎస్.ఎస్ హనిప్రియ, వెండి పతకాలు సాధించిన విద్యార్దులు ఎం వెంకట్ సూర్య, ఎస్.లోవకుమారి. ప్రధానోపాధ్యాయులు చైర్మన్ శ్రీనివాస్, ఉపాద్యాయులు పతకాలను, ప్రశంసా పత్రాలను విద్యార్దులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు చప్పా సత్యన్నారాయణ మూర్తి, సిహెచ్ శివ కృష్ణ, ఎం కొండబాబు, పోసిబాబు ,ప్రసాద్ రెడ్డి, సత్యంబాబు, ఎం.అప్పారావు, జయలక్ష్మి, గంగాభవాని, ఉదయ్, ఏసుకుమారి, రేష్మ, శాంతి ప్రియ, జి వెంకటరమణ పాల్గొన్నారు.

# 14 మంది ఆశ్రమ విద్యార్థులకు రక్తహీనత సమస్య..

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుతున్న 14 మంది విద్యార్థులకు శనివారం జడ్డంగి పి.హెచ్.సి.లో డా. నాగార్జున ఆదేశాలతో ఎల్.టి.సత్యనారాయణ రక్తపరీక్షలను నిర్వహించారు. వీరందరిదికి 8.5 హెచ్. బి. లోపు. ఉన్నట్లు పరీక్షలు ద్వారా నిర్ధారించారు. రక్తహీనత సమస్య ఉన్నదని అన్నారు. ఐరన్ మాత్రలను ఇవ్వడం జరిగిందని అన్నారు. మగవారికి హెచ్.బి 14...16 మధ్య ఉండాలన్నారు. ఆడవారికి 12 నుండి 16 లోపు హెచ్.బి. ఉండాలని వెల్లడించారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, ఎల్. టి. సత్యనారాయణ, ఆశ వర్కర్ నూకరత్నం, వాచ్ మెన్ పాల్గొన్నారు..

## వాతంగిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

వాతంగి గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 42 మంది రోగులకు యం. ఎల్. హెచ్. పి లక్ష్మి వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, హెచ్. వి చిన్నయ్యమ్మ, 104 ది. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పౌష్టికాహార లోపం, తక్కువ బరువు, రక్తహీనత కలిగిన చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు...

కూనవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



పౌష్టికాహార లోపం, బరువు తక్కువగా ఉన్న, రక్తహీనతతో బాధపడే చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలతో పాటు ప్రతిరోజు మంచి పౌష్టి కాహారం అందజేయడం జరుగుతుందని సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేష్ బాబు తెలిపారు. కూనవరం మండలం కోతుల గుట్ట కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న ఎన్ఆర్సి కేంద్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. శనివారం ఆయన మాట్లాడారు. కూనవరం, వర రామచంద్రపురం, ఎటపాక మండలాల పరిధిలో అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు, ఆయాలు స్థానికంగా ఇలాంటి లోపంతో ఉన్నవారిని గుర్తించాలన్నారు. వారిని గుర్తించి ఎన్ఆర్సి కేంద్రానికి పంపించాలని కోరారు. ఇలాంటి లోపాలతో ఉన్న పిల్లలకు ప్రతిరోజు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. రోజుకు వారి తల్లిదండ్రులకు భోజన వసతి తో పాటు ప్రతిరోజు రూ.100 ఇన్సెంటివ్స్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ సేవలు పొందాలని ఆయన సూచించారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని తాసిల్దార్ టి రామకృష్ణ తెలిపారు. జికెవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో పోలింగ్ కేంద్రం నెంబర్ 88 వద్ద పోలింగ్ సిబ్బంది కోసం వసతి ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. మండలంలో మొత్తం 117 మంది ఓటర్లు ఉండగా అందులో 63 మంది పురుష, 54 మంది మహిళ ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు. ఈనెల 27వ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక రోజున ఉపాధ్యాయ ఓటర్లందరికి అందరికీ ప్రత్యేక క్యాజువల్ లీవులు ప్రభుత్వం ప్రకటించిందని అందరూ పోలింగ్ బూత్ వద్ద ఓటును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల రోజు ఎంపీడీవో ఆధీనంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా పోలింగ్ బూత్ ప్రాంగణమంతా 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఈనెల 25 నుండి 28 వరకు ఇటువంటి మద్యం అమ్మకాలు చేపట్టకూడదని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్ సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్యపడల్, వీఆర్వోలు లింగాలు,నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# ముగిసిన పీసా శిక్షణలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల పరిషత్, విద్యాధికారి కార్యాలయాల్లో నిర్వహించిన పీసా శిక్షణలు శనివారంతో ముగిసాయి.మహిళా సంఘాలు, అధికారులు సచివాలయ ఉద్యోగులు కలిపి 1,610 మందికి 1,398 మంది హాజరయ్యారని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఈ శిక్షణలో రాష్ట్ర అబ్జర్వర్ డా.మోహనరావు వచ్చి పీసాపై శిక్షణో పలు అంశాలను వివరించారు. శిక్షణను విస్తరణ అధికారి కె కోటేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శులు కె రాంబాబు, కె బాలురెడ్డి, కె రాంబాబు, యస్.రాంబాబు పీసా చట్టంపై విశ దీకరించారు. మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొని భోజన, అల్పాహారం, త్రాగునీరు సకాలంలో శిక్షణకు వచ్చినవారికి అందించారు.

# డిఎస్సీ ఉచిత కోచింగ్‌పై అధికారులు దృష్టి సారించాలి..

పాడేరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



డి ఎస్సీ పరీక్ష రాయాలని ఎదురు చూస్తున్న గిరిజన నిరుద్యోగులకు ప్రభుత్వం ఉచిత కోచింగ్ ఇచ్చేవిదంగా చర్యలు తీసుకోవాలని టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి ప్రభుత్వాన్ని కోరారు. అల్లూరి జిల్లా వ్యాప్తంగా వేలాది మందిగిరిజన నిరుద్యోగులు డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు కోసం గతా వైసీపీ ప్రభుత్వంలో మోసపోయి కూటమి ప్రభుత్వంలో ఆశతో ఉన్న నిరుద్యోగులకు డిఎస్సీ ప్రకటన ఆనందం నిచ్చింది అయితే డీఎస్సి గిరిజన నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ పరీక్షకోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు దు ఎస్ సి ఫ్రి కోచింగ్ ఇప్పించే విదంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండు రంగస్వామి విజ్ఞప్తి చేసారు.

# జిల్లాలో ఇంటింటి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్..

పాడేరు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:





రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు, పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశముల మేరకు శనివారం జిల్లావ్యాప్తంగా 430 పంచాయితీల్లో గల 42,525 ఇళ్ళల్లో ఇంటింటి చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించినట్లు జిల్లా పంచాయతీ అధికారి లవ రాజు తెలిపారు. పాడారు పంచాయతీ నీలకంఠ నగర్ ప్రాంతంలో, అదేవిధంగా హుకుంపేట మండలం జీకే మండ గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ గావించామని, ఇంటింటి చెత్త శేఖరణలో మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ సిబ్బంది, సర్పంచ్, క్లాప్ మిత్రలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. సోమవారం 935 కేజీల పొడి చెత్త, 753 కేజీల తడి చెత్తతో పాటు 5952 ప్లాస్టిక్ బాటిల్స్, 912 కేజీల ప్లాస్టిక్ సేకరించడం జరిగిందని వివరించారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తలు వేరువేరుగా సేకరించడం జరిగిందని, ప్రజలందరూ అందుకు సహకరించారని డిపిఓ అభినందించారు. అదేవిధంగా ఆదివారం కూడా జిల్లా వ్యాప్తంగా చెత్త సేకరించడం జరుగుతుందని, అందుకు ప్రజలు సహకరించాలని డిపిఓ కోరారు.

# వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయిన దళితులకు అండగా ఉంటా

## హెూం మంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



గత ప్రభుత్వంలో కొన్ని కేసులు కారణంగా నష్టపోయిన దళిత కుటుంబాలకు అండగా ఉంటా మని రాష్ట్ర హెూం మంత్రి వం గలపూడి అనిత ఆమెను కలిసిన దళితులకు హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో హత్యలు, దాడులకు గురైన దళిత బాధిత కుటుంబాలు శనివారం హెూం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కుటుంబాలు సైతం కలిశారు. ఆ సందర్భంలో బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరై విలపిం చారు. ఆమెను కలిసిన వారిలో కోడి కత్తి శ్రీను కుటుంబం తోపాటు సెంట్రల్ జైల్లో కస్టోడియల్ డెత్ ఉప్పాడ గౌరీ, శంకర్ వెంకటయపాలెం శిరో మండనం, వీధి సుబ్రమణ్యం కుటుంబాలు ఉన్నాయి. పరిస్థితులను పరిశీలించిన ఆమె కేసులన్నీ త్వరితగతిన పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశిస్తానని బాధితులకు హెూం మంత్రి అనిత హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వం వలన ఇబ్బందిపడ్డ దళితులందరికీ న్యాయం చేస్తామని హెూం మంత్రి అన్నారు. సిబిఐ విచారణలో ఉన్న డాక్టర్ సుధాకర్ కేసుతో అన్నింటినీ త్వరితగతిన విచారణకు పోలీసులను ఆదేశిస్తామని స్పష్టం చేశారు.

# ఆ.. కాలనీని మరచిన అధికారులు

**ప్రజాప్రతినిధులు... ఆ రహదారికి వెళ్లాలంటే నరకమే..!**

**-ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు**



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఊరు గొప్ప.. పేరు దిబ్బ... అన్న చందంగా ఉంది.. ఆ కాలనీ పరిస్థితి ..! నక్కపల్లికి అర కిలోమీటర్ దూరంలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీ కి సమీపంలో ఉన్న జగనన్న కాలనీకి వెళ్లాలంటే సక్రమమైన రహదారి మార్గం లేక ఆ కాలనీవాసులు నానా అవస్థలు పడాల్సిందే.! ఇటువంటి పరిస్థితి ఆ రహదారి ప్రయాణంలో ఉన్నప్పటికీ అటు ప్రజాప్రతినిధులు గాని ఇక అధికారులు గానీ కన్నెత్తి చూడన పరిస్థితి ఇటువంటి పరిస్థితుల్లో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు అధికారులు ప్రజాప్రతినిధులు చూడకపోవడం పట్టించకపోవడం తో ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కూలి పనులకు వెళ్లి వారి ఇళ్ళకు వెళ్లాలంటే రాత్రి సమయాల్లో విద్యుత్ సౌకర్యం లేక ఒక పరిస్థితి ఎదురైతే మరో ప్రక్క సక్రమమైన రహదారి లెక్క మట్టి రహదారిలో అటు ఇటు ఊగిసలాడుతూ



వెళ్లాల్సిన దుస్థితి. వర్షం పడిందంటే చాలు ఆ కాలనీ లో ఉన్న ప్రజలు వేదనరోధన ఇంత అంత కాదు ఎవరికి ఎటువంటి అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా అపరాత్రేనా ఈ రహదారిలోనే పట్టణానికి చేరుకోవాలి అటువంటి పరిస్థితుల్లో ఈ కాలనీకి వెళ్లే రహదారి చూసే ప్రతి ఒక్కరు ముక్కు మీద వేళ్ళు వేసుకోవాల్సిందే జాతీయ రహదారి నానుకొని రెండు కలవట్లు దాటుకొని ఆ కాలనీవాసులు కాలనీలోకి రావాల్సిందే కానీ స్మశాన వాటికి వద్ద ఉన్న రెండు కలవట్లు సక్రమంగా లేకపోవడం ఆ రహదారిలో ఎప్పటికప్పుడు వర్షపు నీరు అధికంగా రావడంతో అది మరో ఇబ్బందిగా ఆ కాలనీవాసులకు తయారైంది. ఈ జగనన్న కాలనీ కి వెళ్లే రహదారి మట్టి రహదారి కావడం వారం రోజుల కురుస్తున్న వర్షాలకు వారి రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు అర్ధరాత్రి అయినా అపరాత్రి అయిన ఏదైనా కష్టం వస్తే ఎక్కడికైనా వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సిందే.. అటువంటి రహదారి సక్రమా లేకపోవడంతో ఆ కాలనీవాసులు నానా అవస్థలు పడుతూ తక్షణమే రహదారి నిర్మాణం చేపట్టాలని లేకపోతే మా గృహాలకు వెళ్లేందుకు ఏదో విధంగా పక్కా రహదారి అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎవరికైనా అనారోగ్యం వస్తే ఆ బురద రహదారిలో వెళ్లాలంటే చాలా ఇబ్బంది ఎదురుకోవాల్సిందే.! అటువంటి రహదారిని అధికారులు స్పందించి తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. బురద మైన రహదారి ఒకపక్క ఆందోళన గురి చేస్తుంటే మరో ప్రక్క రాత్రి సమయంలో కాలనీకి వెళ్లాలంటే విద్యుత్ సౌకర్యం లేక ఎక్కడ ఎటువంటి విష సర్పాలు మా పైకి వస్తాయని భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఈ రహదారికి మోక్షం కలుగుతుందని భావించిన కాలనీవాసులు ఆశలు ఆశలుగానే మిగిలి పోయే పరిస్థితి కనిపిస్తుంది. సక్రమమైన రహదారి లేక బురద మయమైన ఆ రహదారిలో రాత్రి సమయాల్లో ప్రయాణం చేసే వాహనదారులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. మరి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోని ఆ కాలనీవాసులు పనులు ముగించుకొని వెళ్లకు వెళ్లే విధంగా రహదారి నిర్మాణం చేపడతారో లేక కాలనీవాసులకు ఉన్న ఇబ్బందులను తొలగిపోకుండా చూస్తూ కాలం గడిపేస్తారో వేచి చూడాల్సిందే.!


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,

**ఋణగ్రహీత చిరునామా:** మెస్సర్స్ శశి వర్ధని అగ్రో ఫుడ్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : **శ్రీమతి వర్రి రమణమ్మ & పార్ట్‌నర్ : శ్రీమతి వర్రి చినబుల్లి,** డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీమతి వర్రి రమణమ్మ,** భర్త : శ్రీ శ్రీనివాసరావు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీ వర్రి అప్పల నాయుడు,** తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీమతి వర్రి చినబుల్లి,** భర్త : శ్రీ అప్పల నాయుడు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీ వర్రి తాతాలు,** తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-107/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.16-08-2019న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.16-08-2019** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,68,75,001/-** (అక్షరాల మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల డెబ్బై ఐదు వేల ఒక్క రూపాయి మాత్రమే) + **తేది.17.08.2019** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.23.10.2019న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 24-10-2019న** స్థానిక దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.16-08-2019న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**చర/స్థిరాస్తుల వివరములు**

**పార్ట్-1:** బ్యాంక్ ఫైనాన్స్‌తో పొందిన ఫ్యాక్టరీ భూమి, భవనం, నిర్మాణం మరియు యంత్రాలతో సహా గల మొత్తం ఫిక్స్‌డ్ అస్సెట్స్ (చర మరియు స్థిరాస్తులు).

**పార్ట్-2 : ఆస్తి నెం.1 : శ్రీ వర్రి అప్పల నాయుడు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం & మున్సిపాలిటీ, బ్లాక్ నెం.09, వార్డు నెం.09, సర్వే నెం.476/2 లోని 300.19 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో డోర్ నెం.13-1-104తో గల ఒక అంతస్తుతో కూడిన ఇంటి యావత్తు ఆస్తి టైటిల్ డీడ్ నెం.4831/2015, తేది.16.11.2015 ప్రకారం శ్రీ వర్రి అప్పల నాయుడు, తండ్రి : సూర్యనారాయణ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** పోతురాజు అప్పారావు గారి ఇల్లు (53.00 అ॥లు), **పడమర :** వర్రి స్వామి నాయుడు గారి ఇల్లు (53.00 అ॥లు), **ఉత్తరం :** రోడ్డు & సిహెచ్. శ్రీరాములు గారి ఇల్లు (68.50 అ॥లు), **దక్షిణం :** వర్రి దేములమ్మ గారి ఇల్లు (68.50 అ॥లు).

**ఆస్తి నెం.2 : శ్రీ వర్రి తాతాలు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం & మున్సిపాలిటీ, బ్లాక్ నెం.09, వార్డు నెం.09, సర్వే నెం.476/2 లోని 194.75 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో డోర్ నెం.13-1-104తో గల ఒక అంతస్తుతో కూడిన ఇంటి యావత్తు ఆస్తి టైటిల్ డీడ్ నెం.4831/2015, తేది.16.11.2015 ప్రకారం శ్రీ వర్రి తాతాలు, తండ్రి: సూర్యనారాయణ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** పైలా అమ్మన్న గారి ఇల్లు (48.00 అ॥లు), **పడమర :** పైలా కొండబాబు గారి ఇల్లు (47.00 అ॥లు), **ఉత్తరం :** కొండ గోర్జు కాలువ (44.00 అ॥లు), **దక్షిణం :** మున్సిపాలిటీ రోడ్డు (40.75 అ॥లు).

**ఆస్తి నెం.3 : మెస్సర్స్ శశి వర్ధని అగ్రి ఫుడ్స్ తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, మాకవరపాలెం మండలం, వజ్రగడ గ్రామం, ఎస్.నెం.39 లోని ఎ.1.08 సెంట్లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి మెస్సర్స్ శసి వర్ధిని అగ్రో ఫుడ్స్‌కు చెందినది. **హద్దులు : తూర్పు :** అనిమిరెడ్డి సత్తిబాబు గారి భూమి, **పడమర :** తమ్మురాన అప్పల నాయుడు గారి భూమి, **ఉత్తరం :** పంట కాలువ, **దక్షిణం :** తమ్మయ్యపాలెం రోడ్డు.

తేది: 20-02-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఘనంగా ఇరువాడలో ప్రతిష్ట మహోత్సవాలు

వంగర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలం ఇరువాడ గ్రామంలో శ్రీకోదండ రామాలయం పునఃప్రతిష్ట మహోత్సవాలు చిలకలపల్లి వాస్తవ్యులు గురుస్వామి దీక్ష మందారం గ్రంథ సంకలనకర్త శ్రీవిద్యోపాసకులు బ్రహ్మశ్రీ ఆరవెల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు సమక్షంలో ఆలయ కమిటీ గ్రామ పెద్దలు, పురజనుల పర్యవేక్షణలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ఉదయం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురుస్వామి ఆరవెల్లి శ్రీనివాసశర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్, ప్రాయశ్చిత్తం, మండప అవాహన, అఖండ దీపారాధన, రక్షాబంధనతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో శ్రీకోదండ రామాలయస్వామి వారి దేవాలయం పునఃప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే శనివారం ఉదయం త్రిచ అరుణ సౌర పూర్వక సూర్య నమస్కారములు నిర్వహించడం జరిగిందని, అలాగే విశేష హోమాలు, క్షీరాభిషేకం పలు రకాల పూజా ఘట్టాలతో శనివారం నిర్వహించడం జరిగింది. అలాగే శనివారం సాయంత్రం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, పంచ సయ్యాదివాసం, పుష్పాదివాసం, వేద స్వస్తి కార్యక్రమంతో శనివారం కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆదివారం ఉదయం శుభ ముహూర్త సమయానికి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగరంగ వైభవంగా మేళతాళాలు, వేద పండితులచే వేద పారాయణ, పలు విశేష కార్యక్రమాలు, కోలాటం నడుమ శ్రీకోదండరామాలయ స్వామి వారి దేవాలయ విగ్రహ మరియు యంత్ర ప్రతిష్ట దేవత విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. 108 మందికి పైగా మహిళలు కలసలతో ఊరేగింపులో పాల్గొన్నారు. భక్తులు మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 15 మంది రుత్వికులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మను గెలిపించండి

సంతకవిటి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచనలతో శనివారం రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ మాజీ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు, సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భానుతో కలిసి కూటమి నాయకులతో సంతకవిటి మండలంలో గల పలు పాఠశాలలు, మరియు కాలేజీకి వెళ్లి కూటమి ప్రభుత్వం బలపర్చిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి పాకపాటి రఘువర్మను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సంతకవిటి మండలం సంతకవిటి, వాసుదేవపట్నం, వంజరాంలో గల పాఠశాలల్లో ఉపాధ్యాయ ఓటర్లను ఓట్లు అభ్యర్థించి పాకపాటి రఘువర్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన

సంతకవిటి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పంచాయతీరాజ్ కమిషనర్, గ్రామీణాభివృద్ధి, అమరావతి వారి ఆదేశాల మేరకు శనివారం, ఆదివారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి రోజు ఇంటి ఇంటికి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు గ్రీన్ అంబాసిడర్స్ ఇంటి ఇంటికి వెళ్లి తడి చెత్త, పొడిచెత్త సేకరించే విధానం పరిశీలించడం జరిగింది. శనివారం బొద్దూరు, జి.ఎస్.పురం, తాలాడ, గరికిపాడు గ్రామాలకు వెళ్లి స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.రఘునాధచారి, విస్తరణాధికారి, పి.ఆర్. ఆర్‌డి అదనపు విధులు, సంతకవిటి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి శతాబ్దానికి ఒకసారి జరిగే కార్యక్రమం

అరసవిల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పురాతన ఆధ్యాత్మిక సంప్రదాయాలు అరుదైన ఖగోళ దృగ్విషయాల అద్భుతమైన కలయికలో, ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది అన్వేషకులు ఫిబ్రవరి 26, 2025న మహాశివరాత్రి 2025ని జరుపుకోనున్నారు. ఈ సంవత్సరం ఆచారం విశిష్టమైనది. భారతదేశంలోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే భారీ తీర్థయాత్ర, ప్రతి 114 సంవత్సరాలకు ఒకసారి జరిగే అసాధారణ గ్రహ అమరికతో సమానంగా ఉంటుంది. ఇక్కడ సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి, శని సమకాలీకరించబడి, స్పృహ విస్తరణకు అసమానమైన ద్వారం సృష్టిస్తుంది.

## అంపురం రైల్వే ఎల్‌సి గేటు వద్ద రోడ్డు మరమ్మతు చేయండి

కంచిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఇటీవల అంపురం ఎల్‌సి గేటు వద్ద రైల్వే ఇంజనీర్లు ట్రాక్ మరమ్మతులు చేయడం వల్ల ఎల్‌సి గేటు మధ్య ఎత్తు బాగా పెరిగిపోవడం వల్ల ఎంఎస్ పల్లి వైపు వెళ్లే సుమారు 50 గ్రామాల ప్రజలు ద్విచక్ర, ఆటో, ట్రాక్టర్ బస్సులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను జెడ్‌ఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌళో సోంపేట పీడబ్ల్యు1 కు వినతిపత్రం ద్వారా శనివారం తెలియజేసి ఎల్‌సి గేటు మధ్య రోడ్డు బాగు చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

## అమ్మ మీ చిన్నారులను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి

కంచిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి మీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండంటూ తల్లిదండ్రుల ను కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు కాపాడుకోవల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందని హెచ్ఎం ఎం.సోమేశ్వరరావు పేర్కొన్నారు. ఉపాధిహామీ నుంచి తిరిగి వస్తున్న మహిళలతో ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న మధ్యాహ్న భోజనం 17 రకాల విద్యా పరికరాలు, దుస్తులు రెండు జతలు బూట్లు, బెల్టులు బ్యాగు పాఠ్యపుస్తకాలు ఇస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలు విద్యార్థులకు వర్తింపజేస్తాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మహిళలతో ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శంకరరావు, ధర్మారావు రోజారాణి శివరాం బెహరా నిరంజన్ ఖండగా కాంతారావు, జగన్మో హన్, హరికృష్ణ, లక్ష్మీ పుసరాజులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం

కంచిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కంచిలి జెడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో జరుగుతున్న జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా మండలంలో గల 121 అంగన్వాడీ కేంద్రాల్లో గల అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో 4వ రోజు శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. సోంపేటకు చెందిన సత్యం, ఢిల్లేశ్వరరావు, చరిస్మా (కుమారి)లు యోగ, ధ్యానంపై సమగ్రమైన అవగాహనతో కూడిన ప్రదర్శనలు చేస్తూ ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో ప్రతి మనిషి వ్యక్తిగత వృత్తిపరమైన జీవితంలో అనేకమైన ఒడిదుడుకులకు, ఒత్తిడికి గురై మానసికంగాను, శారీరకంగాను అనారోగ్యంకు గురవుతున్నారని, వీటి నుంచి తప్పించుకుని సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవనంతో ముందుకు పోవాలంటే సనాతనమైన, ఆధ్యాత్మికమైన జీవనంను కొనసాగించుటకు ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగా, ధ్యానం భాగంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, డిఆర్‌పిలు వై.శంకరరావు, ఎస్.గోపి, ఐ.భాస్కరరావు, మండలంలో గల 121 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ నైపుణ్యంతో ల్యాండ్ క్రూయిజర్

టెక్కలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఇంజనీరింగ్ నైపుణ్యాలతో పిటికేయం నుంచి ల్యాండ్ క్రూయిజర్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు టయోటా కిర్లోస్కర్ మోటార్స్ సేల్స్ సర్వీస్, యూజ్డ్ కార్ బిజినెస్ విభాగాధిపతి వరీందర్ వాధ్వా వెల్లడించారు. ఈ రోజు ల్యాండ్ క్రూయిజర్ 300 బుకింగ్‌లను ప్రారంభించినట్లు చెప్పారు. ఇది ప్రతిష్ట శక్తి మరియు దృఢమైన సామర్థ్యానికి చిహ్నం. ల్యాండ్ క్రూయిజర్ 300 అనేది టయోటా యొక్క ఇంజనీరింగ్ నైపుణ్యం యొక్క అత్యుత్తమ వ్యక్తీకరణ. దాని అసమానమైన విశ్వసనీయత, కమాండింగ్ ఉనికి మరియు అత్యుత్తమ పనితీరుకు ప్రసిద్ధి చెందిందన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పీఓ

సీతంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి అదనపు తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో ప్రహారీగోడ సమస్య ఉందని పీఓ దృష్టికి తీసుకు రాగా దీనిపై స్పందించిన పీఓ ప్రహారీగోడ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్త, పొడిచెత్త సేకరణపై అవగాహన

సీతంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



తడిచెత్త, పొడిచెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఈఓపిఆర్‌డి కె.సత్యం స్పష్టం చేశారు. శనివారం సీతంపేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి తడిచెత్త, పొడి చెత్త సేకరణపై ప్రజలకు వీటిపై అవగాహన కల్పించారు. ఇళ్లల్లో వినియోగించగా కుళ్లిపోయిన కూరగాయలను వేరు చేసి చెత్త సేకరణ చేసేవారికి వీటిని అప్పగించాలన్నారు. దీని ద్వారా ఇళ్లల్లో దోమల నివారణ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఎటువంటి అనారోగ్యాలు జరగకుండా ఉండడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వార్డు మెంబర్ గస్తు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సంఖ్య నమోదుకు తప్పని సిగ్నల్స్ తిప్పలు

సీతంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రైతులకు విశిష్ట సంఖ్య నమోదుకు ఫోన్ సిగ్నల్స్ తిప్పలు తప్పడం లేదు. ఈ నెల 24న రైతులకు ప్రధానమంత్రి పీఎం కిసాన్ నగదు రైతుల ఖాతాలో జమ చేయనున్నారు. దీనికి సంబంధించి సీతంపేట మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే చాలా సచివాలయాల పరిధిలో సిగ్నల్స్ లేకపోవడం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే మండలంలో సెల్ టవర్లు ఏర్పాటు చేసినప్పటికీ చాలా వరకు ప్రారంభించని పరిస్థితి నెలకొంది. మరికొన్ని ప్రారంభించినప్పటికీ ఆశించిన స్థాయిలో సిగ్నల్స్ లేకపోవడం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరో మూడు రోజుల్లో రైతు ఖాతాలో నగదు జమ కావల్సి ఉన్నా సిగ్నల్స్ లేక నమోదు కాని పరిస్థితితో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి

రేగిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త




రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్, పెంకి చైతన్యకుమార్, రెడ్‌క్రాస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరిలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్, పెంకి చైతన్యకుమార్‌ల ప్రోత్సాహంతో రేగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ టీచర్ మరియు రెడ్‌క్రాస్ నోడల్ ఆఫీసర్ బూరవిల్లి ఉమామహేశ్వరి, హెచ్ఎం వావిలపల్లి లక్ష్మణరావుల ఆధ్వర్యంలో జూనియర్ రెడ్‌క్రాస్ విద్యార్థులచే మహారక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 40 మంది యువత మరియు ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కిమిడి రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్తదాన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్యకుమార్ కొనియాడారు. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయిని బి.ఉమామహేశ్వరిని వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవిశంకర్, చైర్మన్ జి.శ్రీనివాసరావు, శివప్రసాద్, సంతోష్, ప్రదీప్, గౌతమ్, జల్లు శివ, రెడ్‌క్రాస్ సత్యనారాయణ, రేగిడి మండల యువత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ కార్మికులపై టీచర్ దందా..?

### -పోలీసులకు కార్మికులు ఫిర్యాదు

ఆముదాలవలస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



నియోజకవర్గంలోని సరుబుజ్జిలి, బూర్జ, ఆము దాలవలస మండలాలకు చెందిన క్వారీ కార్మికులపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు దందా వ్యవహరిస్తున్న తీరుపై కార్మికులు నిరసన తెలుపుతూ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బూర్జ మండలం కొరగాం రెవెన్యూ పరిధిలో ఉన్న ముంగన్న కొండపై 20 సంవత్సరాల నుంచి సుమారు 150 కుటుంబాల రాళ్ల తవ్వకాలతో జీవనోపాధి పొందుతున్నామని కార్మికులు తూలుగు శ్రీరాములు, గొజ్జల సింహాచలం, గుద్దల చంద్ర, గుజ్జుల రమణ, తాడేల మల్లేసు, తాడేల కృష్ణ, వి.రమణ, పిట్ట దాలయ్య విలేకర్లకు తెలిపారు. అయితే ముంగన్న కొండ పరిసర ప్రాంతాల్లో ఆనుకుని ఉన్న ప్రభుత్వ డి పట్టా భూములను రొట్టవలస గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాఉడు కొనుగోలు చేసి క్వారీ కార్మికులపై పెత్తనం చెలాయిస్తున్నాడని ఆరోపించారు. క్వారీ ప్రాంతానికి చేరుకోవాలంటే తాను కొనుగోలు చేసిన ప్రభుత్వ భూముల్లో నడవడానికి డబ్బులు చెల్లించాలిన డిమాండ్ చేస్తూ దందా సాగించగా బ్రతుకు తెరువు లేక గత పది సంవత్సరాల నుంచి నెలవారి సుంకం చెల్లిస్తూ కూలి పని చేసుకునే వాళ్లమని వారు తెలిపారు. అయితే గత కొంతకాలం నుంచి క్వారీలో సరైన ఉపాధి లేక ఇతరత్రా ప్రాంతాలకు వలస వెళ్లి అక్కడ కూడా పనులు లేకపోవడంతో పొట్ట చేత పట్టుకుని తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నామని వారన్నారు. మళ్లీ క్వారీ పనితో కుటుంబాలను పోషించుకోవాలని ఆలోచనతో ఇటీవల రాళ్ల తవ్వకాలకు వెళ్లగా సదరు ఉపాధ్యాయుడు ప్రతి నెల ఒక్కో కార్వరీ కార్మికుల బృందం పది వేల రూపాయలు చెల్లిస్తేనే డీపట్టా భూముల్లో నడవడానికి అంగీకరిస్తానని హుకుం జారీచేసి భయబ్రాంతులకు గురి చేస్తున్నాడని క్వారీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు పెద్దలకు ఈ విషయం పరిష్కరించాలని కోరినప్పటికీ సదరు ఉపాధ్యాయుడు యొక్క చరిత్ర తెలిసిన వ్యక్తులు ఎవరు తమకు న్యాయం చేయలేదని చేసేది లేక ఆముదాలవలస సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాగే సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు బూర్జ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసి సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుని తమ కుటుంబాలను పోషించుకునే విధంగా క్వారీలో రాళ్ల తవ్వకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని కార్మికులు కోరినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను నేరుగా అందించడానికే ప్రజాదర్బార్

ఆముదాలవలస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలను ప్రజలకు నేరుగా అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రజాదర్బార్ పెట్టారి ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వినతుల రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి మరియు వారి సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. నియోజకవర్గంలో ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే నేరుగా తన కార్యాలయానికి వచ్చి వినతులు ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండటం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. నిరుద్యోగుల కోసం ఇతర దేశాల్లో ఉన్న పరిశ్రమలను రప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత వైకాపా హయాంలో బ్రష్టు పట్టించిన వ్యవస్థలను ముఖ్యమంత్రి చక్క దిద్దుతున్నారని అన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత జగన్మోహన్‌రరెడ్డిదేనని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కాళింగ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పేడాడ సూరపనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన

కంచిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని కంచిలి, జలంత్రకోట, గోకర్ణపురం పంచాయతీలలో ఎంపీడీఓ వి.తిరుమలరావు సందర్శించి ఇంటింటికి వెళ్లి డస్ట్‌బిన్స్ (చెత్త డబ్బాలు) ద్వారా చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని తడి చెత్త, పొడి చెత్త రెండు వేర్వేరు డబ్బాలలో వేసి ఆయా పంచాయతీల పరిధిలో ఉన్న గ్రీన్ అంబాసిడర్ ద్వారా చెత్త సంపద కేంద్రాలులకు తరలించడం ద్వారా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి. మరియు ఎస్‌డబ్ల్యుపిసి షేడ్స్ ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసి అమ్మడం ద్వారా పంచాయతీలకు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. అనంతరం శాసనాం గ్రామ పంచాయతీ పరిధిలో ఎంజిఎన్ఆర్ జిఎస్ ద్వారా అవుతున్న చెరువు పనిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జి.ధనుంజయ ఏపీఓ ఎంజిఎన్‌ఆర్‌జిఎస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

### దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఉండరాదు -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశం

జలుమూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మహాశివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఉండరాదన్నారు. ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా శ్రీముఖలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో మూడు రోజుల పాటు (ఈ నెల 26,27,28 తేదీల్లో) జరగనున్న మహాశివరాత్రి మహోత్సవ వేడుకల ఏర్పాట్లుపై శ్రీముఖలింగేశ్వరస్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో శనివారం ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఎంత మంది వస్తున్నది తదితర వివరాలను ఈఓను ఆయన అడిగి తెలుసుకున్నారు. లైటింగ్, డెకరేషన్ ఏర్పాటు చేయాలని దేవస్థానం ఈఓని ఆదేశించారు. తాగునీటి సౌకర్యం అంతా ఈఓ చూసుకోవాలని, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎహసాన్ భాషాతో ఎంత జనాభాకు ఎంత తాగునీరు అవసరమో చర్చించి తెలియజేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు మహిళలకు, పురుషులకు వేర్వేరుగా ఉండాలని చెప్పారు. మొబైల్ టాయ్‌లెట్లు ఎనిమిది అవసరం అవుతాయని చెప్పారు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి శానిటేషన్ చేయించాలన్నారు. భక్తులు ఎక్కడ నుంచి వస్తున్నది అడుగగా టెక్కలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, సరుబుజ్జిలి, కొమనాపల్లి, ఆముదాలవలస, హిరమండలం, గొట్టాబ్యారేజీ, కరకవలస, పాలకొండ రాయిఘుడ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని ఈఓ కలెక్టర్ వివరించారు. శ్రీముఖలింగం గ్రామానికి అందుబాటులో ఉన్న చల్లవానిపేట జంక్షన్, కొమనాపల్లి, కరకవలస పంచాయతీల నుంచి క్లీనింగ్‌కు సిబ్బందిని ఏర్పాటు చేయాలని డీపీఓను ఆదేశించారు. మెడికల్ టీం 4, అంబులెన్స్‌లు 4 ఉండాలని డిఎంహెచ్ఓను చెప్పారు. మెడికల్ టీంలు 24 గంటలు ఉండాలని చెప్పారు. చల్లవానిపేట జంక్షన్ వద్ద పార్కింగ్‌కు స్థలం ఉందని టెక్కలి డిఎస్పీ ఎవిఎస్ఎన్.మూర్తి కలెక్టర్‌కు వివరించారు. జనాలను నియంత్రించడానికి బారికేడింగ్, నది వద్ద లోపలి కొంత వరకు ఉండాలని చెప్పారు. వచ్చే భక్తులకు రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నదిలో ఎంత వరకు వెళ్లాలనేది లిమిట్ ఉంటుందని చెప్పారు. కంట్రోల్ రూం ఎక్కడ ఏర్పాటు చేస్తున్నది డీఎస్పీని ఆయన అడిగి తెలుసుకున్నారు. వంశధార నది నీరు ఎంత ఉన్నది ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశిస్తూ జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ నుంచి డిఎం శర్మ మాట్లాడుతూ భక్తుల రవాణాకు ఇబ్బందులు లేకుండా బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. నది వద్ద మహిళలు స్నానాలు అనంతరం డ్రస్ ఛేంజింగ్ రూంలు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. దేవస్థానం నుంచి మహాశివరాత్రి వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లుపై ఆలయ ఈఓ ప్రభాకరరావును కలెక్టర్ అడుగగా దర్శనాలకు వచ్చే భక్తులకు లైన్లు, టెంట్లు, తాగునీరు, ఉచిత ప్రసాదాలు, తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు ఈఓ కలెక్టర్‌కు వివరించారు. మొట్టమొదట స్వామి దర్శనం అనంతరం నదిలో స్నానంకు వెళతారని పేర్కొన్నారు. టికెట్ దర్శనం, ఉచిత దర్శనాలు ఉంటాయన్నారు. 26న ఉదయం 3 గంటలకు దర్శనం ప్రారంభమవుతుందని, అక్కడ నుంచి దర్శనాలు కొనసాగుతాయని కలెక్టర్‌కు తెలిపారు. దేవాలయంలో ఏర్పాట్లు భక్తులకు సౌకర్యంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశానంతరం ఆలయంలో భక్తులకు చేసిన ఏర్పాట్లును పరిశీలించి క్యూలైన్లపై ఈఓతో చర్చించారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఉండకూడదన్నారు. నది పరిసర ప్రాంతాలను పరిశీలించి పోలీసు అధికారులతో చర్చించారు. వంశధార నదిలోకి స్నానాలకు వెళ్లే భక్తులక దారి మధ్యలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నదిలోకి స్నానాలకు వెళ్లే మార్గంలో డ్రోన్లు ఏర్పాటు చేయాలని ఆర్డీఓ సాయి ప్రత్యూషను ఆదేశించారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయిప్రత్యూష, టెక్కలి డిఎస్పీ ఎవిఎస్ఎన్.మూర్తి, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, డిఎంహెచ్ఓ బాలమురళీకృష్ణ, తహాశీల్దార్ రామారావు, శ్రీముఖలింగం సర్పంచ్ టి.సతీష్, మాజీ సర్పంచ్ తర్ర బలరాం, పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు,

**ఋణగ్రహీత చిరునామా:** 1. మెస్సర్స్ వారాహి నారాయణ గణపతి సిమెంట్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీమతి పదాల బేబి రెడ్డి,** భర్త : పదాల రామచంద్రారెడ్డి, బురగం గ్రామం & పంచాయితీ, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా., 2. **శ్రీమతి పదాల బేబి రెడ్డి,** భర్త : పదాల రామచంద్రారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. 3. **శ్రీ పదాల రామచంద్రారెడ్డి,** తండ్రి : సూరారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. 4. **శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి,** తండ్రి: సత్యనారాయణ రెడ్డి, డి.నెం.4-8, పల్లపు వీధి, కుటుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533264. 5. **శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి,** తండ్రి : కర్రి సత్యనారాయణ రెడ్డి, గాంధీ నగర్, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 01-11-2023న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.01-11-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.98,69,534/-** (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) **+ తేది.02.11.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.25.01.2024న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 31-01-2024న (ఈనాడు : శ్రీకాకుళం జిల్లా (తెలుగు)** మరియు **ది హిందూ : విశాఖపట్నం అవుట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.01-11-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు**

**1. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి :**
**ఐటమ్ నెం.1:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి చివర, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.17-407 వద్ద సర్వే నెం.220/4 లోని V ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 40 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 2000 చ॥అ॥లు లేదా 222.22 చ॥గ॥లు మరియు 186.66 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ప్లాట్ నెం.6 ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : బెండ్లం దామోదరం గారి ఖాళీ స్థలం, **దక్షిణం** : పూట్ల గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర** : బొండపల్లి సింహాచలం గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : రాజమార్గం (రోడ్డు).
**ఐటమ్ నెం.2:** శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి వెనుక వైపు, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.18-256 వద్ద సర్వే నెం.220/4 ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 20 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 1000 చ॥అ॥లు లేదా 112 చ॥గ॥లు మరియు 93.33 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : పదాల రామచంద్రారెడ్డి, తాడి సూర్యనారాయణ రెడ్డి గార్ల ఖాళీ స్థలం, **దక్షిణం** : పూట్ల మోహన్ దాస్ గాంధీ గారి ఖాళీ స్థలం, **పడమర** : తేజేశ్వరరావు గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : రాజమార్గం (రోడ్డు).

**2. శ్రీ పదాల రామచంద్రారెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి :**
శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, బురగం పంచాయితీ, బురగం గ్రామం వద్ద **1.** సర్వే నెం.40/5ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **2.** సర్వే నెం.40/4 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **3.** సర్వే నెం.40/11ఎ లోని ఎ.0.09 సెంట్లు లేదా 0.036 హెక్టార్లు, **4.** సర్వే నెం.40/6ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **5.** సర్వే నెం.40/10ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **6.** సర్వే నెం.40/8ఎ లోని ఎ.0.24 సెంట్లు లేదా 0.096 హెక్టార్లు, **7.** సర్వే నెం.40/9ఎ లోని ఎ.0.16 సెంట్లు లేదా 0.064 హెక్టార్లు, **8.** సర్వే నెం.40/2 లోని ఎ.0.05 సెంట్లు లేదా 0.020 హెక్టార్లు, **9.** సర్వే నెం.41/2ఎ లోని ఎ.0.12 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, **10.** సర్వే నెం.41/3ఎ1 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **11.** సర్వే నెం.39/14ఎ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **12.** సర్వే నెం.39/9ఎ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, **13.** సర్వే నెం.39/3 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, **14.** సర్వే నెం.39/5 లోని ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు, **15.** సర్వే నెం.39/12ఎ లోని ఎ.0.01 సెంట్లు లేదా 0.004 హెక్టార్లు, **16.** సర్వే నెం.40/3 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, **17.** సర్వే నెం.39/10ఎ లోని ఎ.0.03 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు, **18.** సర్వే నెం.39/13ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **19.** సర్వే నెం.40/1 లోని ఎ.0.06 సెంట్లు లేదా 0.024 హెక్టార్లు, **20.** సర్వే నెం.40/7ఎ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, **మొత్తం ఎ.1.79 సెంట్లు లేదా 0.716 హెక్టార్లు లేదా 8663.6 చ॥గ॥లు లేదా 7277.42 చ॥మీ॥ల విస్తీర్ణం** గల మెట్ట భూమి యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** నీటి కాలువ, **దక్షిణం** : గుర్రు లక్ష్మీ నారాయణ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **పడమర** : గుర్రు చంద్రమ్మ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, **ఉత్తరం:** జలాంత్రకోట రోడ్డు మరియు గుర్రు చంద్రమ్మ & ఇతరుల మెట్ట భూమి.

తేది: 20-02-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## భక్తులకు అసౌకర్యాలు కలగకూడదు : ఆర్డీఓ

చీపురుపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖాధికారులు సమన్వయంతో పనిచేసి శ్రీశ్రీశ్రీ కనకమహాలోక్ష్మి అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని చీపురుపల్లి ఆర్డీఓ జి.సత్యవాణి అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యవాణి మాట్లాడుతూ మార్చి నెల 2,3,4 తేదీలలో చీపురుపల్లిలో జరగనున్న శ్రీశ్రీశ్రీ కనకబహాలక్ష్మి అమ్మవారి జాతరకు మూడు రోజులపాటు లక్షలాది మంది భక్తులు దర్శించుకనున్నారని ఆమె వివరించారు. జారతలో తాగునీరు, అత్యవసర వైద్యసేవలు, అగ్నిమాపక సేవలతో పాటు విద్యుత్‌శాఖల అధికారులు కూడా అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర వైద్య సేవలకు సంబందించి జాతర ప్రాంగణంలోని శిబిరాన్న ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో సేవలను అందజేయాలని ఆమె కోరారు. పోలీసు శాఖకు సంబందించి మూడు రోజులు పాటు భక్తులు పత్రిగా జాతరలో పాల్గొంటున్న సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ప్రత్యేకించి భక్తుల రాకపోకలతో పాటు దర్శనం చేసుకునే సమయంలో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. చీపురుపల్లి, శ్రీకాకుళం ప్రధాన రహదారులు జాతర జరుగుతున్నందున భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వాహనాల రాకపోకలతో భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదన్నారు. నిర్దేశిత ప్రాంతాలలో వాహనాలో పార్కింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జాతర ప్రాంగణ పరిసరాలలో బెల్ట్‌షాపులు నిర్వహించి మద్యం అమ్మకాలు జరగకుండా సంబందిత శాఖాధికారులు ముందుస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి తహశీల్దార్ ఎన్.రాజారావు, సిఐ జి.శంకరరావు, ఎంపిడివో ఐ.సురేష్, దేవాదాయశ్శాఖ ఈవో శ్రీనివాసరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సుదీర్, ఎస్.ఐ ఎల్.దామోదరరావు, విద్యుత్, అగ్నిమాపక, పంచాయతీరాజ్ తదితరశాఖాధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా రేగిడి లక్ష్మణరావు నియామకం



మెరకముడిదాం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మెరకముడిదాంకు చెందిన రేగిడి లక్ష్మణరావు జిల్లా వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పార్టీ అదిష్టానం నియమించింది. అదిష్టానం తనను జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల జిల్లా పార్టీ అద్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి అదిష్టానం ఆదేశాలు తుచా తప్పకుండా పాటిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని రేగిడి వ్యక్తం చేశారు.

## కోళ్ళఫారం షెడ్‌లు ఎత్తివేయాలి

దత్తిరాజేరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని సరేయవలస గ్రామానికి కూతవేటు దూరంలో ఐదు ఎకరాలలో కోళ్ళఫారం షెడ్‌లు గత నాలుగు సంవత్సరాలు నుంచి కోళ్ళ ఫారం నడుపుతున్నారని గ్రామానికి చెందిన సాలాపు గౌరునాయుడు, లక్ష్మణాయుడు, లక్ష్మణ్, సంతోష్, అప్పారావుతో పాటు కొంతమంది రైతులు మహిళలు ఎత్తివేయాలని కోళ్ళ ఫారం ముందు గ్రామస్తులు శనివారం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ కోళ్ళ ఫారం షెడ్‌లు వల్ల మా గ్రామానికి, మా ఇళ్లల్లోకి దుర్వాసనతో భరించలేకపోతున్నామని మా ఇళ్లల్లోకి ఈగలు, దోమలు అధికంగా చేరి వాటి వల్ల విష జ్వరాలు, చర్మవ్యాధి జబ్బులు మా గ్రామాన్ని పట్టిపీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోళ్ళఫారం మూసి వేయకపోతే దరా ్నను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మా గ్రామాన్ని ఆదుకుంటారని కోరుకుంటున్నామని తెలిపారు.

## గైర్హాజరైన అధికారులపై సభ్యులు సీరియస్

మక్కువ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వమించారు. వివిధ శాఖల అధికారులు ఆ శాఖ పనుల తీరును సభ్యులకు వివరించారు ఆర్టీసీ అధికారులకు పలుమార్లు బస్సులను పునరుద్దరించమని కోరినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవ దంతో ఆ శాఖాదికారులు పట్ల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభధ్యక్షులు ఎంపిపి మ(రిపారమ్మ జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావులు పశు వైద్యాధికారి తమ శాఖ కేటాయించిన సమయంలో అధికారి హాజరు కాకపోవడంతో ఆయన ఎంపిడివో స్వరూపారాణికి ఏఏ శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలకు ఒకసారి అయ్యే సమావేశానికి రాని అధికారులు తీరును ఆయన తప్పుబట్టారు. హాజరుకాని పశువైద్యాధి కారిపైన, ఐటిడిఎఈ ప్రాజెక్టు ఏఈ, ఆర్అండ్‌బి ఏఈలపైన జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయమని ఎంపిడివోకి సూచించారు. దీనిపై ఎంపిడివో స్వరూపరాణి ఆయా శాఖాధికారులపై తగు చర్యలు నిమిత్తం జిల్లా కలెక్టర్ నివేదిక ఇవ్వనున్నట్లు ఆమె వెల్లడించారు.

## జ్ఞానజ్యోతి ట్రైనింగ్‌లో అంగన్వాడీలు బిజీ బిజీ

సాలూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల్లో జ్ఞానజ్యోథి శిక్షణ తరగుతుల్లో భాగంగా ప్రీ స్కూల్ పౌండేషన్ ఇంకా న్యూమర్సీ అవగాహన కార్యక్రమం పట్టణ ప్రభుత్వ హైస్కూల్లో ఐసిడిసి ఇన్‌చార్జి పివో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆరు రోజుల ట్రైనింగ్ నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం అందులో భాగంగా డిర్పీఎస్ త్రినాద్ అంగన్వాడీ కార్యకర్తలకు కొత్త కొత్త పద్దతులలో విద్యా వ్యవస్థ మారిన అనుగుణంగా ప్రీ స్కూల్ పిల్లలకు తరగతులు నిర్వహించాలని అవగాహన కల్పించారు. అంతేకాకుండా జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ 120 రోజులు సర్టిఫికేట్ కోర్స్ ఉంటుందని అలాగే నాలుగు రోజుకు సంబందించి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని డిఆర్పీ తెలిపారు. ఈ ట్రైనింగ్ అంగన్వాడీ కార్యకర్తలు బిజీబిజీగా ఉనానరు. సూపర్‌వైజర్ భారతి, తిరుపతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు శ్యామల, సత్యసూర్యకళ, భారతి, విజయ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపరిశ్రమ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

చీపురుపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పాడిపరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం రాయితీలను అందజేస్తుందని చీపురుపలి పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శారద అన్నారు. వేసవి కాలంలో పశుగ్రాస కొరత నివారణకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు పశు సంవర్ధకశాఖ వారి ద్వారా 75 శాతం రాయితీతో రైతులకు పంపిణీ చేయుట కోసం పశుగ్రామ విత్తనాలు సిద్దంగా ఉన్నాయని పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.శారద శనివారం నాడు వివరించారు. చీపురుపల్లిలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. సిఎస్‌హెచ్ 24 ఎంఎఫ్ జొన్నరకం గడ్డి విత్తనాలు సరఫరా చేస్తున్నామని ఆమె వివరించారు. చీపురుపల్లి మండలానికి గాను ఒక టన్ను గడ్డి విత్తనాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పశు సంవర్ధకశాఖవారి ద్వారా సరఫరా చేసిందన్నారు. ఐదు కేజీల గడ్డి విత్తనాల ప్యాకెట్ పూర్తి ఖరీదు 460 రాగా 75 శాతం సబ్సిడీపైన రైతుకలు అందజేస్తున్నామన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు గడ్డి విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశామనానరు. విత్తనాలు కావాల్సిన రైతులు తమ పరిధిలో గల రైతు సేవా ఏకంద్రాల్లో ఉన్న పశు సంవర్ధకశాఖ సహాయకులను సంప్రదించాలని చీపురుపల్లి ప్రాంతీయ పశు వైద్యశాల, అసిస్టెంట్ డైరెక్టర ఆర్.శారద తెలియజేశారు.

## ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జమదగ్ని

నెల్లిమర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



నెల్లిమర్లలోని బాలికోన్నత పాఠశాలలోని ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని శనివారం సెక్టోరియల్ ఆఫీసర్, ఉద్యానశాఖ డిడి జమదగ్ని పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం చేసిన ఏర్పాట్లుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు, ఎస్ఐ గణేస్, రూట్‌ఆఫీసర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశపాత్రునిపాలెంలో భూలోకమాంబ ఉత్సవం



కొత్తవలస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

మండలంలోని దేశపాత్రుని పాలెం గ్రామంలో ఆదివారం శ్రీ భూలోక మాంబ అమ్మవారి ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం ఊరేగింపుగా జాతర ప్రారంభ మవుతుం దన్నారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అనంతరం మద్యాహ్నం భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రాంగణ ఎంపికలో 29 మంది అవంతీస్ విద్యార్థులకు ఉద్యోగాలు

గరివిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన ప్రాంగణ ఎంపికల్లో 29 మంది అవంతీస్ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. ఏసిఎస్ హెల్త్‌కేర్ సంస్థ ప్రతినిధులు కళాశాలలో నిర్వహించిన రాత, ఇంటర్వ్యూల్లో కళాశాలకు చెందిన అన్ని విభాగాల బిటెక్ విద్యార్థులు 83 మంది హాజరయ్యారు. వారిలో 29 మంది విద్యార్థులు ఉగ్యోగాలుకి ఎంపికయ్యారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగుళూరులో ఆ సంస్థ బ్రాంచ్‌ల్లో ఉద్యోగాలు ఎంపికైన విద్యార్థులు ఉద్యోగాలు చేయాల్సి ఉంటుంది. వార్షిక వేతనం మూడు లక్షలు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు జూన్ కిరణ్, బీమిసింగ్ వెల్లడించారు. తమ కళాశాలకు చంఎదిన 29 మంది బిటెక్ విద్యార్థులకు క్యాంపెస్ ఇంటర్వూ ్యలో ఉద్యోగాఉల లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువాప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, కళాశాల ప్లేస్‌మెంటు అధికారి అబిలాష్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## ఉచిత ఆర్థో మెగా మెడికల్ క్యాంపునకు మంచి స్పందన

శృంగవరపుకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఎస్.కోట సంజీవని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద శనివారం ఉచిత ఆర్థో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ప్రముఖ ఆర్థో పెడిక్స్ వైద్యులు మళ్ల వేణు పర్యవేక్షణలో నిర్వహించిన మెగా క్యాంపు నకు పలు ప్రాంతాల నుంచి బారీ సంఖ్యలో రోగులు తరలివచ్చారు. శిబిరానికి వచ్చిన మొత్తం 250 మంది రోగులకు ముందుగా ఆర్థో వైద్యులు మళ్ల వేణు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇక వైద్య పరీక్షలు అనంతరం ఇందులో కొంతమంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయగా మరో 14 మంది రోగులు మోకాలకు అలాగే నలుగురు రోగులకు తుంటి ఆపరేషన్లు చేయాల్సి ఉందని గుర్తించామని వైద్యులు వేణు తెలిపారు. వీరికి త్వరలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని ఆయన తెలిపారు. మొత్తం మీద ఉచిత ఆర్థో మెగా మెడికల్ క్యాంపునకు మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎ.చంద్రశేఖర్, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు

గజపతినగరం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్థానిక ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో గల బొండపలి మండలం రాచకిండాం గ్రామంలో సిఐ జి.జనార్ధన రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన దాడుల్లో పది మద్యం సీసాలతో సంగిరెడ్ల కృష్ణ అనే వ్యక్తి పట్టుబడ్డాడు. కృష్ణను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి మద్యం సీసాలు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ జనార్ధనరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐ పి.నరేంద్రకుమార్, హెడ్ కానిస్టేబుల్‌లు మహమ్మద్ జి.బాషా, లోకాబిరామ్, రాజు, కానిస్టేబుళ్లు బి.గంగాధరుడు, వి.అప్పారావు, ఎ.అప్పారావు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను 2025-26లో ఆరోతరగతి ప్రవేశాలకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎల.కోట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు. ఈ నెల 25 నుంచి మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 20న ఐదోతరగతి స్థాయి సిలబస్‌పై పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు. ఎస్.సి.ఎస్టి విద్యార్థులకు 75/- ఓబిసి విద్యార్థులకు 150 రూపాయలు పరీక్ష పీజు ఉటుందన్నారు. అర్హత కలిగి ఐదోతరగతి పాసైన ప్రస్తుతం ఐదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు మీ సేవలో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇక్కడ 6లో ప్రవేశం పొందిన వారికి 12వతరగతి వరకు చదువును కొనసాగించే వీలుంటుందన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా



రామభద్రపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలో గల గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టామని ఎస్.ఐ వెలమల ప్రసాదరావు కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం మహిళ పోలీస్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం బెల్ట్‌షాపు గ్రామాల్లో లేకుండా నివారించాలని గంజాయి ఇతర మత్తుపదార్థాల రవాణాపై దృష్టి సారించాలని తెలిపారు. తరుచూ భార్యభర్తల తగువులు విషయంలో వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు. గ్రామా రోడ్డు అక్రమాలు వీధిలలో రోడ్డుపై కావాలనే అడ్డంకులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రెండు రోజులు సెమినార్

బొబ్బిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

బొబ్బిలిలో ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆద్వర్యంలో రెండురోజులు సెమినార్ నిర్వహిస్తున్నట్లు బొబ్బిలి ఇండియన్ మెడికల్ అసోషిషేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుల్ల రామనరేష్ తెలియజేసారు. ఈకార్యక్రమం టిబిఆర్ కన్వెన్షన్ ఆహులులో రెండురోజులు పాటు జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రెండుతెలుగు రాంప్రాలకు చెందిన నిష్ణాతులైన వైద్యులు సెమినార్‌లో పాల్గొని వారియొక్క అమ్యూలమైన సలహాలు అందజేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ దివాకర్‌బాబు, డాక్టర్ అర్ కృష్ణకుమార్ ఒకప్రకటనలో తెలియజేసారు.

## ఆత్మహత్యయత్నం ఘటనపై విచారణకు కలెక్టర్ ఆదేశం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

నెల్లిమర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన రైతు ఆత్మహత్యా యత్నం సంఘటనపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందించారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ చేసి నివేదిక అందించాలని విజయనగరం ఆర్‌డిఓ దాట్ల కీర్తిని ఆదేశించారు. మండలంలోని గుషిణి పంచాయితీ చనమల్లుపేటకు చెందిన చనమల్లు అబద్దం తన బూమి వివరాలను ఆన్‌లైన్ చేయాలని కోరగా అధికారులు కాలయాపన చేస్తుండడంతో చివరకు పురుగుల మందు తెచ్చుకుని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. పనిజరగాలంటే తనకు మూడు లక్షల రూపాయిలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు డిమాండ్ చేస్తున్నారని బాధిత రైతు ఆరోపించాడు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## అవాకులు, చెవాకులు పేలితే రాజకీయంగా పుట్టగతులుండవు..!

### బొత్సవ్యాఖ్యలకు మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే అదితి కౌంటర్

విజయనగరం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి



సంక్షేమం గురించి వైసీపీ నాయకులు మాట్లాడడం హాస్యాస్ప దంగా ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు ఆక్షేపించారు. సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్య నారాయణ చేసిన వ్యాఖ్యలపై కొండపల్లి, అదితి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొండపల్లి మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రజా ప్రతినిధులు ప్రజా సమ స్యలను విస్మరించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో రైతుకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పాతరేశారని దుయ్యబట్టారు. సీఎం చంద్ర బాబుపై బొత్స చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండపల్లి తప్పుబట్టారు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సీనియర్ నాయకుడైన బొత్సకు తగదన్నారు. జగన్ తన పాలనలో ధరల స్థిరీకరణ నిధులను దారి మళ్ళించారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆచితూచి అడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారం కోలో ్రయిన వైసీపీ నాయకులు హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కొండపల్లి విమర్శించారు. చంద్రబాబు గురించి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బొత్స అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, రైతు ద్రోహి లాంటి కామెంట్స్ చేయడం సమంజసం కాదని, ఇలాంటి మాటలు మాట్లాడితే రాజకీ యంగా పుట్టగతులుండవని అన్నారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మాట్లా డుతూ చట్ట సభలో ప్రజా సమస్యలపై చర్చించాలని ప్రజలు పదకొండు మందిని శాసనసభకు పంపితే వాళ్ళంతా తమ బాధ్యతను విస్మరించి శాసనసభ సమావేశాలకు డుమ్మా కొడుతున్నారని విమర్శించారు. ఇలాంటి వాళ్ళు చట్ట సభల్లో ప్రవేశించేందుకు అర్హులా కాదా అనే విషయాన్ని ముమ్మందు ప్రజలే నిర్ణయిస్తారని ఆమె పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డులో జగన్ హాస్యాస్పదమైన నటన ప్రదర్శించారని ఆమె ఎద్దేవా చేశారు. పలువురు టీడీపీ నాయకులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## కళాకారులు నిత్యం ప్రజల్లో జీవించి ఉంటారు : లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ

నెల్లిమర్ల, పిబ్రవరి 22 ప్రభాతవార్త



కళాకారులు ప్రజల్లో నిత్యం జీవించి ఉంటారని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో జరుగుతున్న శ్రీ ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పరిషత్‌లో రెండో రోజు శుక్రవారం రాత్రి జరిగిన సభా కార్యక్రమానికి బాబ్జి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలతోనే సమాజాన్ని జాగృతం చేయగలమని అన్నారు. స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారు కళ కోసం జీవించారని అన్నారు. ఆయన సాధించిన అవార్డులు, కీర్తి ప్రతిష్టలు ఆయన నటనా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. కళలను, నాటక రంగాన్ని ఆదరించాలని అన్నారు. నాటకం ఎంతో సందేశాన్ని ఇస్తుందని, ఎనో ్న సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ఈపు విజయ్‌కుమార్, ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, చనమల్లు వెంకటరమణ, లెంకఅప్పలనాయుడు, గ్రామ పెద్దలు ఎం.ఎం.నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్, తమ్ము వెంకటరమణ, కాళ్ల రాజశేఖర్, మద్దిల సూరిబాబు, డొంక కృష్ణ, జనా ప్రసాద్ ,కిల్ల ంపల్లి రామారావు, కనకల పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం శ్రీకాకుళం జిల్లా బొరివంకకు చెందిన శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం కళాకారులు ప్రదర్శించిన కొత్త పరిమళం నాటిక, విజయనగరం సౌజన్య కళా స్రవంతి ఉత్తరాంధ్ర కళాకారులు నటించిన దేవరాగం నాటిక అందర్ని ఆకట్టుకున్నాయి. కొత్త పరిమళం నాటికను కాంద్రేగుల శ్రీనివాసరావు రచించగా, కెకెఎల్ స్వామి నాటకీకరణ చేసి దర్శకత్వం వహించారు. అలాగే దేవరాగం నాటికకు మూలకథ సలీం రాయగా, కెకెఎల్ స్వామి నాటకీకరణ, దర్శకత్వం వహించారు.

## ఉపాధి పనులు పరిశీలించి డుమా పిడి

గజపతినగరం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



గంగచోళ్ళపెంట పంచాయతీలో ఉపాధి పనుల్లో భాగంగా చేపడుతున్న కేటల్‌షెడ్ పనులు, ఫారం పౌండ్, సోక్ పేట్, రింగ్ ట్రెంచ్ పనులను జిల్లా డుమా పిడి ఎస్.శారదాదేవి శనివారం పరిశీలించారు. పనులు వద్ద కల్పిస్తున్న సౌకర్యాలపై వేతన దారులతో మాట్లాడారు. పనుల నిర్వహణపై ఏపీవో రామారావుకు పలు సూచనలు చేశారు. పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపివో రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన : ఎంపిడిఓ

మక్కువ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు మేరకు జిల్లా పంచాయతీ అధికారి సూచనలు ప్రకారం ఎంపిడిఓ డిడి స్వరూపారాణి, ఈవోపిఆర్‌డి దేవకుమార్ ఆధ్వర్యంలో మక్కువ మండలం అనిన గ్రామ పంచాయతీలో శనివారం ఆదివారం ఇంటి ఇంటి చెత్త సేకరణ చేస్తూ ప్రజలకు అవగాన కల్పించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు శనివారం ఉదయం ఆరు గంటల నుంచి గ్రామంలో ఉన్న ్రతి ఇంటికి వెళ్ళి చెత్త సేకరణ చేయడం జరిగింది. ఇందులో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా తీసుకోవడం అది చెత్త నుంచి సంపద యారీ కేంద్రానికి తరలించి అక్కడ చెత్త నుంచి సంపద తయారీ చేయడంపై గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు.

## పంచాయతీల పరిశుభ్రతే ధ్యేయం



గరివిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పంచాయతీలు పరిశుభ్రతే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని ఈవోఆర్‌డిఅండ్ పి.ఆర్.ఎల్. పుష్పాంజలి అన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. శనివారం కొండపాలెం మేజర్ పంచాయతీలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు పరిశుభ్రత క్యాక్రమాన్ని ఈవోఆర్‌డి పుష్పాంజలి పర్యవేక్షణలో పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఎస్.నాగమణి ఆద్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాలువల్లో పేరుకుపోయిన మురుగు తొగించారు. చెత్తను నిర్మూలించారు. కాలువల్లో బ్లీచింగ్, ఇతర క్రిమిసంహారక మందులు చల్లారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరిస్తున్న క్లాప్‌మిత్రల

లక్కవరపుకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు క్లాప్ మిత్రలు చెత్త సేకరణ ఇంటింటికి వెళ్ళి సేకరించారు. క్లాప్ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పట్టణ ప్రజలకి మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రభుత్వ ఉద్దేశ్యమని ఈ చెత్త సేకరణలో తడి, పొడి చెత్త వేరు చేసి సేకరిస్తున్నామని ఈవోపిఅండ్ ఆర్‌డికే ఎస్ఎస్ఎస్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కుమార్ తెలిపారు.

23-2-25 TERA PAGE 8.qxdo/p:23-2-25 TERA PAGE 8.qxd 1/1/02 5:48 AM Page 1



# 'భైరవం' థీమ్ సాంగ్ లాంచ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో భైరవం మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు, పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. మేకర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భైరవం థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 26 రానున్న మహా శివరాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈపాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్పశక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తూ, శివుని ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. అతని ఎక్స్‌ప్రెషన్స్, మూమెంట్స్ డివైన్ ఎనర్జీని అందించాయి. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. క్యారెక్టర్‌ఇంటెన్స్ పవర్ అద్భుతంగా వుంది. ఒక ఆలయం ముందు చిత్రీకరించబడిన విజువల్స్ అద్భుతంగా వున్నాయి. పాటకు ఆధ్యాత్మికతని జోడిస్తాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమవుతున్నందున, ఈ పాట భైరవం పై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రంలో నారా రోహిత్, మనోజ్ మంచు, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ హరి కె వేదాంతం, ఎడిటింగ్ చోటా కె ప్రసాద్. ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు. భైరవం సమ్మర్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధామోహన్, సమర్పణ: డాక్టర్ జయంతి లాల్ గడ (పెన్ స్టూడియోస్) సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి.



# 'మజాకా' నుంచి సొమ్మసిల్లి పోతున్నావే సాంగ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ మజాకా, త్రినాథ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తోంది. టీజర్, విడుదలైన పాటలు ఇప్పటికే అంచనాలను రేకెత్తించాయి, ప్రేక్షకులను అలరించే హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతున్నాయని ప్రామిస్ చేశాయి. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్‌లపై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సల్ నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. నిర్మాతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫోక్ సాంగ్ సొమ్మసిల్లి పోతున్నావే రిలీజ్ చేశారు. ప్రైవేట్ ఆల్బమ్ ద్వారా తొలిసారిగా ప్రజాదరణ పొందిన సొమ్మసిల్లి పోతున్నావే ఇప్పుడు న్యూ జనరేషన్ శ్రోతలను అలరించడానికి రీఇన్వెంట్ చేశారు. ఇప్పటికే అద్భుతమైన విజయాన్ని సాధించిన ఈ జానపద పాటకు కొత్త ట్విస్ట్ ఇస్తూ హై ఎనర్జీ చార్మ్‌ని తిరిగి పరిచయం చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్, మోడరన్ బీట్‌లను సాంప్రదాయ జానపద సౌండ్స్ బ్లెండ్ చేసి, ప్రేక్షకులను అలరిస్తుంది. పవర్ ఫుల్ రీమిక్స్ ఎనర్జీని పెంచుతుంది, ప్రతి ఒక్కరినీ కదిలించేలా వైరల్ సాంగ్‌గా మారింది. రాము రాథోడ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాట సాహిత్యం రస్టిక్ పదాలతో ఆకట్టుకుంది. రేవంత్ హై ఎనర్జీ వోకల్స్ పాటను మరింత ఎక్సయిటింగ్‌గా మార్చాయి. సాంగ్ అందరూ పాడుకునే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. సందీప్ కిషన్, రీతు వర్మ సాంప్రదాయ దుస్తులలో అద్భుతంగా కనిపించారు. విజువల్స్ కలర్ ఫుల్‌గా వున్నాయి . మోయిన్ మాస్టర్ కొరియోగ్రఫీతో, డైనమిక్ డ్యాన్స్ మూవ్‌లు పాటకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యాయి. ఈ సెన్సేషనల్ ఫోక్ సాంగ్ ఈ సంవత్సరం అత్యుత్తమ పాటగా నిలుస్తుంది. త్రినాధ రావు నక్కినతో సక్సెస్ ఫుల్ ప్రాజెక్టుల లో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈ చిత్రానికి నిజార్ షఫీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్షన్ వహిస్తుండగా, పృధ్వీ స్టంట్స్ ను పర్యవేక్షిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 26న మజాకా థియేటర్లలోకి రానుంది. తారాగణం: సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధరావు నక్కిన, బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్, నిర్మాతలు: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా.



# మార్చి 14న 'కోర్ట్'

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ కోర్ట్. స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్‌మీట్‌కి మూవీ ప్రెజెంటర్ నేచరల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ప్రెస్ మీట్‌లో నేచరల్ స్టార్ నాని మాట్లాడుతూ, వీళ్ళందరితో కోర్టు సినిమాని తీసి నేరం చేసింది నేనే. కావాలంటే అరెస్ట్ చేసుకోండి.(నవ్వుతూ) కానీ మార్చి 14 సినిమాని బ్లాక్ బస్టర్ చేయండి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావాలి. వెరీ బ్యూటీఫుల్ ఫిల్మ్. దర్శి, రోషన్, శ్రీదేవి, డైరెక్టర్ జగదీశ్ అందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమా తీసినందుకు గర్వపడుతున్నాను. నాలోని కాన్ఫిడెన్స్ చూసి మీరే డిసైడ్ అవ్వండి..మార్చి 14న మీరు ఎంత మంచి సినిమా చూడబోతున్నారో. ఈ సినిమా చూశాను. ఇందులో ఎవరు హీరో అని చెప్పడం కష్టం. ఈ కథ చాలా సెన్సిటివ్ మేటర్. చాలా జాగ్రత్తలు తీసుకొని చేశాం. జగదీశ్ చాలా రీసెర్చ్ చేశారు. సినిమా పూర్తయినప్పటికీ నిలబడి క్లాప్స్ కొడతారు. ఇది నా గ్యారెంటీ. కోర్ట్ మూవీ గ్రేట్ ఐడియా, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. చాలా గ్రిప్పింగ్ డ్రామా. మైండ్ బ్లోయింగ్ పెర్ఫార్మెన్స్. ఇది అద్భుతమైన కోర్ట్ రూమ్ డ్రామా. గ్రేట్ మెసేజ్ వుంటుంది. ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకునే సినిమా అవుతుంది. జగదీశ్ చాలా హానెస్ట్‌గా కథ చెప్పాడు. నేను అనుకున్న దానికంటే నెక్స్ట్ లెవల్ లో తీశాడు. కోర్టు సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇండస్ట్రీ, ఆడియన్స్ ఒక అడుగు ముందుకి వేసినట్లే. ఎలాంటి సినిమాలు చేయడానికి ఇష్టపడతానో మీ అందరికీ తెలుసు. మార్చి 14న ఇంకోసారి క్లారిటీ వస్తుంది. ఒక కోర్ట్ రూమ్ డ్రామా చూసినప్పుడు ఆడియన్స్ కావాల్సిన అన్ని హైస్ ఇందులో వుంటాయి అన్నారు.




# అనిల్ రావిపూడికి 'విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డు'

విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. వారి పేరు మీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. శ్రుతిలయ సీల్ వెల్ కార్పోరేషన్ కళాకారుల ఐక్యవేదిక సమక్షంలో ప్రముఖ నటీమణి, దర్శకురాలు విజయ నిర్మల జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత దర్శకులు జంధ్యాల 75 సం.ల వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణతో పాటు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ 2025ని బహుకరించారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిధిగా జహారయ్యారు. హీరో మంచు విష్ణు, శివబాలాజీ, పవిత్ర లోకేష్, జంధ్యాల అన్నపూర్ణ, శ్రీలక్ష్మీ, ప్రదీప్, సాయినాథ్‌తో పాటు అనేక మంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొనారు. విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ గ్రహీత డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, సభకు నమస్కారం. జంధ్యాల గారి పుస్తక ఆవిష్కరణలో పాల్గోవడం చాలా ఆనందంగా వుంది. అలాగే నేను విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకో వడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. అత్యధిక సినిమాలు తీసిన మహిళా దర్శకురాలిగా రికార్డ్ సృష్టించారు. వారి పేరు మీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను. ఇలాంటి అవార్డ్ నాకు అందించిన నరేష్ ధన్యవాదాలు. నరేష్ గ్రేట్ సన్, వారి అమ్మ పేరు మీద ఈ అవార్డ్‌ని కొనసాగించడం చాలా ఆనందంగా వుంది. జంధ్యాలకి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయన సినిమాలు చూస్తూ కామెడీ టైమింగ్ నేర్చుకున్నాను. ఈ రోజు నేను కామెడీ పండిస్తు న్నానంటే ఆ క్రెడిట్ జంధ్యాలకి దక్కుతుంది. ఇంకా పీక్స్ రాలేదని భావిస్తున్న తరుణంలో 2025 లో సంక్రాంతి వస్తున్నాం లాంటి ఓ హాస్య ప్రధానమైన సినిమాతోదేవుడు ఓ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. నరేష్ గ్రేట్ పర్సన్. ఆయనతో సంక్రాంతికి వస్తున్నాంసినిమా చేయడం ఆనందంగా వుంది. అందరికీ థాంక్ యూఅన్నారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికే మాట్లాడుతూ, సభకు నమస్కారం. ఒక ఆలయానికి ద్వజ స్థంభం వుంటుంది. అది సూపర్ స్టార్ కృష్ణ. ఆయన నా జీవితానికి దేవుడు. నాకు ఇద్దరు గురువులు.. అమ్మ విజయ నిర్మల, జంధ్యాల. లవ్ స్టోరీ రైట్స్ తీసుకొని నాతో సినిమా చేయాలని అమ్మ, కృష్ణ భావిస్తుంటే.. జంధ్యాల గారు నరేష్‌ని నాకు ఇవ్వండని అడిగితే వాళ్ళ సినిమాని పక్కన పెట్టి నన్ను జంధ్యాల గారి చేతిలో పెట్టారు.





అమైరా దస్తూర్ నయా లుక్

# 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' సెకండ్ ఎడిషన్

తెలుగు సినిమాపై, ఆ మాటకొస్తే భారతీయ సినిమాపై తనదైన ముద్ర వేసిన హీరో మెగాస్టార్ చిరంజీవి. చిత్రసీమలోకి రావడానికి ఎంతో మందికి ఆయన స్ఫూర్తిగా నిలిచారు. అటువంటి స్ఫూర్తిప్రదాత చేతుల మీదుగా మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ బుక్ సెకండ్ ఎడిషన్ లాంచ్ జరిగింది. ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ పేరుతో సీనియర్‌జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. డిసెంబర్ 18న ఫస్ట్ కాపీ విడుదలైంది. ఐదు రోజుల్లో పుస్తకాలు అన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవిపాడి మరిన్ని సంకల్పించాలి అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్‌లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు.



# 'నారి' ట్రైలర్ సూపర్

ఆమని, వికాస్ వశిష్ఠ, మోనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్ తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్‌ను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లా డుతూ, మహిళల గురించి ఒక మంచి కథతో "నారి" సినిమాను రూపొందించినట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరం. ఆమని మావి చిగురు, శుభలగ్నం లాంటి మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారు. అలాగే మా సంస్థలో ఎంసీఏ, శ్రీనివాస కల్యాణం మూవీస్‌లో నటించారు. "నారి" సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని ఈ టీమ్‌కు సజెస్ట్ చేస్తున్నా. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. నటి ఆమని మాట్లాడుతూ, మా"నారి" సినిమా ట్రైలర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. వాళ్ల బ్యానర్‌లో నేను శ్రీనివాస కల్యాణం, ఎంసీఏ మూవీస్ చేశాను. అప్పటి నుంచి బిజీగానే ఉంటున్నాను. వారి బ్యానర్‌లో మరిన్ని మూవీస్ చేయాలని అనుకుంటున్నా. "నారి" సినిమా మహిళల గొప్పదనం చెప్పేలా మా దర్శకుడు సూర్య వంటిపల్లి రూపొందించారు. ఈ మూవీలో ఇంతమంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన సూర్యకి థ్యాంక్స్. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిది. మహిళ జీవితంలో పుట్టినప్పటి నుంచి అన్నీ కష్టాలే. అది అర్థం చేసుకున్న వాళ్లు కొద్దిమందే ఉంటారు. సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల్ని ప్రశ్నిస్తుందీ మూవీ. నేను ఈ క్యారెక్టర్‌లో ఎంతో ఇన్వాల్వ్ అయి నటించాను. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న రిలీజ్ అవుతున్న మా "నారి" సినిమాను మీరంతా థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు. దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ, మా "నారి" సినిమా ట్రైలర్ రిలీజ్ కోసం అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ దిల్ రాజుకి థ్యాంక్స్. ఆయన ఎంతో బిజీగా ఉన్నా, టీమ్ తీసుకుని మా ఈవెంట్‌కు రావడం సంతోషంగా ఉంది. మహిళలకు రక్షణ కావాలి, మహిళల్ని గౌరవించాలి అనే కాన్సెప్ట్‌తో "నారి" సినిమాను రూపొందించాను.



# 'లెవెన్' నుంచి సాంగ్ రిలీజ్

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి ఇక్కడ రా సాంగ్ రిలీజ్ చేశారు. డి.ఇమ్మాన్ ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నంబర్‌గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్ లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్' చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి,



'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తుండగా, బాలీవుడ్‌లో అనుభవం ఉన్న కార్తీక్ అశోక్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి ఎడిటర్. సమ్మర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

నటీ నటులు: నవీన్ చంద్ర, రేయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, ఆడుకలం నరేన్, రవివర్మ, అర్జై, కిరీటి దామరాజు, సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం - లోకేశ్ అజ్ల్స్ బ్యానర్ - ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాత - అజ్మల్ ఖాన్ అండ్ రేయా హరి, సంగీతం - డి.ఇమ్మాన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ప్రభు సాలమన్, సహ నిర్మాత - గోపాలకృష్ణ.ఎం డీవోపీ - కార్తీక్ అశోక్ ఎడిటర్ - శ్రీకాంత్.ఎన్.బి ఆర్ట్ డైరెక్టర్ - పి.ఎల్. సుబెంథర్.

# పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్'

యంగ్ స్టార్ సూపర్ హీరో తేజ సజ్జా దేశం లో సూపర్ హీరో స్టయిల్ రీడిఫైన్ లక్ష్యంతో ఉన్నారు. హనుమాన్ సినిమా పాన్ ఇండియా అఖండ విజయంతో దూసుకుపోతున్న తేజ, తన నెక్స్ట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మిరాయ్‌తో మరోసారి అందరినీ అలరించబోతున్నారు. ఈ పాన్‌ఇండియా యాక్షన్‌అడ్వెంచర్ చిత్రంలో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రను పోషిస్తున్నాడు, ఈ పాత్ర సూపర్ హీరో స్టయిల్‌లో ఎక్సయిటింగ్, డైనమిక్‌గా వుండబోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రక్షా బంధన్, స్వాతంత్ర్య దినోత్సవ సెలవులు దగ్గరగా వస్తున్నందున మిరాయ్ ఫెస్టివల్ స్పిరిట్‌ని కేపిటలైజ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, తేజ సజ్జా మంచు పర్వత శిఖరాల మధ్య నిలబడి, ఒక కర్రను పట్టుకుని, ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ ఒక్క పోస్టర్‌లోనే సినిమా గ్రాండియర్ స్పష్టంగా కనిపిస్తుంది. మిరాయ్‌లో అద్భుతమైన తారాగణం వుంది, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్ర మెమరబుల్‌గా వుండబోతోంది. తేజ సజ్జా సరసన రితికా నాయక్ కథానాయికగా నటించింది. తేజ సజ్జా అంకితభావం, కృషి ఈ చిత్రం ప్రోమోలలో స్పష్టంగా కనిపిస్తాయి. సూపర్ యోధ పాత్రకు ప్రాణం పోసేందుకు తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రంగా మలుస్తున్నారు. స్క్రీన్ పై పూర్తిగా కొత్త ప్రపంచాన్ని సృష్టించారని ప్రమోషనల్ మెటీరియల్‌లో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. కార్తీక్ ఘట్టమ నేని సినిమాటోగ్రఫీని అందించడంతో పాటు డైలాగ్స్ రాస్తున్న మణిబాబు కరణంతో కలసి స్క్రీన్‌ప్లే రాశారు. గౌరహరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర తంగాల, సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల. సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికా నాయక్, సాంకేతిక సిబ్బంది:, దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్ అండ్ కృతి ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.



## హాకీ ప్రో లీగ్‌లో భారత్‌కు
# మరో విజయం
### 3-1తో ఐర్లాండ్‌పై గెలుపు



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య ప్రోలీగ్‌లో భారత పురుషుల జట్టుకు మరో విజయం లభించింది. భువనేశ్వర్‌లో జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా 3-1 గోల్స్ తేడాతో ఐర్లాండ్ జట్టును ఓడించింది. భారత తరఫున మన్‌దీప్ సింగ్ (22వ నిమిషంలో), జర్మన్‌ప్రీత్ సింగ్ (45వ నిమిషంలో), సుఖ్‌జీత్ సింగ్ (58వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. ఐర్లాండ్ జట్టుకు జెరెమీ డంకన్ (8వ నిమిషంలో) ఒక గోల్ అందించాడు. మరోవైపు జర్మనీతో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 0-4 గోల్స్ తేడాతో పరాజయం పాలైంది.

## కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో..
# హర్యానా శుభారంభం
### తెలంగాణ, ఆంధ్ర జట్లు ఓటమి



**న్యూఢిల్లీ:** సీనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హరియాణా శుభారంభం చేసింది. కటక్‌లో ప్రారంభమైన ఈ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తొలి విజయం హరియాణా దక్కించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్లకు ఓటమి ఎదురవగా, హరియాణాతో పాటు రైల్వేస్, మధ్యప్రదేశ్ జట్టు కూడా భారీ విజయాలతో టోర్నీని ఆరంభించాయి. పూల్ ఎ లో హరియాణా 50-20 స్కోరుతో తెలంగాణ జట్టును ఓడించింది. పూల్ డి లో మధ్యప్రదేశ్ 59-35తో ఆంధ్రప్రదేశ్ ఘనవిజయం సాధించింది. ఇదే పూల్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో చండీగఢ్ 40-24తో గుజరాత్‌పై గెలిచింది. అలాగే పూల్ బి లో రైల్వేస్ 59-17తో మణిపూర్‌పై ఏకపక్ష విజయం సాధించగా, పూల్ ఎఫ్ లో ఒడిశా 57-28తో విదర్భపై జయభేరి మోగించింది. ఇక పూల్ సి లో మహారాష్ట్ర 39-35తో కేరళపై పోరాడి గెలిచింది. కాగా జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ బరిలో ఉన్న 30 జట్లను ఎనిమిది పూల్స్‌గా విభజించారు. ఆయా జట్లతో ముందుగా ప్రిలిమినరీ మ్యాచ్‌లను నిర్వహిస్తున్నారు. ఒక్కో పూల్ నుంచి రెండేసి జట్లు చొప్పున నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి.

# టాప్స్ నుండి వినేశ్, భజరంగ్, శ్రీకాంత్ ఔట్
### జాబితాలో తెలంగాణ అమ్మాయి నిఖత్



**న్యూఢిల్లీ:** మెగా ఈవెంట్స్‌లో పతక విజేతల్ని తయారు చేయడమే లక్ష్యంగా అమలు చేస్తున్న టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్) జాబితాను కేంద్ర క్రీడా శాఖ కుదించింది. క్రీడాకారుల ప్రదర్శన ఆధారంగా పారదర్శకంగా ఈ జాబితాను రూపొందించామని, కేవలం ప్రతిభే ప్రామాణికంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతంలో 179 మందికి టాప్స్ కింద ఆర్థిక అండదండలు అందించిన కేంద్రం తాజాగా 94 మందికే చేయూత ఇవ్వనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందిన క్రీడాకారుల ప్రదప్రర్శనను సమీక్షించిన క్రీడాశాఖ దాదాపు సగం మందికి కోత పెట్టింది. ఈ 94 మంది జాబితాలో 42 మంది రెగ్యులర్ అథ్లెట్లు కాగా, 52 మంది పారా అథ్లెట్లు ఉన్నారు. పారిస్ పారాలింపిక్స్‌లో విశేష ప్రతిభ కనబరిచిన పారా అథ్లెట్లు 7 స్వర్ణాలు సహా 29 పతకాలు సాధించారు. దీంతో క్రీడా శాఖ దివ్యాంగ అథ్లెట్లకు టాప్స్‌లో పెద్దపీట వేసింది. గతంలో 78 మం దితో ఉన్న రెగ్యులర్ అథ్లెట్లలో చాలా మందిని తప్పించింది. ఇక గోల్ఫ్, స్విమ్మింగ్, టెన్నిస్‌లలో ఏ ఒక్కరికి టాప్స్‌లో చోటు దక్కలేదు. మేటి రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పూనియాలను టాప్స్ నుంచి పక్కకు తప్పించింది. రెజ్లింగ్ నుంచి వీడ్కోలు తీసుకున్న వినేశ్ రాజకీయాల్లోకి వచ్చి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచింది. అలాగే డోప్ టెస్టులకు గైర్హాజరు అయ్యాడనే కారణంగా జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) బజరంగ్‌పై 4ఏళ్ల నిషేధం విధించింది. అథ్లెటిక్స్‌లో నిరాశజనక ప్రదర్శన వల్ల 30 మందిలో ఇప్పుడు ముగ్గురితో సరిపెట్టింది. చాంపియన్ జావెలిన్ త్రోయర్, స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా, స్టీపుల్‌చేజర్ అవినాశ్ సాబ్లే, లాంగ్ జంపర్ శ్రీశంకర్‌లకు మాత్రమే టాప్స్‌లో చోటు దక్కింది. కాగా తెలంగాణ రైజింగ్ స్టార్, ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య విజేత లవ్లీనా బొర్గొహైన్‌లు ఇద్దరూ మహిళా బాక్సర్లకే టాప్స్‌లో లబ్ధి చేకూరనుంది. గతంలో 8 మంది బాక్సర్లుండగా ఈసారి కేవలం ఇద్దరే ఇద్దరికి చోటు దక్కింది. షట్లర్లలో కిడాంబి శ్రీకాంత్, డబుల్స్ స్పెషలిస్ట్ అశ్విని పొన్నప్పలను పక్కన బెట్టిన క్రీడాశాఖ సింధు, ప్రణయ్, లక్ష్యసేన్, డబుల్స్ అగ్రశ్రేణి జోడీసాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టిలను జాబితాలో కొనసాగించింది.

# నేడే హై ఓల్టేజ్ మ్యాచ్
## భారత్ v/s పాక్




**న్యూఢిల్లీ:** ఐసీసీ నిర్వహించే ఏ టోర్నమెంట్‌లో అయినా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే హైప్ వేరు. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కోసం ఈ రెండు జట్ల అభిమానులే కాదు, వరల్డ్ వైడ్‌గా క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటారు. తాజాగా దాయాది దేశాలు మరో సమరానికి సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ నేడు కీలక మ్యాచ్ ఆడనుంది. దుబాయ్ వేదికగా ఈ నెల 23న జరిగే ఈ మ్యాచ్‌లో భారత్, పాక్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. 2017 ఫైనల్ ఓటమికి





ప్రతీకారం తీర్చుకోవాలన్న కసితో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై నెగ్గిన టీమిండియా అదే జోష్‌తో పాకిస్తాన్‌తో సమరానికి రెడీ అవుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ టచ్‌లోకి రాగా, శుభ్‌మన్ గిల్ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. పాకిస్తాన్‌పై మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న విరాట్ కోహ్లి ఈసారి కూడా చెలరేగితే భారీ స్కోర్ ఖాయం. ఇక బౌలింగ్ దళం మరోసారి రాణిస్తే టీమిండియాకు తిరుగు ఉండదు. మరోపక్క ఈ మ్యాచ్‌లో టీమిండియాలో ఓ కీలక మార్పు చేయాలనే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆలోచన చేస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన హర్షిత్ రాణాను పక్కన పెట్టే విషయమై తర్జన భర్జన పడుతోంది. రాణా స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తే ఎలా ఉంటుందనేదానిపై చర్చ సాగుతోంది. బంగ్లాతో మ్యాచ్‌లో పేసర్లే అధికంగా వికెట్లు తీసినప్పటికీ, స్పిన్నర్లు టీమిండియా గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు. అలాగే షమీకి జతగా హార్దిక్ పాండ్యాను రెండో పేసర్గా వినియోగించుకునే అవకాశం కనిపిస్తోంది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లో పేసర్ల కంటే స్పిన్నర్లే పొదుపుగా బౌలింగ్ చేసిన విషయాన్ని గమనంలో పెట్టుకుంటోంది. వీటిని దృష్టిలో ఉంచుకునే భారత్ కీలకమైన పాకిస్తాన్ మ్యాచ్‌లో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దించితే ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై భారత్ క్రికెట్ బోర్డు పరిశీలిస్తోంది. ఇదే సమయంలో పాకిస్తాన్ పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ మ్యాచ్ పాక్‌కు చావో రేవో కానుంది. ఈ మ్యాచ్‌లో పాక్ ఓడితే ఇక అంతే. తాజాగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీని భారత్ ఇప్పటికే విజయంతో ప్రారంభించగా, పాకిస్తాన్‌కు తొలి మ్యాచ్‌లో ఓటమి ఎదురైంది. ఈ బాధలో ఉండగానే స్టార్ బ్యాటర్ ఫకర్ జమాన్ దూరమయ్యాడు. ఈ పరిస్థితుల్లో బలమైన భారత్‌ను ఢీ కొట్టేందుకు రెడీ అవుతోంది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడితే ఇర టోర్నీ నుంచి ఇంటిముఖం పట్టాల్సిందే. దీంతో భారత్‌ను ఓడించేందుకు టీమ్ సభ్యులను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సమాయుత్తం చేస్తోంది.

# గెలిచే మ్యాచ్‌లో ఓడిన రాయల్ ఛాలెంజర్స్
### మహిళల ప్రీమియర్ లీగ్: ముంబయి ఇండియన్స్ గెలుపు



**న్యూఢిల్లీ:** వుమెన్స్ ప్రీమియర్ లీగ్-2025లో ముంబై ఇండియన్స్ చేతిలో 4 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఓటమిపాలైంది. వరుసగా రెండు విజయాల తర్వాత బెంగుళూరుకు తొలి ఓటమి ఎదురైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ (50) అద్భుత ప్రదర్శనతో జట్టును నడిపించగా, అమన్‌జోత్ కౌర్ చివర్లో మెరుపు షాట్లతో మ్యాచ్‌ను ముగించింది. శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆఖరి వరకు పోరాడినప్పటికీ, చివరి బంతికి ముందే ముంబై లక్ష్యాన్ని చేరుకొని 4 వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగుళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఎల్లిస్ పెర్రీ (81 పరుగులు, 43 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) అద్భుత హాఫ్ సెంచరీతో చెలరేగింది. రిచా ఘోష్ (28 పరుగులు, 25 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (26 పరుగులు, 13 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) మెరుగైన స్టార్ట్ ఇచ్చినప్పటికీ, చివర్లో భారీ స్కోరు చేయడంలో జట్టు విఫలమైంది. ముంబై బౌలర్లలో అమన్‌జోత్ కౌర్ (3/22) అద్భుత బౌలింగ్‌తో మూడు కీలక వికెట్లు పడగొట్టింది. షబ్నిమ్ ఇస్మైల్, నాట్ సీవర్ బ్రంట్, హీలీ మాథ్యూస్, సాంస్క్రిత్ గుప్తా తలో వికెట్ తీసి బెంగుళూరు స్కోరును పరిమితం చేశారు. ఇక 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 19.5 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ (50 పరుగులు, 38 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీతో జట్టును నడిపించింది. నాట్ సీవర్ బ్రంట్ (42 పరుగులు, 21 బంతుల్లో 9 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. చివర్లో అమన్‌జోత్ కౌర్ (34 నాటౌట్, 27 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలకంగా రాణించింది. రాయల్ ఛాలెంజర్స్ బౌలర్లలో జార్జియా వేర్‌హామ్ (3/21) మూడు వికెట్లు తీయగా, కిమ్ గార్త్ (2/30) రెండు వికెట్లు తీసింది. ఆఖరి ఓవర్‌కు ముంబైకి 6 పరుగులే అవసరమయ్యాయి. బెంగుళూరు బౌలర్ ఎక్తా బిస్త్ తొలి నాలుగు బంతుల్లో కేవలం 4 పరుగులే ఇచ్చింది. కానీ కమలి ఐదో బంతిని బౌండరీకి తరలించి ముంబై విజయాన్ని ఖరారు చేసింది.

# వాణిజ్యం

# లక్ష కోట్లపైనే ఎఫ్‌పిఐ విక్రయాలు..

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్‌ను గత కొన్నాళ్లుగా వరుస నష్టాలు వెంటాడుతున్నాయి. మధ్యలో లాభాల్లోకి వచ్చినా, మెజారిటీ సెషన్లలో నష్టాల పరంపర కొనసాగుతోంది. దీనికి కారణమేంటని అడిగితే వెంటనే గుర్తుకొచ్చేది విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) విక్రయాలు. కొత్త యేడాదిలో ఇప్పటికే రూ.లక్ష కోట్ల పైనే నిధులను వీరు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబరులో దేశీయ ఈక్విటీ మార్కెట్లో రూ.15,446 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్‌పిఐలు, ఈ యేడాది జనవరిలో రూ.78,027 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటి వరకు రూ.23,710 కోట్ల విలువైన షేర్ల విక్రయాలు జరిపారు. మొత్తంగా రూ.1.01 లక్షల కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్‌ఎస్‌డిఎల్) వెల్లడించింది. గతవారం ఈ అమ్మకాల విలువ రూ.2,437.04 కోట్లుగా ఉండగా, అంతకు ముందు వారం ఈ మొత్తం రూ.13,930.48 కోట్లుగా ఉంది. గత వారం ఎఫ్‌పిఐల అమ్మకాలు తగ్గడం వెనుక ఎయిర్‌టెల్ బ్లాక్ డీల్ కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. విదేశీ ఇన్వెస్టర్లు తరలిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడం వంటివి కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అక్కడి ఆర్థిక వ్యవస్థతను బలోపేతం చేయగలరన్న విశ్వాసం కూడా నెలకొనడం భారత్ వంటి అభివృద్ధి చెందిన మార్కెట్ల నుంచి ఎఫ్‌పిఐలు తరలిపోవడానికి ప్రధాన కారణమని అంచనా వేస్తున్నారు. ఒకసారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం కనిపిస్తేనే ఎఫ్‌పిఐల పునరాగమనం సాధ్యమవుతుందని అనలిస్టులు చెబుతున్నారు. అప్పటి వరకు స్టాక్ మార్కెట్ల నుంచి నిధులు ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.




# తరిగిపోతున్న అదానీ, అంబానీ సంపద!

**ముంబై, ఫిబ్రవరి 22:** కొంతకాలంగా స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోతున్నాయి. ఈ తరుణంలో దిగ్గజ పారిశ్రామిక వేత్తలు భారీగా నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. వారి కంపెనీల షేర్లు పతనం అవుతుండడమే దీనికి కారణం. 2025లో ఇప్పటి వరకు ఎక్కువగా నష్టపోయిన వారిలో భారత్‌కు చెందిన గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ఏకంగా రూ.3 లక్షల కోట్లు నష్టపోయాడు. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ 2025లో ఇప్పటి వరకు అంటే దాదాపు 50 రోజుల వ్యవధిలో 11.9 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు. భారత కరెన్సీలో చూస్తే సుమారు లక్ష కోట్లుగా ఉంటుంది. ఇప్పుడు ఆయన మొత్తం సంపద రూ.5.75 లక్షల కోట్లకు పరిమితం అయ్యింది. ప్రస్తుతం సంవత్సరంలో అత్యధికంగా సంపదను కోల్పోయిన వారిలో అదానీరెండోస్థానంలో ఉన్నట్లు బిలియనీర్స్ ఇండెక్స్ తెలి పింది. ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ ఏకంగా 23వస్థానానికి పడిపోయారు. 2023లో హిండెన్ బర్గ్ రిపోర్ట్ వెలువడక ముందు అదానీ ఒక దశలో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల్లో ఏకంగా రెండవ స్థానానికి కూడా చేరారు. రిపోర్టు తర్వాత ఒకదశలో టాప్ 30అవతలికి చేరారు. ఆ తర్వాత క్రమంగా పుంజుకుంటూ వస్తున్నారు. 2025లో అత్యధికంగా నష్టపోయిన వారిలో అగ్రస్థానంలో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఉన్నారు. ఈ యేడాదిలో మస్క్ సంపద సుమారు రూ.3 లక్షల కోట్లు తగ్గి ఇప్పుడు 397 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది భారత కరెన్సీలో రూ.34 లక్షల కోట్ల వరకు ఉంటుంది. భారత దిగ్గజ పారిశ్రామికవేత్త, అత్యంత ధనవంతుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్‌అంబానీ బిలియనీర్స్ జాబితాలో 17వస్థానంలో నిలిచారు. అంబానీ సందప సుమారు రూ.25వేల కోట్లుతగ్గింది. దీంతో ఇప్పుడు రూ.7.50 లక్షల కోట్లకు పడిపోయింది. ఇక ఐటి సంస్థ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివ్ నాడార్ సంపద రూ.39వేల కోట్లు పడిపోయి ప్రస్తుతం రూ.3.32 లక్షల కోట్లు ఉంది. ప్రపంచ అపర కుబేరుల్లో మస్క్ తొలి స్థానంలో ఉండగా, ఆ తర్వాత వరుసగా మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, అమెజాన్ ఫౌండర్ జెఫ్‌జెబోస్, ఒరాకిల్ ఫౌండర్‌లారీ ఎల్లిసన్ ఉన్నారు.



# గోల్డ్ ఇటిఎఫ్‌లతో రాబడుల వెల్లువ

**ముంబై, ఫిబ్రవరి 22:** భారతదేశంలో బంగారాన్ని ఎక్కువగా ఆభరణాల రూపంలోనే కొనుగోలు చేస్తూ ఉంటారు. భారతీయులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా, ద్రవ్యోల్బణ ప్రమాదాలకు వ్యతిరేకంగా ఒక రక్షణగా పరిగణిస్తారు. భారతదేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ నిరంతరంతగ్గుతోంది. ప్రపంచ బంగారు మండలి డేటా ప్రకారం దేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ 2022లో 600టన్నుల నుంచి 2024లో 563 టన్నులకు పడిపోయింది. భారత దేశంలో బంగారం ధర నిరంతరం పెరుగుతోంది. దీనివలన ఆభరణాల కొనుగోలు ఖరీదైనదిగా మారిం ది. అంతేకాకుండా ఆభరణాలపై 1012శాతం అద నపు తయారీ ఛార్జీలుఉన్నాయి, వీటిని ఈ ఆభరణా లను అమ్మితే ఈ సొమ్ము తిరిగిరాదు. అలాగే యువ పెట్టుబడిదారులు ఇకపై ఆభరణాలను పెట్టుబడి ఆస్తిగా భావించడంలేదు. ఈ నేపథ్యంలో డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. భారతదేశంలో పెట్టుబడిదారులకు గోల్డ్‌ఈటీఎఫ్‌లు ప్రముఖ పెట్టుబడి మార్గంగా మారుతున్నాయి. అసో సియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్ ఇన్ ఇండియా డేటా ప్రకారం గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి నికర ఇన్‌ఫ్లో 2024లో 216శాతం పెరిగి రూ.9,225కోట్లకు చేరుకుంది. గోల్డ్ ఈటీఎఫ్ లను సాధారణ ఈక్విటీల మాదిరిగా స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు. పెట్టుబడి దారులు వాటిపై ఎటువంటి మేకింగ్ ఛార్జీలు చెల్లిం చాల్సిన అవసరంలేదు. బడి మొత్తం మొత్తాన్ని ఎటు వంటి కోతలేకుండా పెట్టుబడిగా ఉపయోగించుకోవ చ్చు. 2024కేంద్ర బడ్జెట్‌లో, భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బంగారు ఈటీఎఫ్‌లపై దీర్ఘ కాలిక మూలధన లాభాలు కేవలం 12నెలలు ఉంచు కుంటే ఇండెక్సే షన్ లేకుండా ఫ్లాట్ 12.5శాతం రేటు తో పన్ను విధిస్తామని ప్రకటించారు. గతంలో గోల్డ్ ఈటీఎఫ్‌లపై ఎల్‌టీసీజీ మూడు సంవత్సరాలకుపైగా ఉంచితే ఇండెక్సే షన్‌తో 20శాతంపన్ను విధించేవారు. మరోవైపు ఎల్‌టీసీజీ ప్రయోజనాలకు అర్హత సాధించడానికి ఆభరణాలు, కడ్డీలు, నాణేలు వంటి భౌతిక బంగారాన్ని 24 నెలల హోల్డింగ్ వ్యవధి వరకు ఉంచుకోవాలి.

# బ్యాంకులపై సైబర్ దాడులకు ఇక చెక్

**ముంబై, ఫిబ్రవరి 22:** ఆర్థిక సేవల కోసం డిజిటలైజేషన్ మరింత వేగవంతమైంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టెక్నాలజీని మరింత అభివృద్ధి అవుతోంది. అయితే టెక్నాలజీ పెరిగే కొద్ది సైబర్ మోసాలు కూడా అంతే జరుగుతు న్నాయి. ఎంతో మంది డిజిటల్ మోసాలకు గురవుతున్నారు. అయితే ఈ బ్యాంకింగ్ రంగంలో సైబర్ మోసాలను అరికట్టేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు ఆర్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేకమైన 'బ్యాంకు డాట్‌ఇన్' డొమైన్‌ను ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ భద్రతను మెరుగుపరచ డం, ఫిషింగ్ దాడులను తగ్గించడం, డిజిటల్ బ్యాంకింగ్, చెల్లింపు వ్యవస్థలను మరింత బలోపేతం చేయనుంది. ఆర్థిక మోసాలను అరికట్టడానికి భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేక 'బ్యాంకు డాట్‌ఇన్' ఇంటర్నెట్ డొమైన్‌ను ప్రారంభించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల ప్రకటించారు. భారతీయ బ్యాంకుల కోసం రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక ఇంటర్నెట్ డొమైన్ బ్యాంకుడాట్‌ఇన్‌ను అమలు చేయబోతోంది. ఈ విధానం ఏప్రిల్ 2025 నుండి అమలులోకి వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. చట్టబద్ధమైన బ్యాంకింగ్ వెబ్‌సైట్‌లు, మోసపూరిత వెబ్‌సైట్‌ల మధ్య తేడాను గుర్తించడంలో కస్టమర్‌లకు సహాయ పడటం ఈ విధానం లక్ష్యం. ఆర్బీఐ బ్యాంక్ 'బ్యాంకుడాట్‌ఇన్' డొమైన్‌ను ప్రత్యేక ఇంటర్నెట్ డొమైన్ ను అమలు చేస్తుంది. ఈ డొమైన్ పేరు నమోదు ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ప్రారంభ మవుతుంది. ఇది బ్యాంకింగ్ మోసాలను నివారించడంలో సహాయపడుతుంది. దీని తరువాత ఆర్థిక రంగానికి 'ఈ కొత్త డొమైన్‌ను స్వీకరించనున్నారని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. బ్యాంకింగ్ మోసాలను నిరోధించడానికి ఈసంవత్సరం ఏప్రిల్‌లో ఈడొమైన్ కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. తదనంతరం, ఆర్థిక రంగానికి 'ఎఫ్‌ఐఎన్ డాట్‌ఇన్' డొమైన్ ప్రారంభించనున్నామని గవర్నర్ తెలిపారు.




# భారీగా పెరగనున్న సిగరెట్ ధరలు

**ముంబై, ఫిబ్రవరి 22:** 2026 మార్చి 31 నాటికి ఈ ఉత్పత్తులపై పరిహార సెస్ (కంపెన్సేషన్ సెస్‌రాష్ట్రాలకు చెల్లించే పన్ను విధానం)ను దశలవారీగా ఎత్తివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత విధానం ద్వారా ప్రజారోగ్య సమస్యలను పరిష్కరిస్తూ పన్ను ఆదాయాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. గతంలో 25శాతం జిఎస్‌టి తగ్గించినప్పటికీ, ప్రస్తుతం 40శాతానికి పెంచే ఉద్దేశ్యం ఉందని చెబుతున్నారు. ప్రభుత్వాలు ఆదాయ కొరతను ఎదు ర్కొన్నప్పుడు లేదా ఎక్కువ ఆదాయం అవసరమైనప్పుడు, వారు మొదట చూసేది ధూమపానం చేసేవారిని, మద్యపానం చేసేవారిని ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను మినహాయింపులను అందించింది. దీనివల్ల ప్రభుత్వానికి పన్ను వసూళ్లు స్వల్పంగా తగ్గుతాయని భావిస్తున్నారు. అదేవిధంగా, పొగాకు ఉత్పత్తులపై పరిహార సెస్ వచ్చే ఏడాదితో ముగుస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి పన్ను ఆదాయం కూడా తగ్గవచ్చు. దీనిని భర్తీ చేయడానికి, ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై బిళీగిని పెంచబోతోంది. ఇలా జీఎస్టీ పెంచినట్లయితే సిగరేట్ల ధర భారీగా పెరిగే అవకాశం ఉంది. మానవ ఆరోగ్యానికి హానికరమైన పొగాకు, మద్యం ఉత్పత్తులను ప్రమాదకరమైన వస్తువులుగా పరిగణిస్తారు. ఈ వస్తువులపై ఎక్కువ పన్ను విధిస్తారు. దీని వలన ప్రజలు వాటిని కొనకుండా నిరుత్సాహపడతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు ప్రకారం, సిగరెట్లపై 75 శాతం పన్ను విధించాలి. భారతదేశంలో 28శాతం జిఎస్‌టితో సహా, సిగరెట్లపై మొత్తం పన్ను 53 శాతంగా ఉన్నాయి. ఇందులో 5శాతం పరిహార సెస్ కూడా ఉంటుంది. ఎక్సైజ్ సుంకం, జాతీయ విపత్తు నిధి సుంకంతో సహా మొత్తం పన్ను రేటు 10శాతం. ఇది 52.7 శాతం అవుతుంది. ఈ పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీని గరిష్టంగా 40 శాతానికి పెంచడంతో పాటు అదనపు ఎక్సైజ్ సుంకాన్ని విధించాలని కూడా జీఎస్టీ కౌన్సిల్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక సర్వే ప్రకారం.. దేశంలో సిగరెట్ తాగే వారి సంఖ్య 27 కోట్లకు పైగా ఉంది. పొగాకు ఉత్పత్తులపై పన్నుల ద్వారా ప్రభుత్వానికి రూ.80,000 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది.



# రూ.30వేల కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు

**ముంబై, ఫిబ్రవరి 22:** కేరళ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహకంగా అదానీగ్రూప్ ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.30,000కోట్ల పెట్టుబడులు పెట్టి ప్రణాళికలను ప్రకటించింది. మౌలిక సదుపాయాలను పెంచడం, ఆర్థిక వృద్ధిని పెంచడం, అనేక ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా ఈ పెట్టుబడులు సృష్టించబోతున్నట్లు ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్ 2025 సందర్భంగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ (ఏపీఎస్‌ఈజెడ్) మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ ఈమేరకు ప్రకటన చేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సదస్సును కలిగిఉన్నారు. రూ.20,000 కోట్ల పెట్టుబడిలో అభివృద్ధికి, విటింబం పోర్టు మళ్లించబడుతుం ది. అదానీ గ్రూప్ ఇప్పటికే ఈ ప్రాజెక్టులలో రూ.5,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. విజంజం పోర్టును దేశంలోనే మొదటి ట్రాన్స్ పెష్మెంట్ హబ్గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. తిరువ నంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం 45 లక్షల ప్రయాణికుల నుంచి 1.2 కోట్లకు పెంచేందుకు అదానీగ్రూప్ రూ.5,500 కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఇది విమానాశ్రయం ప్రాథమిక సౌకర్యాన్ని మెరుగు పరుస్తుంది. కొచ్చి లాజిస్టిక్స్ అండ్ కొచ్చిలో లాజిస్టిక్స్, ఇ-కామర్స్ హబ్ను ఏర్పాటు చేసి అదానీ గ్రూప్ ఈ రంగంలో కేరళకు మరింత మద్దతునిస్తుంది. సమర్థవంతమైన సప్లై మేనేజ్‌మెంట్‌ను ఈ హబ్ సులభతరం చేస్తుంది. రాష్ట్రంలో పెరుగుతున్న ఇ-కామర్స్ పరిశ్రమకు ఇస్తుంది. కొచ్చిలో తన సిమెంట్ ఉత్పత్తి గ్రూప్ పెంచాలని అదానీ ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.